సూర్య www.suryaa.com 19 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక సూర్య www.suryaa.com

visit us @ https://www.suryaepaper.com

బుధవారం | 28 జనవరి 2026 | విజయవాడ

సంపుటి 19 | సంచిక 98

| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశం...



APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్ కరెంట్ అఫైర్స్ నమూనా ప్రశ్నపత్రాలు విద్యా ఉద్యోగ సమాచారం 'సూర్య' ఆన్‌లైన్ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - శిశిర ఋతువు, మాఘ మాసం శుక్ల పక్షం దశమి మ.2.32, కృత్తిక ఉ.7.49, వర్జ్యం రా.10.42 నుంచి 12.11 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం ఉ.11.44 నుంచి 12.28 వరకు

### భారత్-ఈయూల

# మదర్ ఆఫ్ ఆల్ డీల్స్

- ఇరుదేశాల నడుమ కుదిరిన ఒప్పందాలు
- ప్రపంచంలోనే అతిపెద్ద ఆయిల్ రిఫైనింగ్ హబ్‌గా భారత్
- త్వరలో అవతరిస్తుందన్న ప్రధాని మోడీ
- ప్రపంచ జిడిపిలో 25 శాతం భారతావనికే సొంతం
- ప్రపంచ వాణిజ్యంలో మూడో వంతు వాటా మాదే

భారత్-యూరోపియన్ యూనియన్ మధ్య చరిత్రాత్మక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం-ఖీూా కుదిరింది. ఇండియన్ ఎనర్జీ వీక్ వేదికగా ప్రధాని నరేంద్ర మోదీ ఈ విషయాన్ని ప్రకటించారు. ప్రపంచ జిడిపి లో 25 శాతం, ప్రపంచ వాణిజ్యంలో మూడో వంతు వాటా కలిగిన ఈ ఒప్పందాన్ని"మదర్ ఆఫ్ ఆల్ డీల్స్"గా ప్రధాని అభివర్ణించారు. సోమవారం ఈ కీలక ఒప్పందంపై సంతకాలు జరిగాయని మోదీ వెల్లడించారు. ఈ ఒప్పందం వల్ల 140 కోట్ల మంది భారతీయులకు, కోట్లాది మంది యూరోపియన్లకు అపారమైన అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు.



వివరాలు-6లో

### పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేద్దాం

# పడగొట్టినవి నిలబెడదాం

- 10 జిల్లాల్లో 20కుపైగా ఇరిగేషన్ ప్రాజెక్టుల పూర్తికి ప్రతిపాదనలు
- పూర్వోదయ నిధులతో సమగ్రాభివృద్ధి
- 500 లక్షల మెట్రిక్ టన్నుల ఉద్యాన ఉత్పత్తుల లక్ష్యంగా ప్రణాళికలు
- గ్రామీణ రహదారుల నెట్ వర్క్, లాజిస్టిక్స్ అభివృద్ధిపై దృష్టి
- రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లో ఉద్యానరంగ అభివృద్ధిపై సీఎం చంద్రబాబు సమీక్ష



2 లో

గ్లోబల్ మార్కెట్లో డిమాండ్ కు అనుగుణంగా ఉద్యాన ఉత్పత్తులు పండించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. దానికి అనుగుణంగా అభివృద్ధికి ప్రణాళికలు చేపట్టాలని ఆదేశించారు. రాయలసీమ, ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లో 500 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పతులను పండించడమే లక్ష్యంగా కార్యాచరణ సిద్ధం చేయాలని సీఎం సూచించారు. 10 జిల్లాలను ఉద్యాన రంగానికి కేంద్ర బిందువుగా చేపట్టే సమీకృత అభివృద్ధి ప్రణాళికలపై మంగళవారం సీఎం క్యాంప్ కార్యాలయంలో వివిధ శాఖల మంత్రులు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షించారు. పూర్వోదయ, సాస్కీ, రాష్ట్ర ప్రభుత్వ నిధుల వినియోగంలో సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు.

### లాభాల్లో స్టాక్ మార్కెట్లు



5 లో

- భారత్-యూరోపియన్ యూనియన్ వాణిజ్య ఒప్పందంతో పెరిగిన సెంటిమెంట్
- భారీ ఒడుదొడుకుల మధ్య లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు
- 126 పాయింట్ల లాభంతో 25,175 వద్ద స్థిరపడిన నిఫ్టీ

### భారత్, ఈయూ భాగస్వామ్యానికి పునాదులు

- రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఈయూ ప్రతినిధుల కీలక భేటీ
- జపాన్, దక్షిణ కొరియా తర్వాత ఈయూతో భాగస్వామ్యం కుదుర్చుకోనున్న మూడో ఆసియా దేశంగా భారత్



6 లో

### ప్రొటోకాల్‌పై కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ రగడ

- 'ఎట్ హోమ్' నుంచి వెళ్లిపోయిన రాహుల్‌గాంధీ, ఖర్గే
- రాహుల్ గాంధీ ఈశాన్య పట్కా ధరించలేదని బీజేపీ ఎదురుదాడి



6 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

### కాలానికి అనుగుణంగా

# పార్టీలో మార్పులు రావాలి

- తెలుగుదేశం పార్టీ బలం, బలగం కార్యకర్తలు
- దేశంలో అభివృద్ధి, సంక్షేమానికి బ్రాండ్ అంబాసిడర్ సీబీఎన్
- అనేక పరిశ్రమలు ఏపీకి వస్తున్నాయంటే కారణం చంద్రబాబు
- కల్తీ నెయ్యి, కోడికత్తి, కల్తీ మద్యానికి బ్రాండ్ అంబాసిడర్లు టీం 11
- ఒక్క పెన్షన్లకే ఏడాదికి రూ.30వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం
- చేసిన పనులు చెప్పుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన పార్లమెంట్ కమిటీ వర్క్ షాప్‌లో మంత్రి లోకేష్



వివరాలు-2లో

### టీడీపీ పార్లమెంట్ కమిటీ

# వర్క్ షాప్



3 లో

**నాయకులతో కలిసి చివరి వరసలో కూర్చుని వీక్షించిన సీఎం చంద్రబాబు**

పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో జరిగిన పార్లమెంట్ కమిటీ వర్క్ షాప్ లో తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు పాల్గొన్నారు. 25 పార్లమెంట్ కమిటీల నుంచి 1050 మంది కమిటీ సభ్యులు వర్క్ షాప్ కు హాజరయ్యారు.

### బీసీల రక్షణ చట్టం అమలుతోనే

# బీసీలకు భద్రత, న్యాయం

- ఆదరణ-3 పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయడంపై కసరత్తు
- రాష్ట్రవ్యాప్తంగా బీసీ భవనాల నిర్మాణం చేస్తాం
- డీఎస్సీ అభ్యర్థుల కోసం జిల్లాల వారీగా కోచింగ్ సెంటర్లు ఏర్పాటు
- రాష్ట్ర బీసీ సంక్షేమం, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత



2 లో

బీసీల రక్షణ చట్టంతోనే బీసీలకు భద్రత, ఆత్మరక్షణ సాధ్యమని రాష్ట్ర బీసీ సంక్షేమం, చేనేత, జౌళి శాఖ ల మంత్రి ఎస్.సవిత అన్నారు. స్థానిక గొల్లపూడిలోని బీసీ సంక్షేమ భవన్ లో బీసీ కార్పొరేషన్ చైర్మన్ల తో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమం, చేనేత, జౌళి శాఖ ల మంత్రి ఎస్.సవిత మాట్లాడుతూ.. బీసీల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని బీసీ కార్పొరేషన్ చైర్మన్లతో భేటీలో మంత్రి స్పష్టం చేశారు.

### అంతా ఇంతే!





ఎన్నికలొచ్చే రాష్ట్రాలకు అనుకూలమైన బడ్జెట్ ఉంటుందా సార్!

### సూర్యఘర్, ఆర్డీఎస్ఎస్ పనులు

# వేగవంతం చేయాలి

- స్మార్ట్ మీటర్లపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలి
- రైతులకు సకాలంలో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు
- ట్రాన్స్‌ఫార్మర్ చోరీల నివారణకు పోలీసులతో సమన్వయం
- విద్యుత్ అధికారుల సమీక్షలో ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



2 లో

క్షేత్రస్థాయిలో పీఎం సూర్యఘర్, ఆర్డీఎస్ఎస్ పనులను వేగవంతం చేయాలని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం నాడు నెల్లూరులో నిర్వహించిన సమీక్ష సమావేశంలో నెల్లూరు పరిధిలో జరుగుతున్న విద్యుత్ అభివృద్ధి పనుల పురోగతిని మంత్రి సమీక్షించారు. ఆర్డీఎస్ఎస్ పనులు వచ్చే మార్చి నాటికి పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని, అన్ని అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని మంత్రి స్పష్టం చేశారు.

### కొత్త లేబర్ కోడ్

# ఉపయోగాలు

- ఉద్యోగుల జీవితాల్లో మార్పులు
- పురుషులతో సమానంగా వేతనాలు



3 లో

కార్మికుల హక్కుల పరిరక్షణ, ఉపాధి అవకాశాల పెంపుతోపాటు పరిశ్రమలకు అనుకూల వాతావరణం కల్పించడమే కొత్త లేబర్ కోడ్ ల ప్రధాన లక్ష్యమని కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లాజే తెలిపారు.స్థానిక నోవాటెల్ హోటల్ లో మంగళవారం ఏర్పాటు చేసిన ప్రాంతీయ కార్మిక సదస్సు కు కేంద్ర కార్మిక శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లాజే కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లాజే మాట్లాడుతూ... దక్షిణ భారతదేశ కార్మిక శాఖ ప్రాంతీయ అధికారుల సమావేశం జరుగుతోందన్నారు.

### విపత్తు ప్రమాద తగ్గింపునకు చర్యలు



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ కార్యాలయాన్ని మంగళగిరి ఎయిమ్స్ నర్సింగ్ ఫైనల్ ఇయర్ విద్యార్థులు మంగళవారం సందర్శించారు. కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ డిజాస్టర్ మేనేజ్మెంట్ సెల్ దేశవ్యాప్తంగా ఆరోగ్య అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రి సంసిద్ధతపై సామర్థ్య శిక్షణ పెంపుదల్లో భాగంగా విపత్తుల నిర్వహణ సంస్థ ఎమర్జన్సీ ఆపరేషన్ సెంటర్‌లో సమావేశమయ్యారు.

వివరాలు-3లో

### ఎజెండా

# ఇంకెప్పుడు?



**కేంద్రాన్ని నిలదీసిన కాంగ్రెస్!**

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలకు ముందు ప్రభుత్వం శాసన అజెండాను మంగళవారానికి కూడా అధికారికంగా విడుదల చేయకపోవడంపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. బడ్జెట్ సమావేశాల ముందు నిర్వహించే అఖిలపక్ష సమావేశంలో ఆ అంశాన్ని కాంగ్రెస్ నాయకులు లేవనెత్తారు.

వివరాలు-6లో

## పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేద్దాం...

# పడగొట్టినవి నిలబెడదాం

- 10 జిల్లాల్లో 20కుపైగా ఇరిగేషన్ ప్రాజెక్టుల పూర్తికి ప్రతిపాదనలు
- పూర్వోదయ నిధులతో సమగ్రాభివృద్ధి
- 500 లక్షల మెట్రిక్ టన్నుల ఉద్యాన ఉత్పత్తుల లక్ష్యంగా ప్రణాళికలు
- గ్రామీణ రహదారుల నెట్ వర్క్, లాజిస్టిక్స్ అభివృద్ధిపై దృష్టి
- రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లో ఉద్యానరంగ అభివృద్ధిపై సీఎం చంద్రబాబు సమీక్ష



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గ్లోబల్ మార్కెట్లో డిమాండ్ కు అనుగుణంగా ఉద్యాన ఉత్పత్తులు పండించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను సూచించారు. దానికి అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలు చేపట్టాలని ఆదేశించారు. రాయలసీమ, ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లో 500 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తులను పండించడమే లక్ష్యంగా కార్యాచరణ సిద్ధం చేయాలని సీఎం సూచించారు. 10 జిల్లాలు ఉద్యాన రంగానికి కేంద్ర బిందువుగా చేపట్టే సమీక్షత అభివృద్ధి ప్రణాళికలపై మంగళవారం సీఎం క్యాంప్ కార్యాలయంలో వివిధ శాఖల మంత్రులు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షించారు. పూర్వోదయ, సాస్కీ ద్వారా ప్రభుత్వ నిధుల వినియోగంలో సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. ఇదే సమయంలో సీమ, ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లోని ఇరిగేషన్ ప్రాజెక్టుల ను త్వరితగతిన పూర్తి చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ఇరిగేషన్ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది... చాలా వరకు ప్రాజెక్టులను పెండింగులో పెట్టేసింది మంత్రులు నిమ్మల, పయ్యావుల కేశవ్ ప్రస్తావించారు. 10 జిల్లాల పరిధిలో ప్రాధాన్యత వారీగా ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టాలని... అలాగే తక్కువ నిధులను వెచ్చిస్తే త్వరగా పూర్తయ్యే ప్రాజెక్టులను తొలుత చేపట్టాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణాన్ని ఈ ఏడాదిలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అలాగే గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల కొట్టుకుపోయిన అన్నమయ్య ప్రాజెక్ట్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. గాలేరు-నగరి ప్రాజెక్టు ద్వారా కృష్ణా జలాలను కడప వరకు తీసుకెళ్లే అంశంపై దృష్టి సారించాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ దిశగా సుమారు 20కు పైగా ప్రాజెక్టులను అభివృద్ధి చేయాల్సి ఉంటుందని అధికారులు వివరించారు. మొత్తంగా ఈ ప్రాజెక్టుల ద్వారా కొత్తగా 8.87 లక్షల ఎకరాల ఆయకట్టు, అలాగే 4.30 లక్షల ఎకరాల స్థిరీకరణకు నీళ్ల అందించవచ్చని అధికారులు సీఎంకు తెలిపారు. సీమ ప్రాజెక్టులతో పాటు... ఉత్తరాంధ్ర జిల్లాల్లో కూడా ప్రాజెక్టులను చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలవరం కుడి కాల్వ పనులు పూర్తి అయితే గోదావరి జలాలను ఉత్తరాంధ్ర కాల్వకు తీసుకెళ్ళవచ్చన్నారు. అప్పుడు పోలవరం-బనకచర్ల నదుల అనుసంధానం ప్రాజెక్టు చేపట్టవచ్చని సూచించారు. ఈలోగా ఉత్తరాంధ్ర ప్రాంతంలోని ప్రాధాన్యత వారీగా నిర్మాణం చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు.

**ప్రపంచంలో అతిపెద్ద ఉద్యాన క్లస్టర్గా రాయలసీమ**

ఈ ప్రాజెక్టులు పూర్తి అయితే రాయలసీమ, ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లో ఉద్యాన పంటల సాగు అపారంగా పెరిగే అవకాశం ఉందని మంత్రి అచ్చెన్నాయుడు అభిప్రాయపడ్డారు. మొత్తం 10 జిల్లాల్లోని 201 క్లస్టర్లు, 303 మండలాల్లో ఉద్యాన పంటలను అభివృద్ధి చేసేలా ప్రతిపాదించినట్టు మంత్రి అచ్చెన్నాయుడు సీఎంకు తెలిపారు. అలాగే ఉద్యాన సాగు విస్తీర్ణాన్ని మూడేళ్లలో 8.41 లక్షల హెక్టార్ల నుంచి 14.41 లక్షల హెక్టార్లకు విస్తరించేలా ప్రణాళికలు చేపట్టినట్టు వివరించారు. రాయలసీమ ప్రాంతం ఉద్యాన ఉత్పత్తుల విషయంలో దేశంలోనే అగ్ర స్థానంలో ఉందని... ప్రపంచంలోనే అతిపెద్ద క్లస్టర్ గా రాయలసీమ, ప్రకాశం, మార్కాపురం జిల్లాలను అభివృద్ధి చేయాలని సీఎం సూచించారు. దుబాయికి చెందిన డీపీ వరల్డ్ సంస్థ ఏపీలో ఉద్యాన క్లస్టర్ ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిందని ముఖ్యమంత్రి సమావేశంలో వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయిలో రాయల సీమ ప్రాంతం ఉద్యాన రంగంలో అభివృద్ధి చెందడానికి ఆస్కారం మెండుగా కనిపిస్తోందని.. దీనికి అనుగుణంగా ఏఐ సిస్టం డెవలప్ అభివృద్ధి చేయాలని సీఎం స్పష్టం చేశారు. దీంట్లో భాగంగా అంతర్జాతీయ విధానాలను అధ్యయనం చేయాలని ఆదేశించారు. అలాగే స్థానికంగా ఉద్యాన రంగ అభివృద్ధికి అవసరమైన రూరల్ రోడ్ నెట్ వర్క్, లాజిస్టిక్స్, మార్కెట్ కనెక్టివిటీ, గ్లోబల్ కనెక్టివిటీ వంటి అంశాలపై ఫోకస్ పెట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. పూర్వోదయ ద్వారా వచ్చే నిధులతో పాటు ఉద్యాన రంగంలో ప్రైవేట్ పెట్టుబడులను సాధించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, పోర్ట్ కనెక్టివిటీ, గోడౌన్లు, కోల్డ్ చైన్ తదితర కనెక్టివిటీ ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సీఎస్ విజయానంద్ సహా ఆర్థిక, ఇరిగేషన్, వ్యవసాయ, ఉద్యాన, పోర్టులు, ఆర్ అండ్ బీ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**10 జిల్లాల్లో ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయనున్న ఇరిగేషన్ ప్రాజెక్టుల వివరాలు:**

వెలిగొండ ప్రాజెక్ట్
కొరిశపాడు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం
పాలేరు రిజర్వాయర్
మల్లెమడుగు లిఫ్ట్-రిజర్వాయర్
శ్రీ బాలాజీ రిజర్వాయర్
కుప్పం బ్రాంచ్ కెనాల్
పుంగనూరు బ్రాంచ్ కెనాల్
మూలపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం
హంద్రీ-నీవా ప్రధాన కాల్వ పనులు
అట్లూరుపాడు-మెట్టపాక ఎస్ఎస్ఎల్పి
నీవా బ్రాంచ్ కెనాల్ పనులు
జీడిపల్లి-భైరవానితిప్ప లిఫ్ట్ ఇరిగేషన్ పథకం
జీడిపల్లి-అప్పర్ పెన్నార్ ఎత్తిపోతలు
అనంతలో కమ్యూనిటీ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్
మడకశిర బ్రాంచ్ కెనాల్ విస్తరణ పనులు
పేరూరు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం
కడప, కోడూరు వరకు పొడిగించే గాలేరు-నగరి సుజల స్రవంతి
అన్నమయ్య ప్రాజెక్ట్ పునరుద్ధరణ పనులు
పశ్చిమ కర్నూలుకు నీళ్లిచ్చేలా వేదవతి-ఆగనూరు-గాజులదిన్నె ప్రాజెక్టులు, ఏడు జిల్లాల్లో 1011 మైనర్ ఇరిగేషన్ చెరువుల అభివృద్ధి.

# కాలానికి అనుగుణంగా పార్టీలో మార్పులు రావాలి

- తెలుగుదేశం పార్టీ బలం, బలగం కార్యకర్తలు
- దేశంలో అభివృద్ధి, సంక్షేమానికి బ్రాండ్ అంబాసిడర్ సీబీఎన్
- అనేక పరిశ్రమలు ఏపీకి వస్తున్నాయంటే కారణం చంద్రబాబు
- కల్తీ నెయ్యి, కోడికత్తి, కల్తీ మద్యానికి బ్రాండ్ అంబాసిడర్లు టీం 11
- ఒక్క పెన్షన్లకే ఏడాదికి రూ.30వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం
- చేసిన పనులు చెప్పుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది
- గ్రామ పార్టీ అధ్యక్షుడు పొలిట్ బ్యూరో వరకు ఎదగాలి
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన పార్లమెంట్ కమిటీ వర్క్ షాప్లో మంత్రి లోకేష్
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుతో కలిసి శిక్షణ తరగతులను ప్రారంభించిన మంత్రి



మంగళగిరి: మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీలో మార్పులు రావాలి. తెలుగుదేశం పార్టీ బలం, బలగం కార్యకర్తలు. పార్టీ అంటే కమిట్ మెంట్ ఉంది కాబట్టే పార్టీ కమిటీల్లో బాధ్యత కల్పించాం. దేశంలో అభివృద్ధి, సంక్షేమానికి బ్రాండ్ అంబాసిడర్ సీబీఎన్. అనేక పరిశ్రమలు ఏపీకి వస్తున్నాయంటే కారణం చంద్రబాబు గారు అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్లమెంట్ కమిటీ వర్క్ షాప్ ను టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ శిక్షణా తరగతులకు ఇటీవల నియమించిన 25 పార్లమెంట్ నియోజకవర్గాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో పాటు కమిటీ సభ్యులందరూ హాజరయ్యారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. ఈ సమావేశానికి విచ్చేసిన మీ అందరికీ శుభాకాంక్షలు. పార్టీ అంటే కమిట్ మెంట్ ఉన్నవారు కనుకనే ఈ రోజు పార్టీ కమిటీల్లో బాధ్యత కల్పించడం జరిగింది. పార్లమెంట్ కమిటీల్లో మొదటిసారి ఎన్నికైన వారు 83శాతం మంది ఉన్నారు. సీనియర్లను, జూనియర్లను నేను సమానంగా గౌరవిస్తాను, పనిచేసే వారిని ప్రోత్సహిస్తాను. దానికి మీరో ఉదాహరణ. లితెలుగుదేశం పార్టీ బలం, బలగం కార్యకర్తలులి దేశంలో అనేక ప్రాంతీయ పార్టీల ఉన్నాయి. ప్రాంతీయ పార్టీ ఒకసారి ప్రతిపక్షంలోకి వస్తే ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటుందో మనం చూశాం. స్వర్గీయ అన్న ఎన్టీఆర్ ఏ ముహూర్తంలో పార్టీ స్థాపించారో కానీ.. దేశంలో ఏ పార్టీకి లేని కార్యకర్తలు ఒక్క తెలుగుదేశానికే సొంతం. మన బలం, బలగం మన కార్యకర్తలు. ఆనాడు పుంగనూరు నియోజకవర్గంలో నామినేషన్ వేసేందుకు వెళితే పత్రాలు లాక్కున్నారు. అప్పుడు మీసాలు మెలేసి, తొడగొట్టిన అంజిరెడ్డి తాత నాకు స్ఫూర్తి. మాచర్ల నియోజకవర్గంలో వైసీపీ నాయకుల దాడిలో గాయపడి రక్తమోడుతున్నా చివరి ఓటు పడే వరకు పోలింగ్ బూత్ లో తెగువ చూపిన మంజుల గారే నాకు స్ఫూర్తి. విజయవాడలో వైసీపీ గూండాల దాడిలో కంటిచూపు కోల్పోయినా జై తెలుగుదేశం అని నినదించిన చెన్నుపాటి గాంధీ నాకు స్ఫూర్తి. మెడపై కత్తిపెట్టి తమ నాయకుడి పేరు చెప్పమంటే.. జై చంద్రబాబు, జై టీడీపీ అని నినదించి ప్రాణాలు కోల్పోయిన తోట చంద్రయ్య నాకు స్ఫూర్తి. లిదేశంలో అభివృద్ధి, సంక్షేమానికి బ్రాండ్ అంబాసిడర్ సీబీఎన్లి మడమ తిప్పడం, మాట మార్చడం మన బ్లడ్ లోనే లేదు. దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసింది టీడీపీ. 1983 నుంచి మనం అద్భుతమైన సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. రూ.2కే కిలో బియ్యం, జనతా వస్త్రాలు, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, పటేల్, పట్వారీ వ్యవస్థ రద్దు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అన్న ఎన్టీఆర్ ప్రవేశపెట్టారు. స్వర్గీయ ఎన్టీఆర్ ను స్ఫూర్తిగా తీసుకుని సంక్షేమం, అభివృద్ధి జోడెద్దుల బండిగా ముందుకు నడిపిస్తున్నారు మన నాయకుడు చంద్రబాబునాయుడు గారు. దేశంలో అభివృద్ధి, సంక్షేమానికి బ్రాండ్ అంబాసిడర్ సీబీఎన్. ఆయన ఎప్పుడూ ఓ ట్రెండ్ సెట్టర్. 75 ఏళ్ల వయసులో కూడా యువకుడిలా పనిచేస్తున్నారు. ఆయనలో ముగ్గురు 25 ఏళ్ల యువకులు ఉన్నారు. ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు సేవ చేయాలని నిత్యం ఆలోచించే వ్యక్తి చంద్రబాబు గారు. లికల్తీ నెయ్యి, కోడికత్తి, కల్తీ మద్యానికి బ్రాండ్ అంబాసిడర్లు టీం 11లి చంద్రబాబు గారు ముందుచూపుతో మన్నల్ని నడిపిస్తున్నారు. 1995లో ఐటీ తీసుకువచ్చినప్పుడు ఆనాటి పాలకులు ఎగతాళి చేశారు. కంప్యూటర్ అన్నం పెడుతుందా అన్నారు. ఈ రోజు సైబరాబాద్ చూస్తే అర్థమవుతుంది. మీ కుటుంబాల్లోనే కనీసం 50శాతం మంది ఐటీ వల్లే బాగుపడ్డారు. ఈ రోజు అనేక పరిశ్రమలు ఏపీకి వస్తున్నాయంటే కారణం చంద్రబాబునాయుడు గారు. ఆర్సెలార్ మిట్టల్, గూగుల్, కాగ్నిజెంట్ వంటి పరిశ్రమలు ఏపీకి వస్తున్నాయి. మన నాయకుడు సంక్షేమం, అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ అయితే.. టీం 11 కల్తీ నెయ్యి, కోడికత్తి, కల్తీ మద్యానికి బ్రాండ్ అంబాసిడర్లు. లిఒక్క పెన్షన్ లకే ఏడాదికి రూ.30వేల కోట్లు ఖర్చు చేస్తున్నాంలి ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని పద్ధతి ప్రకారం నిలబెట్టుకుంటున్నాం. దేశంలో ఎక్కడా ఇవ్వని విధంగా రూ.4వేల వృద్ధాప్య పెన్షన్ చెల్లిస్తున్నాం. వికలాంగులకు రూ.6వేలు ఇస్తున్నాం. మంచానికే పరిమితమైన వారికి రూ.15వేలు చెల్లిస్తున్నాం. ఒక్క పెన్షన్ లకే ఏడాదికి రూ.30వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం. దీపం పథకం కింద ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నాం. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు అండగా నిలిచాం. యువగళం కింద రూ.20 లక్షల ఉద్యోగాల కల్పనకు కృషిచేస్తున్నాం. ప్రతిపక్ష పార్టీ 200 కేసులు వేసినా కూటమి ప్రభుత్వంలో 150 రోజుల్లోనే డీఎస్సీ పూర్తిచేసి 16వేల మందికి ఉద్యోగాలు కల్పించాం. 6వేల మందిని పోలీస్ కానిస్టేబుల్స్ గా నియమించాం. పెద్దఎత్తున పెట్టుబడులు తీసుకువస్తున్నాం. దేశంలో 25 శాతం పెట్టుబడులు ఒక్క ఏపీకే వస్తున్నాయి. రోడ్లపై గుంతలు పూడ్చేందుకు రూ.2వేల కోట్లు ఖర్చు చేశాం. మిగిలిన సంక్షేమ కార్యక్రమాలను కూడా అమలుచేస్తాం. లిచేసిన పనులు చెప్పుకోవాల్సిన బాధ్యత మనపై ఉందిలి చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని చెప్పుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది. అసలు ఏపీలో పెన్షన్ ను మొదట అమలుచేసిన వ్యక్తి అన్న ఎన్టీఆర్. ఆనాడు రూ.30తో పెన్షన్ ప్రారంభించారు. ఆ పెన్షన్ 2014లో రూ.200. చాలీచాలని రూ.200 పెన్షన్ ను మన ప్రభుత్వం వెయ్యికి పెంచింది. 2019 ఎన్నికల ముందు హామీ ఇవ్వకపోయినా రూ.వెయ్యి పెన్షన్ ను రూ.2వేలకి పెంచాం. గత ప్రభుత్వం పెన్షన్ వెయ్యి పెంచడానికి ఐదేళ్లు తీసుకుంది. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వెయ్యి పెన్షన్ పెంచి రూ.4వేలు చేశాం. ఇవన్నీ ప్రజలకు వివరించాలి. మనం పనులు చేయడం ఎంత ముఖ్యమో.. చేసిన పనులు చెప్పుకోవడం కూడా అంతే ముఖ్యం. లిగ్రామ పార్టీ అధ్యక్షుడు పొలిట్ బ్యూరో వరకు ఎదగాలిలి మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీలో మార్పులు రావాలని నేను కోరుకుంటున్నాను. పార్టీలో సంస్కరణల కోసం కృషిచేస్తున్నా. ప్రతి పార్టీ పదవికి టర్మ్ లిమిట్ ఉండాలని ప్రతిపాదించాను. అది నాకు కూడా వర్తిస్తుంది. ఒక వ్యక్తి ఒకే పదవిలో రెండుసార్లు కంటే ఎక్కువ ఉండకూడదు. అతను ప్రమోట్ కావాలి. సామాన్య గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎందుకు పొలిట్ బ్యూరో వరకు రాకూడదని నేను మాట్లాడటం జరిగింది. ఇది మన పార్టీ, మన కుటుంబం. జిల్లా పార్టీ కమిటీల స్థానంలో పార్లమెంట్ పార్టీ కమిటీ తీసుకువచ్చేందుకు నాకు 18 నెలల సమయం పట్టింది. పొలిట్ బ్యూరోలో పోరాడాను. నమ్మిన సిద్ధాంతాల కోసం మనం వందసార్లయినా పోరాడాలి. లిరాజకీయాల్లో యువతను ప్రోత్సహించాల్సిన బాధ్యత మనపై ఉందిలి గత మహానాడులో మనం ఆరు శాసనాలను తీర్మానించుకున్నాం. అందులో మొదటి శాసనం కార్యకర్తలే అధినేత. కార్యకర్తలను అందరూ గౌరవించాలి. ఆప్యాయంగా పలకరించాలి. వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలి. రెండోది యువగళం. యువత రాజకీయాల్లోకి రావాలి. అన్ని కమిటీల్లో యువతకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఆనాడు అన్న ఎన్టీఆర్ ఎంతోమంది యువకులు, బాగా చదువుకున్న వారికి అవకాశం ఇచ్చి గెలిపించారు. వారు కూడా పార్టీకి అనేక సేవలు అందించారు. యువతను కూడా ప్రోత్సహించాల్సిన బాధ్యత మనపై ఉంది. మూడో శాసనం.. పేదల సేవలో- సామాజిక న్యాయం. ఈ రోజు మనం చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు పేదరికం లేని సమాజం కోసమే. తల్లికి వందనం, పెన్షన్, స్త్రీ శక్తి, దీపం పథకం, పీ-4 కార్యక్రమం.. ఇవన్నీ పేదరికం లేని సమాజం కోసమే చేస్తున్నాం. అన్ని పార్టీ పదవులు, నామినేటెడ్ పదవుల్లో సామాజిక న్యాయం చేయాల్సిన బాధ్యత మనపై ఉంది. నాలుగోది స్త్రీ శక్తి. మహిళలను రాజకీయాల్లో ప్రోత్సహించాలని తొలి అడుగు వేసిన వ్యక్తి అన్న ఎన్టీఆర్. పార్టీ పదవుల్లో మహిళలకు సముచిత స్థానం కల్పించాలి. మహిళలను కించపరిచే పదాలను విడనాడాలి. పార్టీలో మహిళలను గౌరవించాలి. ఐదోది అన్నదాతకు అండగా. వారికి ఎప్పుడు ఇబ్బంది వచ్చినా కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోంది. గతేడాది పంటలకు గిట్టుబాటు ధర లేకపోతే రూ.వెయ్యి కోట్లు ఖర్చు చేయడం జరిగింది. సప్లై-డిమాండ్ కు అనుగుణంగా ఏయే పంటలు వేయాలో రైతులకు అవగాహన కల్పించడం జరుగుతోంది. దీంతో ఎప్పుడూ లేనివిధంగా మిరప ధర రికార్డు స్థాయిలో ఉంది. అన్నదాతకు కష్టం వస్తే మనం అండగా నిలవాలి. ఆరోది తెలుగుజాతి విశ్వఖ్యాతి. తెలుగుజాతి కోసం పుట్టిన పార్టీ టీడీపీ. ప్రపంచంలో ఏ రంగం చూసినా తెలుగువారు నెం.1గా ఉండే విధంగా మనం కృషిచేయాలి. అదే మన లక్ష్యం. పార్టీలో నిర్ణయాలు తీసుకునే సమయంలో ఈ ఆరు శాసనాలు పాటించాలి. లిపార్టీ సొంతిల్లు, ప్రభుత్వం కిరాయి ఇల్లు లాంటిదిలి పార్టీ సొంతిల్లు, ప్రభుత్వం కిరాయి ఇల్లు లాంటిది. పార్టీ కార్యాలయానికి సమయం కేటాయించాలి. చంద్రబాబు గారికి ఎంత పని ఒత్తిడి ఉన్నా వారానికోసారి పార్టీ కార్యాలయానికి వస్తున్నారు. కార్యకర్తలను కలుస్తున్నారు. శిక్షణ తరగతుల కార్యక్రమాలకు కూడా చంద్రబాబు గారు హాజరవుతున్నారు. అనేక రాష్ట్రాల్లో డబుల్ ఇంజన్ సర్కార్లు ఉన్నా.. ఏపీలో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉంది. కేంద్రంలో నరేంద్ర మోదీ గారు, రాష్ట్రంలో చంద్రబాబు గారు, పవనన్న కలిసికట్టుగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. విశాఖ ఉక్కును కాపాడుకోగలిగాం. అమరావతి పనులు వేగంగా జరుగుతున్నాయి. పోలవరం పనులు పరిగెడుతున్నాయి. విశాఖకు పెద్దఎత్తున పెట్టుబడులు వస్తున్నాయి. రైల్వేజోన్ ఏర్పాటుచేసుకున్నాం. త్వరలో కర్నూలుకు హైకోర్టు బెంచ్ తీసుకువస్తాం. కేంద్ర సహకారం లేకపోతే మనం అనుకున్న కార్యక్రమాలు చేయలేం. దీనిని అందరూ గుర్తుపెట్టుకోవాలి. లిఅభివృద్ధికి ప్రభుత్వ కొనసాగింపు చాలా అవసరంలి పార్టీ నేతలు అలక వీడాలి. ప్రతిపక్షంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నాం. మన నాయకులపై అక్రమ కేసులు నమోదు చేశారు. అలక వల్ల మనం నష్టపోతాం. ఏదైనా ఉంటే పార్టీలో పోరాడాలి. ప్రభుత్వ కొనసాగింపు చాలా అవసరం. కనీసం 15 ఏళ్లు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండాలి, కలిసికట్టుగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామని పవనన్న చెప్పారు. కూటమి అంటే మూడు పార్టీల కలయిక. చిన్న చిన్న సమస్యలు ఉంటాయి. వాటి పరిష్కారం కోసం కృషిచేయాలి. మనకు విడాకులు లేవు, క్రాస్ ఫైర్స్ లేవు, కలిసికట్టుగా ముందుకు వెళ్లాలి. మనం అప్రమత్తంగా ఉండాలి. మన మధ్య విభేదాలు సృష్టించేందుకు వైసీపీ యత్నిస్తుంది. అప్రమత్తంగా ఉండాలి. లిపదవిని బాధ్యతగా స్వీకరించాలిలి వ్యక్తులు శాశ్వతం కాదు.. తెలుగుదేశం పార్టీ శాశ్వతం. ఒక వ్యవస్థ కింద మనం అందరం నడుచుకోవాలి. పార్టీ వ్యవస్థను బలోపేతం చేసేందుకే మేం ఉన్నాం. అందరికీ శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతోంది. ఇది నిరంతర ప్రక్రియ. చాలా మంది మొదటిసారి పార్లమెంట్ కమిటీలకు ఎన్నికయ్యారు. వారికి శిక్షణ చాలా ముఖ్యం. పార్టీ వ్యవస్థను బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఒక కార్యకర్తగా పనిచేస్తున్నా. సాంకేతిక పరిజ్ఞానం సాయంతో పనిచేసే వారిని గుర్తిస్తున్నాం. మై టీడీపీ యాప్ ను అందరూ వినియోగించాలి. మై టీడీపీ యాప్ ద్వారానే పార్టీ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుంది. పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాలను తూచా తప్పకుండా అమలుచేయాలి. పదవిని బాధ్యతగా స్వీకరించాలని, అందరం కలిసికట్టుగా ముందుకు వెళదామని మంత్రి అన్నారు. ఈ వర్క్ షాప్ ను కలిసికట్టుగా జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మంత్రి లోకేష్ నిత్య విద్యార్థిలా మారి శిక్షణ తరగతులకు హాజరయ్యారు. శిక్షణ తరగతుల్లో వెనుక కూర్చొని పాఠాలు విన్నారు. వర్క్ షాప్ జరుగుతున్న తీరును స్వయంగా పరిశీలించారు. లిస్వయంగా ఆహ్వానం పలికిన మంత్రి లోకేష్లి అంతకుముందు వర్క్ షాప్ లో పాల్గొనేందుకు పార్టీ కార్యాలయానికి వచ్చిన పార్లమెంటరీ పార్టీ కమిటీ సభ్యులకు మంత్రి లోకేష్ స్వయంగా ఆహ్వానం పలికారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించి ఫోటోలు దిగారు. మరోవైపు నారా లోకేష్ యువగళం పాదయాత్రకు మూడేళ్లు పూర్తైన సందర్భంగా పార్టీ కేంద్ర కార్యాలయంలో వేడుక నిర్వహించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. పార్టీ నాయకులు మంత్రి నారా లోకేష్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, పార్టీ సీనియర్ నేతలు, జోనల్ కోఆర్డినేటర్లు, ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.





## బీసీల రక్షణ చట్టం అమలుతోనే

# బీసీలకు భద్రత, న్యాయం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : బీసీల రక్షణ చట్టంతోనే బీసీలకు భద్రత, ఆత్మరక్షణ సాధ్యమని రాష్ట్ర బీసీ సంక్షేమం, చేనేత, జౌళి శాఖ ల మంత్రి ఎస్.సవిత అన్నారు. స్థానిక గొల్లపూడిలోని బీసీ సంక్షేమ భవన్ లో బీసీ కార్పొరేషన్ చైర్మన్ల తో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమం, చేనేత, జౌళి శాఖ ల మంత్రి ఎస్.సవిత మాట్లాడుతూ.. బీసీల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని బీసీ కార్పొరేషన్ చైర్మన్లతో భేటీలో మంత్రి స్పష్టం చేశారు. బీసీల రక్షణ చట్టం అమలుపై చర్చించడంతోపాటు, మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల ప్రకారం బీసీలకు అండగా నిలవడం, గతంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన ఆదరణ 1, 2' పథకాల తరహాలోనే, ఇప్పుడు 'ఆదరణ-3' ను ఏ విధంగా సమర్థవంతంగా అమలు చేయాలనే అంశంపై 39 మంది కార్పొరేషన్ ఛైర్మన్లతో చర్చించామన్నారు. బీసీలకు 34% రిజర్వేషన్లు, నామినేటెడ్ పోస్టుల్లో రిజర్వేషన్ల కల్పనపై సుదీర్ఘంగా చర్చించామన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రవ్యాప్తంగా బీసీ భవన్ల నిర్మాణానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. పీఎం సూర్య ఘర్ పథకం కింద బీసీలకు 20,000 రూపాయల అదనపు సబ్సిడీ అందించడ జరుగుతుందన్నారు. ప్రతి బీసీ బిడ్డను ఎంట్రప్రెన్యూర్ గా చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. డీఎస్సీ అభ్యర్థుల కోసం ప్రతి జిల్లాలో కోచింగ్ సెంటర్ల ఏర్పాటు, ఇప్పటికే 300 మంది విద్యార్థులు దీని ద్వారా ఎంపిక కావడం విశేషమన్నారు. 'లా ఎక్సలెన్స్ ఐఏఎస్ అకాడమీ' ద్వారా బీసీ విద్యార్థులకు ఉచిత భోజన, వసతి సౌకర్యాలతో అత్యుత్తమ శిక్షణ సివిల్స్ లో అందిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అంటేనే బీసీల ప్రభుత్వం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ నాయకత్వంలో బీసీల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని మంత్రి సవిత పునరుద్ఘాటించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్. సత్యనారాయణ, బీసీ సంక్షేమ శాఖ డైరెక్టర్ మల్లిఖార్జున్, బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ అనంత కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## సూర్య ఘర్, ఆర్డీఎస్ఎస్

# పనులు వేగవంతం చేయాలి



నెల్లూరు: క్షేత్రస్థాయిలో పీఎం సూర్యఘర్, ఆర్డీఎస్ఎస్ పనులను వేగవంతం చేయాలని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం నాడు నెల్లూరులో నిర్వహించిన సమీక్ష సమావేశంలో నెల్లూరు పరిధిలో జరుగుతున్న విద్యుత్ అభివృద్ధి పనుల పురోగతిని మంత్రి సమీక్షించారు. ఆర్డీఎస్ఎస్ పనులు వచ్చే మార్చి నాటికి పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని, అన్ని అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని మంత్రి స్పష్టం చేశారు. రైతులకు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు సకాలంలో మంజూరు అయ్యేలా చూడాలని సూచించారు. కీలకమైన విద్యుత్ శాఖలో అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో పనిచేయాలన్నారు. స్మార్ట్ మీటర్ల విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని, వాటిపై ప్రజల్లో నెలకొన్న అపోహలను తొలగించే బాధ్యతను విద్యుత్ శాఖ తీసుకోవాలని మంత్రి తెలిపారు. ప్రజలకు సరైన అవగాహన కల్పించేలా విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. ట్రాన్స్?ఫార్మర్ చోరీల నివారణకు పోలీస్ శాఖతో సమన్వయం చేసుకుని కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా చోరీలను అరికట్టాలని, విద్యుత్ ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. భవిష్యత్తు పారిశ్రామిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ ఉత్పత్తి, సరఫరాపై దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందించాలన్నారు. నాణ్యమైన విద్యుత్?ను తక్కువ ధరకు నిరంతరాయంగా అందించగలిగితే రాష్ట్రానికి పరిశ్రమలు ఆకర్షితమవుతాయని, దాంతో యువతకు ఉద్యోగావకాశాలు మెరుగవుతాయని మంత్రి పేర్కొన్నారు. విద్యుత్ శాఖ సేవలపై ప్రజలు వంద శాతం సంతృప్తి చెందే స్థాయికి చేరుకోవాలని అధికారులకు మంత్రి సూచించారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## దేశ రాజకీయాల్లో 'యువగళం'

# పెను సంచలనం



నెల్లూరు : తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్? గతంలో చేపట్టిన 'యువగళం' పాదయాత్ర దేశ రాజకీయాల్లో పెను సంచలనమని ఆ పార్టీ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్?రెడ్డి అన్నారు. లోకేశ్? పాదయాత్రకు మూడేళ్లు పూర్తయిన సందర్భంగా నెల్లూరులో 'యువగళం- ప్రజాగళం' పేరిట భారీ ర్యాలీ నిర్వహించారు. దీంతో నగరంలోని ప్రధాన మార్గాలు కిక్కిరిసిపోయాయి. ఈ సందర్భంగా వేమిరెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులకు అత్యాధునిక విద్య అందించేందుకు మంత్రిగా లోకేశ్? అన్నివిధాలా ప్రయత్నాలు చేస్తున్నారని చెప్పారు. భారీ పెట్టుబడులను ఆకర్షిస్తూ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నారన్నారు. బీద రవిచంద్ర మాట్లాడుతూ.. లోకేశ్? పాదయాత్ర ఏపీ రాజకీయాలకు గేమ్? ఛేంజర్? అని చెప్పారు. 97 నియోజకవర్గాల్లో 'యువగళం' కొనసాగిందని.. అందులో 90 చోట్ల కూటమి ఎమ్మెల్యేలు గెలుపొందారని తెదేపా నేత కోటంరెడ్డి గిరిధర్?రెడ్డి అన్నారు.

# జనసేన ఎమ్మెల్యే వేధింపులు

అమరావతిః జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ లైంగిక వేధింపుల ఘటన రెండు తెలుగు రాష్ట్రాల్లో కలక?లం రేపిన సంగతి తెలిసిందే. ఈ తరుణంలోనే జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ లైంగిక వేధింపుల ఘటనను తీవ్రంగా పరిగణించిన ఏపీ మహిళా కమిషన్ రాయపాటి శైలజ.. వెంట?నే స్పందించారు. బాధితురాలితో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు తెలుసుకున్నారు రాయపాటి శైలజ. లైంగిక వేదింపుల పై విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని బాధితురాలికి హామీ ఇచ్చారు. జనసేన ఎమ్మెల్యేను సస్పెండ్ చేయాలి.. ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి డిమాండ్ ఇది ఇలా ఉండగా జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ లైంగిక వేధింపుల బాగోతాన్ని వైసీపీ బయట పెట్టింది.




# టీడీపీ పార్లమెంట్ కమిటీ వర్క్ షాప్

## నాయకులతో కలిసి చివరి వరసలో కూర్చుని వీక్షించిన సీఎం చంద్రబాబు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో జరిగిన పార్లమెంట్ కమిటీ వర్క్ షాప్ లో తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు పాల్గొన్నారు. 25 పార్లమెంట్ కమిటీల నుంచి 1050 మంది కమిటీ సభ్యులు వర్క్ షాప్ కు హాజరయ్యారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన వర్క్ షాప్ లో సీఎం చంద్రబాబుతో పాటు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాల్గొన్నారు. నాలుగున్నర దశాబ్దాల పార్టీ ప్రయాణం, పార్టీ ఐడియాలజీ, క్యాడర్ మేనేజ్మెంట్, కార్యకర్తలకు ప్రాధాన్యం వంటి అంశాలపై వర్క్ షాప్ జరిగింది. కూటమి ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, విజన్ ప్రణాళికలు, అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి వంటి అంశాలపై జరిగిన వర్క్ షాప్ లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఒక్కో పార్లమెంట్ కమిటీలో 42 మంది సభ్యులు చొప్పున మొత్తం 25 పార్లమెంట్లకు కలిపి 1050 మంది వర్క్ షాప్ లో పాల్గొన్నారు. పార్టీ వర్క్ షాప్ లో పాల్గొన్న ముఖ్యమంత్రి పార్టీ విధానాలు, ఆలోచనలు, సిద్ధాంతాలపై నాయకులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వ విజయాలు, భవిష్యత్ ఆలోచనలు వివరించారు. కార్యకర్తే అధినేత అనే పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి అంతా పని చేయాలని సిఎం చంద్రబాబు నాయకుల సూచించారు. వర్క్ షాప్ కు హాజరైన చంద్రబాబు సాధారణ కార్యకర్తలా సమావేశ మందిరంలో చివర్లో కూర్చుని వర్క్ షాప్ లో భాగస్వాములు అయ్యారు.

## విపత్తు ప్రమాద తగ్గింపు నకు చర్యలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ కార్యాలయాన్ని మంగళగిరి ఎయిమ్స్ నర్సింగ్ ఫైనల్ ఇయర్ విద్యార్థులు మంగళవారం సందర్శించారు. కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ డిజాస్టర్ మేనేజ్మెంట్ సెల్ దేశవ్యాప్తంగా ఆరోగ్య అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రి సంసిద్ధతపై సామర్థ్య శిక్షణ పెంపుదల్లో భాగంగా విపత్తుల నిర్వహణ సంస్థ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్ లో సమావేశమయ్యారు. అత్యవసర పరిస్థితుల్లో హాస్పిటల్స్, డాక్టర్లు, నర్సులు విపత్తుల ప్రమాద తగ్గింపునకు తీసుకోవాల్సిన చర్యలను ఏపిఎస్డీఎంఏ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకట్ దీపక్ తెలియజేశారు. ప్రతి నర్సింగ్ విద్యార్థి విపత్తు స్వచ్ఛంద సేవకులుగా నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తద్వారా భారీ ప్రమాదాలు, విపత్తులు, కోవిడ్-19 వంటి ఇతర మాస్ క్యాజువాలిటీ సంభవించినపుడు వెంటనే స్పందించి ప్రాణ నష్టాన్ని వీలైనంత తగ్గించగలమన్నారు. ఇందులో విపత్తు నిర్వహణకు సంబంధించి హాస్పిటల్ ప్రణాళిక, హాస్పిటల్స్ ముందస్తు సంరక్షణ చర్యలు, అగ్నిప్రమాదాలు, ఇతర విపత్తుల సంసిద్ధత, ప్రతిస్పందన, ముందస్తు పరికరాల అవసరాలను వివరించారు. స్టేట్ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్లో రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ అమలు చేసే ప్రణాళికలు, ఎమర్జెన్సీ రెస్పాన్స్ గురించి ప్రాజెక్టు మేనేజర్లు బస్వంత్, సతీష్ తెలిపారు. జిఐఎస్ లో హాస్పిటల్స్ మ్యాపింగ్, అందుబాటులో ఉన్న అంబులెన్స్ వివరాలు, డెసిషన్ రెస్పాన్స్ వంటి ఇతర సమాచారాన్ని జిఐఎస్ ఎక్స్పర్ట్ హరీష్ వారికి తెలియజేశారు.

# కొత్త లేబర్ కోడ్ ఉపయోగాలు

- ఉద్యోగుల జీవితాల్లో మార్పులు
- పురుషులతో సమానంగా వేతనాలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కార్మికుల హక్కుల పరిరక్షణ, ఉపాధి అవకాశాల పెంపుతోపాటు పరిశ్రమలకు అనుకూల వాతావరణం కల్పించడమే కొత్త లేబర్ కోడ్ ల ప్రధాన లక్ష్యమని కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లాజే తెలిపారు. స్థానిక నోవాటెల్ హోటల్ లో మంగళవారం ఏర్పాటు చేసిన ప్రాంతీయ కార్మిక సదస్సు కు కేంద్ర కార్మిక శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లాజే కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లాజే మాట్లాడుతూ... దక్షిణ భారతదేశ కార్మిక శాఖ ప్రాంతీయ అధికారుల సమావేశం జరుగుతోందన్నారు. దేశంలో నవంబర్ 21న కొత్త లేబర్ కోడ్ (కార్మిక చట్టం) అమలులోకి వచ్చిందన్నారు. ఈ కొత్త చట్టం రాబోయే రోజుల్లో ఉద్యోగులు, యజమానుల జీవితాల్లో గొప్ప మార్పును తీసుకువస్తుందన్నారు. మన దేశంలో బ్రిటిష్ కాలం నాటి 29 పాత చట్టాలు అమలులో ఉండేవన్నారు. ఆ చట్టాలు మన కార్మికులకు అనుకూలంగా తీసుకురాలేదన్నారు. నవభారతంలో, కొత్త తరం కోసం కొత్త చట్టాల అవసరం ఉందన్నారు. దీన్ని గుర్తించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కార్మిక మరియు ఉపాధి శాఖ ఈ కొత్త చట్టాలను తీసుకువచ్చిందన్నారు. కార్మిక రంగం అనేది రాష్ట్రాల పరిధిలోకి వచ్చే అంశమని, దీని అమలు 90% బాధ్యత రాష్ట్రాలదే అన్నారు. అందుకే వివిధ ప్రాంతాల్లోని అధికారులు, మంత్రులతో సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. కొత్త లేబర్ కోడ్ ద్వారా కార్మికుల జీవితాల్లో ఎలాంటి మార్పులు తీసుకురావాలి, ఇ.పి.ఎఫ్.ఓ , ఈ.ఎస్.ఐ సౌకర్యాలను అసంఘటిత రంగంలోని 90% కార్మికులకు ఎలా అందించాలి అనే అంశాలపై చర్చిస్తున్నామన్నారు. కొత్త చట్టాల ప్రకారం మహిళలకు సమాన పనికి సమాన వేతనం లభిస్తుందన్నారు. పని పూర్తి చేసిన ఒక వారంలోపే వేతనాలు చెల్లించాల్సి ఉంటుందన్నారు.

ఇలాంటి ఎన్నో మార్పులను రాష్ట్రస్థాయిలో, తాలూకా, జిల్లా స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడంపై అధికారులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు.. ఇదివరకే గోవా, జైపూర్‌లలో సమావేశాలు జరిగాయని నేడు విజయవాడలో ప్రాంతీయ సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. త్వరలో లక్నో, గౌహతి ల్లో కూడా నిర్వహిస్తామని కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లాజే తెలియజేశారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి శుభాష్ మాట్లాడుతూ.. గోవా, జైపూర్ తర్వాత ఈ మూడవ ప్రాంతీయ సదస్సు మన రాష్ట్రం విజయవాడ లో జరగడం గర్వకారణమన్నారు. కొత్త కార్మిక చట్టాల పట్ల కార్మికుల్లో ఉన్న అపోహలను తొలగించడానికి, వారిలో అవగాహన కల్పించడానికి ఈ సమావేశం దోహదపడుతుందన్నారు. మహిళల భాగస్వామ్యం పెంచి, వారి భద్రత కోసం పని ప్రదేశాల నుండి ఇంటి ముంగిట () వరకు రక్షణ కల్పించడం జరుగుతుందున్నారు. లింగ వివక్ష లేకుండా పురుషులతో సమానంగా వేతనాలు అందించడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. విశాఖపట్నంలో 50 సీట్ల ఈఎస్ఐ మెడికల్ కాలేజీ, అమరావతిలో కొత్త మెడికల్ కాలేజీతో పాటు 150 పడకల సెకండరీ కేర్ హాస్పిటల్, 500 పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, నెల్లూరు, శ్రీసిటీ, గుంటూరు, కర్నూలులో ఈఎస్ఐ ఆసుపత్రుల కోసం భూముల కేటాయింపు, విజయనగరంలో ఈఎస్ఐ ఆసుపత్రి పనుల ప్రారంభం జరుగుతుందన్నారు.

పని ప్రదేశాల్లోనే వైద్య శిబిరాల ద్వారా షుగర్, బీపీ వంటి దీర్ఘకాలిక వ్యాధుల గుర్తింపు, ఐటీ ఆధారిత డిజిటల్ సిస్టమ్స్, ఆన్‌లైన్ సేవల ద్వారా పారదర్శకతను పెంచే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. బ్రిటిష్ కాలం నాటి పాత చట్టాలను సవరించి, కార్మికుల ఆరోగ్యం, భద్రత, న్యాయం కోసం నాలుగు కొత్త లేబర్ కోడ్‌లను తీసుకువచ్చామని, వీటిపై మీడియా మిత్రులు కూడా అవగాహన కల్పించాలని కోరుతూ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలియజేశారు.

## 3 నెలల్లో 54 ప్రాజెక్టులకు శంకుస్థాపనలు

- సుమారు 1.24 లక్షల మందికి ఉపాధి
- రూ.3.71 లక్షల కోట్ల పెట్టుబడులు
- కార్యాచరణ సిద్ధం చేసిన అధికారులు



అమరావతిః ఒప్పందాలు కుదుర్చుకున్న కొన్ని ప్రాజెక్టుల గ్రౌండింగ్‌పై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఈ ఏడాది మొదటి మూడు నెలల్లో 54 ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేసేలా అధికారులు ప్రణాళికలు రూపొందించారు. వాటిలో ఇప్పటికే 8 కంపెనీలకు శంకుస్థాపనలు నిర్వహించారు. ఇంకా 41 కొత్త ఎంవోయూలు ఇప్పటికే ఉత్పత్తిలో ఉన్న 5 కంపెనీల విస్తరణ ప్రాజెక్టులు గ్రౌండింగ్ చేసేలా అధికారులు కసరత్తు చేస్తున్నారు. వాటి ద్వారా జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలల్లో రూ.3.71 లక్షల కోట్ల పెట్టుబడులు రానున్నాయి. సుమారు 1.24 లక్షల మందికి ఉపాధి కల్పించనున్నట్లు సంస్థలు దాఖలు చేసిన డీపీఆర్‌లో పేర్కొన్నాయి.

2024 జూన్ నుంచి ఆమోదించిన ప్రాజెక్టులు: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పెట్టుబడుల ఆకర్షణపై దృష్టి పెట్టింది. ఈ ప్రయత్నాలతో వివిధ సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. ఇప్పటి వరకు నిర్వహించిన 14 ఎస్ఐపీబీ సమావేశాల్లో వివిధ రంగాలకు చెందిన 211 కంపెనీల ప్రతిపాదనలకు ఆమోదం లభించింది. వాటి ద్వారా రూ.8,74,705 కోట్ల పెట్టుబడులు 8,35,675 మందికి ఉపాధి కల్పించనున్నట్లు సంస్థలు డీపీఆర్‌లో తెలిపాయి. వాటిని దశల వారీగా గ్రౌండింగ్ చేసే చర్యలను ప్రభుత్వం చేపట్టింది. ఎస్ఐపీబీ ఆమోదించిన ప్రాజెక్టుల్లో కొన్నింటిని గ్రౌండింగ్ (49 కొత్త ప్రాజెక్టులు 9 కంపెనీల విస్తరణ ప్రాజెక్టులు కలిపి) చేయడంపై అధికారులు దృష్టి సారించారు. ఆయా కంపెనీలకు అవసరమైన అనుమతులు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంలో ఇప్పటికే అందించారు. జనవరిలో 13, ఫిబ్రవరిలో 20, మార్చిలో 13 ప్రాజెక్టులు: ప్రభుత్వంతో ఎంవోయూ కుదుర్చుకున్న ఓ కొత్త ప్రాజెక్టుతో పాటు.. ఇప్పటికే రాష్ట్రంలో ఉత్పత్తిలో ఉన్న మరో మూడు కంపెనీల విస్తరణ ప్రాజెక్టులు పూర్తయ్యాయి. ఈ ఒప్పందాల ద్వారా రూ.3,707 కోట్ల పెట్టుబడులు 3,591 మందికి ఉపాధి కల్పించినట్లు సంస్థలు తెలిపాయి. కొత్తగా ఎంవోయూలు చేసుకున్న 7 సంస్థలు, మరో కంపెనీ విస్తరణ ప్రాజెక్టుకు అధికారులు శంకుస్థాపన పూర్తి చేశారు. ఈ ప్రతిపాదనల ద్వారా రూ.10,119 కోట్ల పెట్టుబడులు 13,091 మందికి ఉపాధి లభించనుంది. ఇంకా మిగిలిన 46 ప్రాజెక్టులకు (జనవరిలో 13, ఫిబ్రవరిలో 20, మార్చిలో 13 ప్రాజెక్టులు) శంకుస్థాపన నిర్వహించేలా అధికారులు ప్రణాళికలు రూపొందించారు. ఇదిలా ఉండగా మరోవైపు పట్టణాల్లో మౌలిక వసతులు మరింత మెరుగు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. మొత్తం రూ. 52 వేల కోట్ల అంచనాలతో అభివృద్ధి పనులకు ప్రణాళికలు రచిస్తోంది. తాగునీరు, రోడ్లు, మురుగుకాల్వలు, ప్రజారోగ్యం, వీధిదీపాలు, ఇలా వచ్చే 20 ఏళ్ల అవసరాలు తీర్చేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడి రోడ్ మ్యాప్ రూపొందిస్తున్నాయి. పట్టణీకరణతో పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా రహదారులు, వరద నీటి కాలువలు, తాగునీరు, వీధి దీపాలు, ప్రజారోగ్యం అంశాల్లో సౌకర్యాలు మెరుగు పరిచేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

# మహిళల సబ్ స్టేషన్ల నిర్మాణంతో అందరికీ నాణ్యమైన విద్యుత్

- ప్రజలపై రూపాయి భారం పడకూడదన్నదే సీఎం లక్ష్యం
- త్వరలోనే విద్యుత్ శాఖలో ఖాళీ పోస్టుల భర్తీ
- విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయోజనాలను కాపాడుతున్నాం
- ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే సాక్షి తప్పుడు రాతలు
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్



నెల్లూరు: రైతులకు, ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు సబ్ స్టేషన్ల నిర్మాణం చేపడుతున్నామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం మండలం, పంచేడులో నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డితో కలిపి మంత్రి గొట్టిపాటి రూ.3.30 కోట్లతో నిర్మించిన 3311 కేవీ సబ్ స్టేషన్ ను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ., ప్రజలపై ఒక్క రూపాయి కూడా విద్యుత్ భారం పడకూడదన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలోనూ ఆర్డీఎస్ఎస్ ద్వారా త్రీఫేస్ విద్యుత్ అందిస్తున్నామని మంత్రి తెలిపారు. అవసరమైన వారందరికీ వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను త్వరలోనే అందిస్తామని వెల్లడించారు. జగన్ ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న విద్యుత్ వనరులను వినియోగించుకోకుండా తొమ్మిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిందన్నారు. సుమారు రూ.30 వేల కోట్ల విద్యుత్ భారం ప్రజలపై మోపిందని ఆయన ఆరోపించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయోజనాలను కాపాడటానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. స్టీల్ ప్లాంట్ కార్మికుల సంక్షేమానికి కట్టుబడి, వారి ప్రయోజనాలను కాపాడటం కోసమే రూ.600 కోట్ల ప్లాంట్ విద్యుత్ బకాయిలు పెండింగ్ ఉంచాల్సి వచ్చిందని పేర్కొన్నారు. ఈ కారణంగా ఈపీడీసీఎల్ రేటింగ్స్ లో వెనకబడిందని చెప్పారు. దీనిని ఆసరా తీసుకుని సాక్షి పత్రిక అబద్దాలను అచ్చువేసి ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని మండిపడ్డారు. గ్రామాలకు కూడా నాణ్యమైన విద్యుత్ నిరంతరాయం సరఫరా చేస్తామన్నారు. అతి త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చించి, విద్యుత్ శాఖలో సుమారు 500 ఏఈ పోస్టులను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు. నెల్లూరు జిల్లా కిసాన్ సెజ్ వద్ద ఒక సబ్ స్టేషన్ తో కోవూరులో డీఈ కార్యాలయాన్ని కూడా నిర్మాణం చేపడతామన్నారు.

దేశంలో ఎక్కడాలేని విధంగా రూ.33 వేల కోట్లతో సామాజిక పెన్షన్లు అందిస్తున్నామని మంత్రి గొట్టిపాటి వివరించారు. అదే విధంగా 16,300 టీచర్ పోస్టులను కూడా భర్తీ చేసి ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేశామని తెలిపారు. పోలీస్ శాఖలోనూ 6000 పోస్టులను నియామకాన్ని చేపట్టామన్నారు. నెల్లూరు జిల్లాలో మరో పది పన్నెండు సబ్ స్టేషన్లు నిర్మించి లో ఓల్టేజ్ సమస్యలు లేకుండా చేస్తామని మంత్రి గొట్టిపాటి ప్రకటించారు. విద్యుత్ సబ్ స్టేషన్ ను మంత్రి గొట్టిపాటి చేతుల మీదుగా ప్రారంభించడం శుభ పరిణామమని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.



కూటమి ప్రభుత్వం ఆక్వా రైతుల సమస్యలను గుర్తించి యూనిట్ కు రూ.1.50 తగ్గించిందని స్థానిక ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు. సబ్ స్టేషన్ల నిర్మాణానికి చొరవ చూపిన విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నెల్లూరు నగర ఇన్చార్జ్ మేయర్ రూప్ కుమార్ తో పాటు పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.

### మాజీ మంత్రి పేర్ని నానిపై కేసు నమోదు



అమరావతిః కృష్ణా జిల్లా: వైసీపీ మాజీ మంత్రి పేర్ని నానిపై కేసు నమోదైంది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు ఆయనపై ఇనగుదురుపేట పోలీసులు కేసు నమోదు చేశారు. నానిపై 196(1), 353(2), 351(2), 352 సెక్షన్ల కింద కేసు పెట్టారు. రెండు రోజుల క్రితం ఏలూరు జిల్లా చాట్రాయిలో జరిగిన వైఎస్ఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పేర్ని నాని రెచ్చిపోయి మాట్లాడారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై మండిపడిన టీడీపీ శ్రేణులు.. మచిలీపట్నంలోని ఇనగుదురుపేట పీఎస్‌లో నానిపై ఫిర్యాదు చేశారు. ఈ కంప్లైంట్ ఆధారంగా పేర్ని నానిపై కేసు నమోదు చేశారు.

# గుంటూరు మిలియన్ ప్లస్ సిటీపై నీలినీడలు

- జీఎంసీ కౌన్సిల్ ఆమోదించి నెల రోజులైనా గుంటూరులోనే ఫైలు
- రాష్ట్రంలో ఇప్పటివరకు విశాఖపట్నం, విజయవాడ మాత్రమే మిలియన్ ప్లస్ సిటీలు



గుంటూరు : మిలియన్ ప్లస్ సిటీగా గుంటూరు నగరం రూపాంతరం చెందబోతోందన్న కల చెదిరిందా? అంటే అవుననే సమాధానం వస్తోంది. జీఎంసీ కౌన్సిల్ ఆమోదించి నెల రోజులు గడిచినా ఇప్పటికీ గుంటూరులోనే శాఖల మధ్య ఫైలు చక్కర్లు కొడుతోంది. గత నెల 31వ తేదీనే అవకాశం ముగియడంతో ఏం చేయాలన్న దానిపై అధికారులు సైతం అయోమయంలో చిక్కుకున్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు విశాఖపట్నం, విజయవాడ మాత్రమే మిలియన్ ప్లస్ సిటీలుగా ఉన్నాయి. గుంటూరు నగరాన్ని ఆ జాబితాలో చేర్చేందుకు అధికారులు గత నెల 27న ప్రాథమిక కసరత్తు పూర్తి చేశారు. 18 గ్రామాల విలీన తీర్మానాన్ని జీఎంసీ కౌన్సిల్ ఆమోదించి కలెక్టర్‌కు పంపింది. ఇందులో 11 గ్రామాలకు గ్రామసభలు ఇప్పటికే పూర్తి కాగా మిగిలిన వాటికి నిర్వహించాల్సి ఉంది. ఈ ప్రక్రియ పూర్తయి ప్రభుత్వ ఆమోదముద్ర పడితే మిలియన్ ప్లస్ సిటీగా అవతరించినట్లేనని అంతా భావించారు. కానీ గత నెలలో కౌన్సిల్ సమావేశం తరువాత గడువు మూడు రోజులే ఉండడంతో విలీన ప్రక్రియ సాధ్యమా? అన్న ప్రశ్న మొదలయింది. మిలియన్ ప్లస్ సిటీగా మారితే ఎన్నో ఉపయోగాలు: మిలియన్ ప్లస్ సిటీగా అవతరిస్తే కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులకు అవకాశం ఉంటుంది. నిధులొస్తాయి. ప్రతిపాదిత విలీన గ్రామాల్లో సుమారు 3 వేల ఎకరాల ప్రభుత్వ భూములున్నాయి. భవిష్యత్తులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు, పరిశ్రమలు ఏర్పాటై ఉపాధి అవకాశాలు మెరుగవుతాయన్నది నిపుణుల భావన. విలీన గ్రామాల గుండా ఓఆర్ఆర్ వెళు ుండడం మరో సానూకూలాంశం. జీఎంసీలో అదనపు కమిషనర్ పోస్టు సహా కొన్ని ప్రత్యేక విభాగాలు ఏర్పాటైతే పరిపాలన సులభతరం అవుతుంది. సర్కిళ్లు, జోన్లు ఏర్పాటు చేసుకునే వెసులుబాటు ఉంటుంది. నిర్వహణపరమైన సమస్యలొస్తాయని కొంతమంది కార్పొరేటర్ల వాదన. వీటిపై చర్చించిన కౌన్సిల్, తీర్మానాన్ని ఆమోదించి కలెక్టర్‌కు నివేదిక పంపింది. మిలియన్ ప్లస్ సిటీ అంటే: పది లక్షల జనాభా దాటిన నగరాలు. 2011 లెక్కల ప్రకారం గుంటూరు నగర జనాభా 7.43 లక్షలు. ఈ 14 సంవత్సరాల్లో పెరిగిన జనసంఖ్య, మైగ్రేషన్ సిటీ నేపథ్యాన్ని పరిగణనలోకి తీసుకుంటే ప్రస్తుతం 9.40 లక్షల వరకు ఉంటుందని అంచనా. ప్రతిపాదిత విలీన గ్రామాల జనాభా 65 వేల వరకు ఉంది. తాజాగా డీపీవోకు: రెండు రోజుల క్రితం కలెక్టరేట్ నుంచి దస్త్రం డీపీవోకు చేరింది. మిగిలిన ఏడు గ్రామాల గ్రామసభల తీర్మానాలు ప్రభుత్వానికి పంపడానికి అవకాశం లేదు. కారణం జనాభా లెక్కలపై కేంద్రం దృష్టి పెట్టడం. జనవరి 1 నుంచి సరిహద్దుల మార్పులు, చేర్పులపై నిషేధం ఉండడం. ఆఖరిలో హడావుడి: గతేడాదంతా సైలెంట్‌గా ఉన్న అధికారులు, ప్రజాప్రతినిధులు చివరి నిమిషాల్లో విలీన ప్రతిపాదనపై హడావుడి చేశారు. ప్రతిపాదనలు పంపాలని జీఎంసీ అధికారులు ముందుగానే లేఖ రాసినా గతేడాది డిసెంబరులో డీపీవో నుంచి ప్రత్యుత్తరం వచ్చింది. విశ్లేషకుల అభిప్రాయం: గుంటూరు మిలియన్ ప్లస్ సిటీగా అవతరించడం అందులోనూ రాజధాని అమరావతికి దగ్గరలో ఉండటం సానుకూలాంశమని విశ్లేషకులు అంటున్నారు. గుంటూరు-అమరావతి మధ్య ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు అయ్యేందుకు అస్కారం ఉంటుందని వారు అభిప్రాయపడుతున్నారు. ఫలితంగా స్థానిక యువతకు ఉపాధి లభిస్తుందంటున్నారు. గుంటూరు 1994లో నగరపాలక సంస్థగా అవతరించింది. జీఎంసీ పరిధిలో గుంటూరు తూర్పు, పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గాలతో పాటు పత్తిపాడు నియోజకవర్గం కొంత మేర ఉంది.

MUTHOOT FINCORP LTD. | బంగారం వేలం ప్రకటన

Regd. Office: Muthoot Centre, TC No 27/3022, Punnen Road, Thiruvananthapuram, Kerala, India - 695001. CIN : U65929KL1997PLC011518, Ph: +91 471 4911400, 2331427.

దిగువ శాఖల నుండి up to 31-03-2025 & All other 6 months tenure gold loans up to 30-06-2025 and EMI gold loans due up to 31.12.2025.Also those gold loans where interest is due and not paid up to 31.12.2025 are also included in this auction. వరకు బంగారు నగలపై ఋణం తీసుకున్నవారందరికి ఈ నోటీసు మూలంగా తెలియజేయునది ఏమనగా తాకట్టు పెట్టిన నగలు విడిపించుకునే గడువు ముగిసినందువలన మరియు పలుసార్లు నోటీసులు పంపబడినా విడిపించుకోనందువలన తాకట్టు పెట్టబడిన ఆభరణాలు 16.02.2026 & 17.02.2026

MUTHOOT FINCORP LTD

# సంపాదకీయం

suryaeditpage@gmail.com

## క్రిప్టో సంస్కరణలే భారత్ కొత్త భవిష్యత్తు!

భారతదేశం-యూరోపియన్ యూనియన్ మధ్య గత రెండు దశాబ్దాలుగా కొనసాగుతున్న వాణిజ్య చర్చలు ఒక చారిత్రాత్మక ముగింపును చేరుకున్నాయి. న్యూఢిల్లీలో జరుగుతున్న ఉన్నత స్థాయి శిఖరాగ్ర సమావేశంలో భాగంగా, ఈ అత్యంత కీలకమైన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని ఇరు పక్షాలు ప్రకటించనున్నాయి. సుమారు రెండు వందల కోట్ల జనాభాతో కూడిన భారీ మార్కెట్‌ను అనుసంధానించే ఈ ఒప్పందం, ప్రపంచ ఉత్పాదక రంగంలో దాదాపు నాలుగో వంతు వాటాను కలిగి ఉండటంతో దీనికి అంతర్జాతీయ ప్రాధాన్యత ఏర్పడింది. ఇది కేవలం వ్యాపార లావాదేవీలకే పరిమితం కాకుండా, ప్రపంచ ఆర్థిక గమనాన్ని మార్చగల శక్తివంతమైన అడుగుగా నిపుణులు అభివర్ణిస్తున్నారు. ఈ ఒప్పందం ద్వారా అటు ఐరోపా దేశాలకు, ఇటు భారత దేశానికి పరస్పరం గొప్ప ప్రయోజనాలు చేకూరనున్నాయి. భారత ప్రధాని నరేంద్ర మోదీ, ఐరోపా సమాఖ్య ప్రతినిధుల మధ్య జరిగిన చర్చల ఫలితంగా, పారిశ్రామిక మరియు వ్యవసాయ రంగాల్లో ఎగుమతి దిగుమతులపై ఉన్న ఆంక్షలు సడలించనున్నారు. ముఖ్యంగా ఐరోపా నుండి వచ్చే యంత్రాలు మరి యు విలాస వస్తువులపై పన్నులు తగ్గనుండగా, భారతీయ వస్త్రాలు మరియు ఔషధ రంగానికి ఐరోపా మార్కెట్లలో భారీ అవకాశాలు లభించనున్నాయి. రెండు దశాబ్దాల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత కుదురుతున్న ఈ ఒప్పందం, రాబోయే తరాలకు ఆర్థిక స్థిరత్వాన్ని, ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తుందని ఇరు పక్షాల నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఒప్పందం ఆర్థికంగా రెండు వైపులా పెను మార్పులకు నాంది పలకనుంది. దీని ప్రకారం, యూరోపి యన్ దేశాల నుండి వచ్చే కార్లు, ద్రాక్ష సారాయి మరియు ఇతర వస్తువులపై భారతదేశం విధిస్తున్న అధిక దిగుమతి పన్నులను తగ్గించనుంది. ప్రతిగా, భారతీయ ఎగుమతులైన వస్త్రాలు మరియు ఔషధాల వంటి కీలక రంగాలకు యూరోపియన్ మార్కెట్లలో సులభతరమైన ప్రవేశం లభిస్తుంది. 2024 నాటి గణాంకాల ప్రకారం ఇరుపక్షాల మధ్య వస్తువుల వాణిజ్యం ఇప్పటికే 120 బిలియన్ యూరోలుగా ఉండగా, సేవల రంగంలో మరో 60 బిలియన్ యూ రోల వాణిజ్యం జరుగుతోంది. ఈకొత్త ఒప్పందంతో రాబోయే రోజుల్లో ఈ సంఖ్య లు భారీగా పెరిగే అవకాశం ఉంది. అయితే, ఈ ఒప్పందంపై అమెరికా ఆర్థిక శాఖ మంత్రి స్కాట్ బెస్సెంట్ విమర్శలు గుప్పించారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో భారత్ రష్యా నుండి ముడి చమురును కొనుగోలు చేస్తుండటాన్ని ఆయన తప్పుబట్టారు. యూరప్ దేశాలు భారత్‌తో ఒప్పందం చేసుకోవడం ద్వారా తమపై తాము యుద్ధానికి నిధులు సమకూర్చుకుంటు న్నాయని ఆయన వ్యాఖ్యానించారు. భారత్ రష్యా చమురును శుద్ధి చేసి మళ్లీ యూరప్‌కే విక్రయిస్తోందని, దీనివల్ల రష్యాపై విధిస్తున్న ఆంక్షల ఉద్దేశం నీరుగారిపోతుందని ఆయన ఆరోపించారు. రష్యాపై ఆధారపడటాన్ని తగ్గించడానికి మరియు భద్రతా సహకారాన్ని పెంచడానికి జర్మనీ ఛాన్సలర్ ఫ్రెడరిక్ మెర్జ్ కూడా భారత్‌తో కలిసి పనిచేయాలని ఆకాంక్షించారు.

ఈ శిఖరాగ్ర సమావేశం ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తుందని ప్రపంచ నాయకులు భావిస్తున్నారు. భారతదేశం అత్యంత సంక్లిష్టమైన మార్కెట్ అయినప్పటికీ, ఈ ఒప్పందం ద్వారా యూరప్‌కు ముందెన్నడూ లేనంత గొప్ప ప్రవేశం లభిస్తుందని ఉర్సులా వాన్ డెర్ లేయన్ పేర్కొన్నారు. విభజించబడిన ప్రపంచంలో చర్చలు మరియు సహకారం ద్వారా ఏదైనా సాధించవచ్చని ఈ ఒప్పందం నిరూపిస్తుందని ఆమె అన్నారు. వచ్చే ఆరు నెలల్లో ఒప్పందంపై సంతకాలు పూర్తి చేసి, ఏడాది లోపు దీనిని అమలు లోకి తీసుకురావాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ పరిణామం అటు జర్మనీలోని భారతీయ కంపెనీలకు, ఇటు భారత్‌లో పెట్టుబడులు పెట్టాలనుకుంటున్న యూరోపియన్ సంస్థలకు కొత్త అవకాశాలను సృష్టించనుంది. ఈ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కేవలం పెద్ద కంపెనీలకే పరిమితం కాకుండా, సామాన్య వినియోగదారులకు కూడా ప్రత్యక్ష ప్రయోజనా లను అందిస్తుంది. ఐరోపా సమాఖ్య దేశాల నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై సుంకాలు తగ్గడం వల్ల ఎలక్ట్రానిక్స్, అధునాతన యంత్రాలు మరియు కొన్ని రకాల ఆహార ఉత్పత్తుల ధరలు భారత్‌లో తగ్గే అవకాశం ఉంది. ముఖ్యంగా మధ్యతరగతి ప్రజలకు అందుబాటు ధరల్లో నాణ్యమైన ఐరోపా ఉత్పత్తులు లభిస్తాయి. అదేవిధంగా, ఐరోపా మార్కెట్లలో నాణ్యత ప్రమాణాలు చాలా కఠినంగా ఉంటాయి. భారతీయ ఉత్పత్తులు ఈ ఒప్పందం పరిధిలోకి రావడం వల్ల, మన దేశీయ వస్తువుల నాణ్యతకు అంతర్జాతీయ గుర్తింపు లభిస్తుంది. ఇది అంతిమంగా వినియోగదారులకు నాణ్యమైన వస్తువులను అందుబాటులోకి తెస్తుంది. ఉపాధి, వృత్తి నిపుణుల విషయానికి వస్తే, ఈ ఒప్పందం ఒక గొప్ప వరంగా మారనుంది. ఐటీ, ఆరోగ్య రంగం మరియు ఇంజనీరింగ్ వంటి సేవల రంగాల్లో భారతీయ నిపుణులకు ఐరోపా దేశాల్లో పని చేసేందుకు వీసా నిబంధనలు సులభతరం అయ్యే అవకాశం ఉంది. దీనివల్ల భారతీయ యువతకు అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని ఉద్యోగావకాశాలు లభిస్తాయి. అలాగే, వస్త్ర పరిశ్రమ, తోలు వస్తువుల తయారీ మరియు ఆభరణాల వంటి రంగాల్లో ఎగుమతులు పెరగడం వల్ల దేశీయంగా లక్షలాది మంది కార్మికులకు కొత్త ఉపాధి మార్గాలు ఏర్పడతాయి. చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమలు తమ ఉత్పత్తులను తక్కువ ఖర్చుతో ఐరోపాకు ఎగుమతి చేసుకునే వీలు కలుగుతుంది, తద్వారా గ్రామీణ మరియు పట్టణ ఆర్థిక వ్యవస్థలు బలోపేతం అవుతాయి. ఈ ఒప్పందం కేవలం ఆర్థిక అంశాలకే పరిమితం కాకుండా రక్షణ మరియు సాంకేతిక రంగాలలో కూడా భారత్-ఐరోపా బంధాన్ని కొత్త శిఖరాలకు చేరుస్తుంది. రక్షణ పరికరాల తయారీ, అంతరిక్ష పరిశోధనలు మరియు కృత్రిమ మేధ వంటి భవిష్యత్తు సాంకేతికతలలో ఐరోపా దేశాల సహకారం భారత్‌కు లభించనుంది. దీనివల్ల రక్షణ రంగంలో ఇతర దేశాలపై మనకున్న ఆధారపడటం తగ్గుతుంది. అంతేకాకుండా, పర్యావరణ పరిరక్షణ కోసం స్వచ్ఛ ఇంధన వనరుల అభివృద్ధిలో ఐరోపా దేశాల పెట్టుబడులు మరియు సాంకేతికత భారత్‌లోకి ప్రవహించనున్నాయి. ఇది భారతదేశ నిర్దేశించుకున్న సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను చేరుకోవడంలో కీలక పాత్ర పోషిస్తుంది.మొత్తానికి, రెండు దశాబ్దాల సుదీర్ఘ చర్చల తర్వాత సాకారమవుతున్న ఈ ఒప్పందం భారత్‌ను ప్రపంచ వాణిజ్య కేంద్రంగా మార్చడంలో మైలురాయిగా నిలవనుంది. ఐరోపా వంటి పటిష్టమైన ఆర్థిక వ్యవస్థతో భాగస్వామ్యం కుదరడం వల్ల చైనా వంటి దేశాలపై ఆధారపడటం తగ్గి, మన దేశీయ సరఫరా వ్యవస్థ మరింత బలోపేతం అవుతుంది. రాబోయే ఏడాది కాలంలో ఈ ఒప్పందం పూర్తిస్థాయిలో అమలులోకి వస్తే, భారత ఆర్థిక వ్యవస్థ ఐదు ట్రిలియన్ డాలర్ల మార్కును చేరుకోవడానికి ఇది ఒక బలమైన ఊతాన్ని ఇస్తుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. భారతదేశం మరియు ఐరోపా సమాఖ్య మధ్య కుదిరిన ఈ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కేవలం రెండు ఆర్థిక వ్యవస్థల కలయిక మాత్రమే కాదు, ఇది మారుతున్న ప్రపంచ రాజకీయ మరియు ఆర్థిక ముఖచిత్రంలో ఒక గొప్ప వ్యూహాత్మక అడుగు. రెండు దశాబ్దాల సుదీర్ఘ చర్చలు, అనేక సవాళ్లు మరియు అంతర్జాతీయ ఒత్తిళ్లను అధిగమించి ఈ స్థాయికి చేరుకోవడం ఇరు పక్షాల పట్టుదలకు నిదర్శనం. ఈ ఒప్పందం ద్వారా అటు ఐరోపా దేశాలకు భారతదేశం వంటి భారీ మార్కెట్ అందుబాటులోకి రాగా, ఇటు భారత్‌కు అధునాతన సాంకేతికత మరియు పెట్టుబడుల తలుపులు తెరుచుకున్నాయి.

పరిశ్రమలు, నిపుణులు మరియు సామాన్య వినియోగదారుల వరకు అందరికీ మేలు చేకూర్చే ఈ చారిత్రాత్మక నిర్ణయం, రాబోయే దశాబ్దాల్లో భారత ఆర్థిక గమనాన్ని నిర్దేశించనుంది. అమెరికా వంటి దేశాల నుంచి విమర్శలు ఎదురైనప్పటికీ, జాతీయ ప్రయోజనాలకే పరమావధిగా భారత్ తీసుకున్న ఈ నిర్ణయం ప్రపంచ వేదికపై దేశ యొక్క స్వతంత్ర ప్రపంచపతిని చాటిచెబుతోంది. ఈ ఒప్పందం పూర్తిస్థాయిలో అమలులోకి వచ్చినప్పుడు, అది కేవలం వాణిజ్య వృద్ధికి మాత్రమే కాకుండా, ప్రజాస్వామ్య విలువలు కలిగిన రెండు పెద్ద శక్తుల మధ్య బలమైన మైత్రికి పునాదిగా నిలుస్తుంది.

# బడ్జెట్ '2026' సామాన్యుడికి వరం కాబోతుందా ?



తేజస్విని
హైదరాబాద్

- దాంపత్య సుదీర్ఘ యాత్ర కుపరస్పర గౌరవం, నమ్మకం పునాదులు
- మనిషి జీవనశైలిని పూర్తిగా మార్చివేసిన వైజ్ఞానిక పురోగతి
- క్రమంగా తగ్గుతున్న భార్యాభర్తల మధ్య సాన్నిహిత్యం
- ఇరువురిలోనూ వ్యక్తిగత స్వార్థం పెంచేలా అండగా సాంకేతికత
- వైవాహిక జీవితాల్లో ఒక కొత్త చర్చకు దారితీస్తున్న స్లీప్ డివోర్స్

భారత ఆర్థిక వ్యవస్థ కీలక దశలో ఉన్న తరుణంలో, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టబోయే 2026-27 ఆర్థిక సంవత్సరపు బడ్జెట్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఫిబ్రవరి 1వ తేదీన సమర్పించనున్న ఈ బడ్జెట్, దేశాన్ని 2047 నాటికి వికసిత్ భారత్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో సాగనుంది. గతేడాది ఎన్నికల తర్వాత పూర్తిస్థాయి బడ్జెట్ కావడంతో, ప్రభుత్వం సంస్కరణలతో పాటు సామాన్యులకు ఉపశమనం కలిగించే నిర్ణయాలు తీసుకుంటుందని అంచనా వేస్తున్నారు.

**బడ్జెట్ వెనుక ఉన్న కీలక బృందం :** ఈసారి బడ్జెట్ రూపకల్పనలో నిర్మలా సీతారామన్‌కు అత్యంత అనుభవజ్ఞులైన అధికారుల బృందం సహకరిస్తోంది. వీరిలో ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి అనురాధ ఠాకూర్, రెవెన్యూ కార్యదర్శి అరవింద్ శ్రీవాస్తవ, వ్యయాల కార్యదర్శి వి. వియల్నాం, మరియు ఆర్థిక సేవల కార్యదర్శి ఎం. నాగరాజు ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. అలాగే ప్రధాన ఆర్థిక సలహాదారు వి. అనంత నాగేశ్వరన్ నేతృత్వంలో ఆర్థిక సర్వే పనులన్నీ చురుగ్గా సాగుతున్నాయి.

**బడ్జెట్ రూపకల్పన బృందం (టీమ్ నిర్మల):** నిర్మలా సీతారామన్ (కేంద్ర ఆర్థిక మంత్రి): భారత తొలి పూర్తిస్థాయి మహిళా ఆర్థిక మంత్రిగా ఉన్న నిర్మలా సీతారామన్, వరుసగా తొమ్మిదవ సారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టబోతున్నారు. మొరార్జీ దేశాయ్ తర్వాత అత్యధిక బడ్జెట్లు సమర్పించిన రికార్డును ఆమె ఈసారి సమం చేయనున్నారు. అంతర్జాతీయ ఆర్థిక ఒత్తిళ్లు ఉన్నప్పటికీ, దేశ ఆర్థిక వ్యవస్థను 7.4 శాతం వృద్ధి రేటుతో ముందుకు నడిపించే బాధ్యతను ఆమె భుజాన వేసుకున్నారు.

**అనురాధ ఠాకూర్ (ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి):** 1994 బ్యాచ్ హిమాచల్ ప్రదేశ్ క్యాడర్ ఐఏఎస్ అధికారిణి అయిన అనురాధ ఠాకూర్, ఆర్థిక వ్యవహారాల శాఖకు తొలి మహిళా కార్యదర్శిగా బాధ్యతలు చేపడుతున్నారు. బడ్జెట్ రూపకల్పనలో కీలకమైన విభాగానికి ఆమె నాయకత్వం వహిస్తున్నారు. దేశ స్థూల ఆర్థిక విధానాలను రూపొందించడంలో ఆమెది కీలక పాత్ర.

**అరవింద్ శ్రీవాస్తవ (రెవెన్యూ కార్యదర్శి):** కర్ణాటక క్యాడర్‌కు చెందిన అరవింద్ శ్రీవాస్తవ గత జూలై నుండి రెవెన్యూ శాఖ బాధ్యతలను పర్యవేక్షిస్తున్నారు. పన్నుల వసూళ్లను పెంచడం, పన్ను విధానాలను సరళీకరించడం మరియు ఆదాయ వనరులను బలోపేతం చేయడంపై ఆయన ప్రధానంగా దృష్టి సారిస్తున్నారు. రాబోయే బడ్జెట్‌లో పన్ను సంస్కరణల అమలులో ఆయన పాత్ర అత్యంత కీలకం.

**వి. వియల్నాం (వ్యయాల కార్యదర్శి):** మణిపూర్ క్యాడర్ ఐఏఎస్ అధికారి అయిన వియల్నాం, 2025 ఏప్రిల్‌లో వ్యయాల శాఖ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. ప్రభుత్వ వ్యయాలను క్రమబద్ధీకరించడం, ఆర్థిక క్రమశిక్షణను పాటించడం మరియు సిక్త్ ఫైనాన్స్ కమిషన్ సిఫార్సుల అమలుపై ఆయన పని చేస్తున్నారు. మూలధన వ్యయాలను పెంచుతూనే లోటును తగ్గించడం ఆయన ముందున్న ప్రధాన సవాలు.

**ఎం. నాగరాజు (ఆర్థిక సేవల కార్యదర్శి):** త్రిపుర క్యాడర్‌కు చెందిన ఎం. నాగరాజు ఆర్థిక మంత్రిత్వ శాఖలో సుదీర్ఘ అనుభవం ఉన్న అధికారి. బ్యాంకింగ్ రంగం, బీమా మరియు ఆర్థిక చేరిక వంటి అంశాలను ఈయన పర్యవేక్షిస్తున్నారు. సామాన్యులకు రుణాలు మరియు ఆర్థిక సేవలు సులభంగా అందేలా చేయడంలో ఈయన కీలక పాత్ర పోషిస్తున్నారు.

**అరుణీష్ చావ్లా (దీపం కార్యదర్శి):** 1992 బ్యాచ్ బీహార్ క్యాడర్ అధికారి అయిన అరుణీష్ చావ్లా, ప్రభుత్వ పెట్టుబడులు మరియు ప్రభుత్వ ఆస్తుల నిర్వహణ విభాగానికి నాయకత్వం వహిస్తున్నారు. ప్రభుత్వ రంగ సంస్థల వాటాల విక్రయం మరియు పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా నిధుల సేకరణ లక్ష్యాలను చేరుకోవడంలో ఈయన కృషి చేస్తున్నారు.

**వి. అనంత నాగేశ్వరన్ (ప్రధాన ఆర్థిక సలహాదారు):** దేశ ప్రధాన ఆర్థిక సలహాదారుగా ఉన్న అనంత నాగేశ్వరన్, బడ్జెట్‌కు ముందు ప్రవేశపెట్టే ఆర్థిక సర్వేను రూపొందించడంలో కీలక పాత్ర పోషిస్తారు. అంతర్జాతీయ పరిణామాలు భారత ఆర్థిక వ్యవస్థపై చూపే ప్రభావాన్ని విశ్లేషిస్తూ, ప్రభుత్వానికి తగిన సూచనలు మరియు సలహాలు అందిస్తుంటారు.

**కీలక రంగాలపై అంచనాలు:** ఆదాయపు పన్ను మినహాయింపులు: మధ్యతరగతి మరియు వేతన జీవులు ఆదాయపు పన్ను స్లాబులలో మార్పులను కోరుకుంటున్నారు. ముఖ్యంగా ప్రామాణిక తగ్గింపు పరిమితిని పెంచడం ద్వారా సామాన్యుల చేతిలో నగదు లభ్యత పెరుగుతుందని నిపుణులు భావిస్తున్నారు.

**కృత్రిమ మేధ - సాంకేతికత**: రాబోయే దశాబ్ద కాలంలో దేశ ఆర్థిక వ్యవస్థలో ఐదు కీలక రంగాలు ప్రధాన పాత్ర పోషించనున్నాయి. ఇందులో కృత్రిమ మేధ ద్వారా సుమారు 50.6 లక్షల కోట్ల రూపాయల మేర ఆర్థిక ప్రయోజనం చేకూరుతుందని అంచనా. విద్య, ఆరోగ్యం, వ్యవసాయం మరియు తయారీ రంగాల్లో సాంకేతికతను ప్రోత్సహించేందుకు బడ్జెట్‌లో భారీ కేటాయింపులు ఉండవచ్చు.

**వ్యవసాయ రంగం:** దేశ జీడీపీలో వ్యవసాయ రంగం వాటా పెంచేందుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వనుంది. 2035 నాటికి ఈ రంగంలో ఉత్పాదకత పెంచడం ద్వారా 2047 నాటికి 2,359 బిలియన్ డాలర్ల విలువైన ఆర్థిక వ్యవస్థగా ఎదిగేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి.

**మౌలిక సదుపాయాలు** - రైల్వే: వందే భారత్ రైళ్ల సంఖ్యను పెంచడం, రైల్వే భద్రతా వ్యవస్థలను ఆధునీకరించడం మరియు జాతీయ రహదారుల విస్తరణకు బడ్జెట్‌లో పెద్దపీట వేసే అవకాశం ఉంది.

**బంగారం** - బ్యాంకింగ్: బంగారంపై దిగుమతి సుంకాలను తగ్గించాలని అభరణాల పరిశ్రమ కోరుతుండగా, బ్యాంకింగ్ రంగంలో మరిన్ని సంస్కరణలు మరియు డిజిటల్ చెల్లింపుల ప్రోత్సాహకాలపై అంచనాలు ఉన్నాయి.

**ఆర్థిక వృద్ధికి ఐదు కీలక రంగాలు:** వచ్చే పదేళ్లలో భారత ఆర్థిక వ్యవస్థను ముందుకు నడిపించేందుకు ఐదు ప్రధాన రంగాలను ప్రభుత్వం గుర్తించింది. కృత్రిమ మేధ సాంకేతికత వినియోగం పెరగడం వల్ల సుమారు రూ. 50.6 లక్షల కోట్ల ఆర్థిక ప్రయోజనం చేకూరుతుందని అంచనా.

**వ్యవసాయం:** వ్యవసాయ రంగంలో డిజిటల్ పరిష్కారాలు మరియు భూ రికార్డుల డిజిటలైజేషన్ ద్వారా ఉత్పాదకతను పెంచడంపై దృష్టి పెట్టారు.

విద్య: కృత్రిమ మేధ సహాయంతో విద్యా బోధనలో నాణ్యతను పెంచడం మరియు విద్యార్థులకు మెరుగైన శిక్షణ ఇవ్వడం లక్ష్యం.

ఆరోగ్యం: టెలిమెడిసిన్ మరియు రోగ నిర్ధారణలో అధునాతన సాంకేతికతను వాడటం ద్వారా సామాన్యుడికి వైద్య సేవలు మరింత దగ్గర చేయనున్నారు.

ఇంధనం: ఆధునిక ఇంధన వనరుల వాడకాన్ని పెంచి, పరిశ్రమలలో ఇంధన సామర్థ్యాన్ని మెరుగుపరచనున్నారు.

తయారీ: ఉత్పత్తి ప్రక్రియలలో సాంకేతికతను జోడించి, అంతర్జాతీయ సరఫరా గొలుసులో భారత్ పాత్రను పెంచాలని బడ్జెట్ ఆశిస్తోంది.

**విమానయాన రంగం - బోయింగ్ డ్రీమ్‌లైనర్ల జోరు :** భారత విమానయాన రంగంలో భారీ విస్తరణకు సూచనలు కనిపిస్తున్నాయి. దేశీయ విమానయాన సంస్థలు భారీగా విమానాల ఆర్డర్లను ఇస్తున్నాయి.బోయింగ్ 787 వంటి అధునాతన విమానాలకు భారత్‌లో మంచి భవిష్యత్తు ఉందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.ఎయిర్ ఇండియా మరియు ఇండిగో వంటి సంస్థలు వందలాది విమానాల కోసం ఆర్డర్లు ఇచ్చాయి, ఇది దేశంలో పౌర విమానయాన అభివృద్ధిని సూచిస్తోంది.ప్రయాణికుల సంఖ్య పెరుగుతుండటంతో, విమానయాన మౌలిక సదుపాయాల కోసం ఈ బడ్జెట్‌లో ప్రత్యేక కేటాయింపులు ఉండవచ్చు. గత ఐదేళ్ల బడ్జెట్ ప్రయాణం, అప్పటి అంచనాలు ఎంతవరకు నెరవేరాయి మరియు ప్రభుత్వం ఎదుర్కొన్న సవాళ్లపై విశ్లేషణ ఇక్కడ ఉంది:

**గత ఐదేళ్ల బడ్జెట్ విశ్లేషణ :** గత ఐదేళ్లలో (2021-2025) భారత బడ్జెట్ కేవలం ఆర్థిక లెక్కలకే పరిమితం కాకుండా, కోవిడ్ అనంతర పరిస్థితుల నుండి దేశాన్ని గట్టెక్కించే ఒక రక్షణ కవచంలా పనిచేసింది. 2021లో ప్రవేశపెట్టిన డిజిటల్ బడ్జెట్ నుండి 2024 నాటి వికసిత్ భారత్ లక్ష్యం వరకు, ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పనపై భారీగా పెట్టుబడులు పెట్టింది. ముఖ్యంగా గతి శక్తి వంటి పథకాల ద్వారా రవాణా రంగాన్ని బలోపేతం చేయడం మరియు తయారీ రంగాన్ని ప్రోత్సహించడానికి ఉత్పాదక అనుసంధాన ప్రోత్సాహక పథకాలను తీసుకురావడం గత ఐదేళ్లలో కనిపిస్తున్న ప్రధాన మార్పులు. దీనివల్ల దేశీయంగా మొబైల్ ఫోన్లు మరియు ఎలక్ట్రానిక్స్ తయారీలో భారత్ ప్రపంచ స్థాయికి చేరింది.

**అంచనాలు - వాస్తవాలు :** బడ్జెట్ అంచనాలు ఎంతవరకు నెరవేరాయనే విషయంలో మిశ్రమ ఫలితాలు కనిపిస్తున్నాయి:

**ఆర్థిక వృద్ధి:** ప్రపంచ ఆర్థిక మందగమనం ఉన్నప్పటికీ, భారత వృద్ధి రేటు స్థిరంగా 7శాతం పైనే కొనసాగుతోంది, ఇది గత బడ్జెట్లలో ఆశించిన ప్రధాన లక్ష్యం.

**పన్ను వసూళ్లు:** వస్తు సేవల పన్ను వసూళ్లు ప్రతి నెలా కొత్త రికార్డులను సృష్టిస్తున్నాయి, ఇది ఆర్థిక వ్యవస్థ పటిష్టతకు నిదర్శనం.

**పెట్టుబడుల ఉపసంహరణ:** కొన్ని ప్రభుత్వ రంగ సంస్థల వాటాల విక్రయం ద్వారా ఆశించిన స్థాయిలో నిధుల సేకరణ జరగకపోవడం ఒక వెనుకబాటుగా చెప్పవచ్చు.

**సామాన్యుడి ఆశలు:** ఆదాయపు పన్ను స్లాబులలో మార్పుల కోసం మధ్యతరగతి ప్రజలు ప్రతి ఏటా ఆశిస్తున్నప్పటికీ, ప్రభుత్వం పాత మరియు కొత్త పన్ను విధానాల మధ్య సమతుల్యం పాటిస్తూ వస్తోంది.

ఎదురైన ప్రధాన సవాళ్లు

బడ్జెట్ అమలులో ప్రభుత్వం అనేక అంతర్జాతీయ మరియు దేశీయ సవాళ్లను ఎదుర్కోవాల్సి వచ్చింది:

అంతర్జాతీయ అనిశ్చితి: రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మరియు ఇతర భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల వల్ల ముడి చమురు ధరలు పెరగడం భారత బడ్జెట్‌పై తీవ్ర ప్రభావాన్ని చూపింది.

**ద్రవ్యోల్బణం:** నిత్యావసర వస్తువుల ధరలను అదుపులో ఉంచడం ప్రభుత్వం ముందున్న అతిపెద్ద సవాలుగా మారింది. దీనివల్ల ద్రవ్య లోటును నియంత్రించడం కష్టతరమైంది.

**ప్రపంచ సరఫరా గొలుసు:** అంతర్జాతీయంగా సరఫరా వ్యవస్థలో తలెత్తిన ఆటంకాలు తయారీ రంగంపై ఒత్తిడిని పెంచాయి.

**అంచనాలు ఎంతవరకు నెరవేరాయి?**

బడ్జెట్ అంచనాల అమలు తీరును పరిశీలిస్తే కొన్ని రంగాల్లో అద్భుతమైన ఫలితాలు, మరికొన్ని రంగాల్లో సవాళ్లు కనిపిస్తున్నాయి:

**ఆర్థిక స్థిరత్వం:** 2021లో ఆర్థిక మంత్రి ప్రకటించిన ద్రవ్య క్రమబద్ధీకరణ మార్గం విజయవంతంగా సాగుతోంది. 2021లో 9.2% గా ఉన్న ద్రవ్య లోటును 2025-26 నాటికి 4.4% కి తగ్గించాలనే లక్ష్యాన్ని ప్రభుత్వం దాదాపు చేరుకుంది.

మౌలిక సదుపాయాలు: జాతీయ రహదారులు, రైల్వేలు మరియు విమానయాన రంగాల్లో అంచనాల కంటే వేగంగా పనులు జరిగాయి. వందే భారత్ రైళ్లు మరియు ఉడాన్ పథకం ద్వారా ప్రాంతీయ అనుసంధానత పెరగడం దీనికి నిదర్శనం.

**పన్ను వసూళ్ల జోరు:** జీఎస్టీ మరియు ఆదాయపు పన్ను వసూళ్లు బడ్జెట్ అంచనాలను మించి నమోదు కావడం ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి సంకేతం. సవాళ్లు: ప్రభుత్వ రంగ సంస్థల వాటాల విక్రయం ద్వారా ఆశించిన నిధుల సేకరణలో ప్రభుత్వం కొంత వెనుకబడింది. అలాగే, ద్రవ్యోల్బణం మరియు అంతర్జాతీయ ముడి చమురు ధరల హెచ్చుతగ్గులు బడ్జెట్ అంచనాలపై ఒత్తిడి తెచ్చాయి.

**నేర్చుకున్న పాఠాలు: సబ్సిడీల నుండి సృష్టి వరకు** గత ఐదేళ్లలో ప్రభుత్వం తన ఆర్థిక వ్యూహాన్ని సమూలంగా మార్చుకుంది. కేవలం తక్షణ ఉపశమనం కోసం ఇచ్చే సబ్సిడీల కంటే, దేశ భవిష్యత్తు కోసం ఆస్తులను సృష్టించడం మిన్న అని గ్రహించింది.

**పెట్టుబడి గుణకం :** ఒక రూపాయిని సబ్సిడీగా ఇస్తే అది వినియోగంతో ఆగిపోతుంది, కానీ అదే రూపాయిని ఒక రహదారి లేదా వంతెన నిర్మాణానికి ఖర్చు చేస్తే, అది రవాణా, ఉపాధి మరియు వాణిజ్యం వంటి పలు రూపాల్లో ఆర్థిక వ్యవస్థకు రెట్టింపు ప్రయోజనాన్ని ఇస్తుందని రుజువైంది.

**డిజిటల్ విప్లవం:** సంక్షేమ పథకాల్లో మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి నగదు బదిలీ చేయడం ద్వారా ప్రభుత్వ ఖజానాకు వేల కోట్లు ఆదా అయ్యాయి. ఇది పారదర్శకతను పెంచడమే కాకుండా, నిజమైన పేదలకు సహాయం అందేలా చేసింది.

**భవిష్యత్తు సవాళ్లు:** 2026 బడ్జెట్ రూపకల్పనలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ముందు ప్రధానంగా మూడు పెద్ద సవాళ్లు ఉన్నాయి:

పెరుగుతున్న వడ్డీ చెల్లింపుల భారం: ప్రభుత్వం చేసే మొత్తం వ్యయంలో సుమారు 20% నుండి 25% వరకు కేవలం గతంలో చేసిన అప్పులకు వడ్డీలు చెల్లించడానికే సరిపోతోంది. ఈ భారాన్ని తగ్గించుకుంటూనే, కొత్త అభివృద్ధి పనులకు నిధులు కేటాయించడం ఒక పెద్ద సవాలు.

**సామాజిక రంగాలపై పెట్టుబడి:** మౌలిక సదుపాయాలపై (రోడ్లు, రైల్వేలు) దృష్టి పెట్టిన ప్రభుత్వం, ఇప్పుడు మానవ వనరుల అభివృద్ధిపై (విద్య, ఆరోగ్యం) మరింత ఖర్చు చేయాల్సిన అవసరం ఉంది. దేశంలోని యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వడం మరియు గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సౌకర్యాలను మెరుగుపరచడం 2047 లక్ష్యానికి అత్యంత కీలకం.

ద్రవ్యోల్బణం మరియు అంతర్జాతీయ ఒత్తిళ్లు: ప్రపంచవ్యాప్తంగా చమురు ధరల హెచ్చుతగ్గులు మరియు భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు ఎప్పుడూ ఒక భయంకరమైన సవాలుగా మిగిలే ఉన్నాయి. ఇవి దేశీయంగా వస్తువుల ధరలు పెరగడానికి కారణమవుతాయి, తద్వారా సామాన్యుడి బడ్జెట్ తలకిందులవుతుంది.

**వికసిత్ భారత్ వైపు అడుగులు** : కంద్ర బడ్జెట్ 2026-27 కేవలం ఒక వార్షిక లెక్కల పత్రం మాత్రమే కాదు, ఇది 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి ఒక బలమైన పునాది. పన్ను చెల్లింపుదారుల ఆశలను, పేదల సంక్షేమాన్ని మరియు పరిశ్రమల అవసరాలను సమతుల్యం చేస్తూ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ బడ్జెట్‌ను రూపొందిస్తున్నారు. అం తర్జాతీయ ఆర్థిక ఒడిదుడుకుల మధ్య కూడా భారత్ 7.4 శాతం వృద్ధిని నమోదు చేయగలదన్న ఆశాభావం బడ్జెట్ రూపకల్పనలో స్పష్టంగా కనిపిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న అనిశ్చితి ఉన్నప్పటికీ, భారత ఆర్థిక వ్యవస్థ 7.4 శాతం వృద్ధి రేటును నమోదు చేస్తుందని అంచనాలు ఉన్నాయి. ద్రవ్యోల్బణాన్ని అదుపులో ఉంచుతూనే, తయారీ రంగాన్ని బలోపేతం చేయడం ద్వారా ఉపాధి అవకాశాలను మెరుగుపరచడమే ఈ బడ్జెట్ ప్రధాన లక్ష్యం.ఈ అనుభవాలన్నింటినీ దృష్టిలో ఉంచుకుని, 2026 బడ్జెట్ వృద్ధి - సంక్షేమం మధ్య సమతుల్యతను సాధించేలా రూపొందుతోంది. కేవలం అంకెలు కాకుండా, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, చిన్న తరహా పరిశ్రమలకు చేయూతనివ్వడం మరియు మధ్యతరగతి ప్రజలపై పన్ను భారం తగ్గించడం వంటి ప్రజాకర్షక మరియు ఆర్థిక క్రమశిక్షణతో కూడిన నిర్ణయాలు ఈ బడ్జెట్‌లో ఆశించవచ్చు.

# ఏపీ పర్యాటక రంగంలో కొత్త విప్లవం

- 'అతిథి దేవో భవ'కు సరికొత్త చిరునామా హోమ్ స్టేలు
- రాష్ట్ర పర్యాటక ముఖచిత్రాన్ని సమూలంగా మార్చేలా బెడ్ & బ్రేక్‌ఫాస్ట్ విధానం
- ఆతిథ్యాన్నే ఒక ఆదాయ వనరుగా మలుచుకునేలా ప్రణాళికలు
- దేవాలయాలు, సముద్ర తీరాలే కాదు.. కొండకోనల్లోనూ ఏర్పాట్లు
- ఆహ్లాదం రిసార్టులకే పరిమితం కాదు ప్రకృతి నడుమ ఆనందిస్తున్న పర్యాటకులు



పెంటమరాజు గోపాల్ రావు, పీఆర్ఓ
రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి

పర్యాటక రంగం అంటే కేవలం సందర్శనీయ స్థలాలు మాత్రమే కాదు, అది ఆ ప్రాంతపు ఆతిథ్యం, సంస్కృతి, స్థానిక జీవన విధానాల కలయిక. ఈ సూత్రాన్ని నిజం చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన హోమ్‌స్టే మరియు బెడ్ & బ్రేక్‌ఫాస్ట్ విధానం నేడు రాష్ట్ర పర్యాటక ముఖచిత్రాన్ని సమూలంగా మారుస్తోంది. ముఖ్యంగా గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లోని సామాన్య కుటుంబాలను పారిశ్రామికవేత్తలుగా మారుస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ నేతృత్వంలో పర్యాటక శాఖ తీసుకుంటున్న నిర్ణయాలు అభినందనీయం. ఆంధ్రప్రదేశ్ అంటే కేవలం దేవాలయాలు, సముద్ర తీరాలే కాదు.. అతిథి మర్యాదలకు పెట్టింది పేరు. ఈ ఆతిథ్యాన్నే ఒక ఆదాయ వనరుగా మలుచుకుంటూ, మంత్రి కందుల దుర్గేష్ నేతృత్వంలో రాష్ట్ర పర్యాటక శాఖ ప్రోత్సాహంతో అనేక్ల హోమ్‌స్టేలు విజయవంతంగా నడుస్తున్నాయి.

**అతిథి దేవో భవ: సంస్కృతికి పట్టాభిషేకం :** గతంలో పర్యాటకం అంటే విలాసవంతమైన హోటళ్లు, రిసార్టులకే పరిమితం అనే ఒక భావన ఉండేది. కానీ, నేటి పర్యాటకులు అథెంటిక్ (సహజమైన) అనుభూతిని కోరుకుంటున్నారు. ఈ మారుతున్న ధోరణిని అందిపుచ్చుకుంటూ, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారి దిశానిర్దేశంలో పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పనతో పాటు ఆంధ్రప్రదేశ్ పర్యాటక విధానం 2024-2029 రూపొందించబడింది. ఇందులో భాగంగా 10,000 హోమ్‌స్టేల ఏర్పాటు, 50,000 ఉపాధి అవకాశాల కల్పన వంటి లక్ష్యాలు అట్టడుగు వర్గాల ఆర్థిక పురోభివృద్ధికి బాటలు వేస్తున్నాయి.

**మండువా లోగిళ్లు - వారసత్వ పునరుద్ధరణ :** ఈ నూతన విధానంలో అత్యంత ఆకర్షణీయమైన అంశం మన పురాతన నిర్మాణ శైలి అయిన మండువా లోగిళ్ల పై ప్రత్యేక దృష్టి సారించడం. ప్రకృతికి చేరువగా - మూలాల్లోకి ప్రయాణం అనే నినాదంతో, చారిత్రక నేపథ్యం ఉన్న పాత ఇళ్లను పర్యాటక విడిదులుగా మార్చడం వల్ల అటు వారసత్వ సంపద రక్షింపబడటమే కాకుండా, పర్యాటకులకు మన పూర్వీకుల జీవనశైలిని పరిచయం చేసే అవకాశం లభిస్తోంది. కోనసీమ కొబ్బరి తోటల మధ్య విందు అయినా, గండికోట లోయల వద్ద సాహస బస అయినా నేడు హోమ్‌స్టేల వల్లే సాధ్యమవుతోంది.

**సాధికారతకు వేదిక :** హోమ్‌స్టేల ఏర్పాటుకు ప్రభుత్వం కేవలం అనుమతులు ఇవ్వడమే కాకుండా, రిజిస్ట్రేషన్ ప్రక్రియను సులభతరం చేస్తూ ప్రత్యేక పోర్టల్‌ను ప్రారంభించింది. అంతర్జాతీయ సంస్థలతో ఒప్పందాలు చేసుకోవడం ద్వారా ఒక చిన్న పల్లెటూరి ఇంటిని కూడా ప్రపంచ పర్యాటక మ్యాప్‌పై ఉంచగలిగారు. 20,000 కుటుంబాలకు శిక్షణ ఇవ్వడం ద్వారా సేవల నాణ్యతను పెంచి, పర్యాటక రంగాన్ని ఒక వ్యవస్థీకృత ఆర్థిక వనరుగా తీర్చిదిద్దుతున్నారు.

**ఆర్థిక విప్లవం :** విశాఖ మన్యంలోని గిరిజన యువతకు తమ సొంత ఇళ్లే ఆదాయ వనరులుగా మారడం, స్థానిక వంటకాలకు అంతర్జాతీయ గుర్తింపు లభించడం ఈ విధానం సాధించిన అతిపెద్ద విజయం. మంత్రి కందుల దుర్గేష్ గారు అన్నట్లుగా, స్థానిక ఆతిథ్యాన్ని ప్రపంచానికి పరిచయం చేస్తూనే, వేలాది కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ఈ హోమ్‌స్టే విప్లవం యొక్క అంతిమ విజయం. ప్రభుత్వ ప్రోత్సాహం, అధికారుల కృషి (అజయ్ జైన్, ఆమ్రపాలి కాటల బృందం) తోడైతే సామాన్య ప్రజలు కూడా అసాధారణ ఫలితాలు సాధించగలరని ఆంధ్రప్రదేశ్ నిరూపిస్తోంది. పర్యాటక రంగంలో వస్తున్న ఈ మార్పులు రాష్ట్ర ఖజానాకే కాకుండా, సామాన్యుడి జేబుకు కూడా బలాన్ని ఇస్తున్నాయి. ఆంధ్రుడి ఆతిథ్యం ఇప్పుడు ప్రపంచ పర్యాటకులకు సరికొత్త చిరునామాగా మారుతోంది.

# ప్లాస్టిక్ వాడకానికి చరమగీతం పాడాలి

ఇప్పుడు దేశవ్యాప్తంగా, ప్రపంచ వ్యాప్తంగా అందరి నోట ఒకటే మాట అదేమంటే ప్లాస్టిక్ వాడకానికి చరమ గీతం పాడాలి అని.ముఖ్యంగా పర్యావరణానికి హాని చేసే ప్లాస్టిక్ వ్యర్తాలను రీ సైక్లింగ్ చేయడం ద్వారా జపాన్ దేశం అత్యంత విజయవంతం కావడాన్ని మనదేశ వాసులు,కేంద్ర ప్రభుత్వం వారు తప్పనిసరిగా స్ఫూర్తిగా తీసుకోవాలి.ఎందుకంటే టోక్యో 2020 ఒలింపిక్స్ లో ఆ దేశానికే చెందిన ప్లాస్టిక్ వ్యర్థాలను రీ సైక్లింగ్ చేసి ఒలింపిక్ విజేతలకు పతకాలు తయారు చేసింది అంటే ఆ దేశ ప్రభుత్వం ప్లాస్టిక్ కు ముకుతాడు వేసేందుకు ఎంతటి పక్కా ప్లానింగ్ తో ముందుకు వెళ్లిందో మనం ఇట్టే ఊహించవచ్చు.అంతేకాదు ఒలింపిక్స్ లో పాల్గొనే అథ్లెట్ లకు పడుకునేందుకు కార్డ్ బోర్డ్ మంచాలను,వాటిపై పరుపులను సైతం రీసైక్లింగ్ ద్వారా తయారు చేసింది అంటే వారి గొప్ప ప్రయత్నానికి హ్యాట్సాఫ్ చెప్పి తీరాల్సిందే.ఎందుకంటే ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా ఏటా ఉత్పత్తి అవుతున్న ప్లాస్టిక్ లో కేవలం గరిష్టంగా పది శాతమే రీ సైక్లింగ్ అవుతుండగా మిగిలినది చెత్త కుప్పల్లో చేరుతున్నది అంటే అలా చేరిన చెత్త కుప్పల వల్ల వాతావరణం కలుషితం అయ్యి అవి గాలి,నీరు,ఆహారం రూపంలో చేరి అవి వివిధ వ్యాధులకు అలంబనగా మారి యావత్తు మానవాళిని కోలుకోలేని విధంగా కాటు వేస్తున్నది అనే మాట సత్య దూరం కాదు.అంతేకాదు మనం ప్లాస్టిక్ ను విపరీతంగా, విచ్చలవిడిగా వాడటం మూలాన ముంచుకొచ్చే భుతాపోన్నతి,వాతావరణ మార్పుల ముప్పును ఎదుర్కోవాల్సిందే అనేదానికి ప్రత్యక్ష ఉదాహరణ ఇటీవల తీవ్రమైన వరదలు పాకిస్తాన్ ను పలకరించడం,ఈ ఏడాది మొదట్లోను వందేళ్లలో కనివినీ ఎరుగని రీతిలో అమెరికా మంచులో కూరుకుపోయి ఆస్తి,ప్రాణ నష్టం భారీ ఎత్తున సంభవించింది అంటే ఈ అనారోగ్య పరిణామం మూలాననే అనే మాట అక్షర సత్యం.ఒక విధంగా చెప్పాలంటే రీ సైక్లింగ్ చేయడం అంటే అదేమీ పెద్ద పని ఏమి కాదు,అసాధారణ బ్రహ్మ విద్య అంతకన్నా కాదు. ఒక ప్లాస్టిక్ వస్తువు ద్వారా వచ్చే వ్యర్థాలను రీ సైక్లింగ్ చేసి వేరే వస్తువుగా మనం వాడుకోవడమే.ముఖ్యంగా మన దేశం విషయానికి వస్తే 250 రీ సైక్లింగ్ కేంద్రాలు అవసరం కాగా ప్రస్తుతం దేశంలో దాదాపు 16 ప్లాంట్లు మాత్రమే ఉండటం అవి హైదరాబాద్,అహ్మదాబాద్, సూరత్,థానే, ముంబై, ఢిల్లీ, చండీగడ్,ఇండోర్,విశాఖపట్నం, విజయవాడ తదితర నగరాల్లో మాత్రమే ఉండటం మన దేశానికి సంబంధించి ఒక తీవ్ర లోటు గానే చెప్పాలి.కాబట్టి దేశవ్యాప్తంగా మరికొన్ని పెద్ద,చిన్న నగరాలలో, మున్సిపాలిటీ లలో సైతం రీ సైక్లింగ్ ప్లాంటులు ఏర్పాటు చేస్తే ఈ ప్లాస్టిక్ ద్వారా ఉత్పన్నం అయ్యే వ్యర్తాల బెడద తొలగి యావత్ మానవాళి ఉన్నంతలో ఆరోగ్యకరమైన,సుఖప్రదమైన జీవితం గడిపేందుకు నూటికి నూరుపాళ్ళు అవకాశం ఉంటుంది. ఏదిఏమైన పట్టాపగ్గాలు లేకుండా తరుముకొస్తున్న ప్లాస్టిక్ భూతానికి సంకెళ్లు వేయాలంటే,దాని భరతం పట్టాలంటే మాత్రం ముందు మన కేంద్ర ప్రభుత్వం యొక్క ఆరోగ్య శాఖకు చెందిన అధికారులు యావత్ మన దేశ ప్రజానీకంలో ఈ ప్లాస్టిక్ మహమ్మారికి పూర్తి స్థాయిలో గుడ్ బై చెప్పేలా ఒక యుద్ధప్రాతిపదికన చైతన్యం తీసుకురావాలి. ఏమైనా ఎక్కడ పడితే అక్కడ ప్లాస్టిక్ వ్యర్థాలు వేయడం వల్ల ఎంతటి పెనుముప్పు పొంచి వుందో ముందుగా ప్రతి ఒక్క దేశప్రజానీకం వివేకంతో, పరిణతితో ఆలోచించి తదనుగుణంగా ప్రత్యేకంగా కేటాయించిన ఏదో ఓక స్థలంలో మాత్రమే ఆ వ్యర్థాలను ఉంచగలిగితే రీ సైక్లింగ్ చేయడానికి బాగా అవకాశం ఏర్పడి ఈ ప్లాస్టిక్ భూతానికి మన శరీరం వ్యాధిగ్రస్తం పాలు కాకుండా మనల్ని మనం కాపాడుకోవడానికి ఒక ఆయుధం లా ఈ రీసైక్లింగ్ వ్యవస్థ ఉపయోగపడుతుంది అనడంలో ఎలాంటి సందేహానికి తావులేదు.

రీ సైక్లింగ్ వ్యవస్థకు జై కొట్టాలి!ప్లాస్టిక్ భూతాన్ని నామ రూపాల్లేకుండా తరిమి కొట్టడం మన బాధ్యతగా ప్రతి ఒక్క దేశప్రజానీకం భావించి అందుకు ఎనలేని చిత్తశుద్ధి తో పాటుపడాలి

- బుగ్గన మధుసూదనరెడ్డి,(9000369660),

# బిజినెస్

## దేశీయ మార్కెట్లు లాభాల్లో ముగింపు

**భారత్-ఈయూ ట్రేడ్ డీల్ ప్రభావం**

దేశీయ షేర్ మార్కెట్లు మంగళవారం లాభాలతో ముగిశాయి. అంతర్జాతీయంగా సానుకూల సంకేతాలు కనిపించడంతో, నేటి ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 319 పాయింట్లు పెరుగుదలతో 81,857 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 126 పాయింట్ల లాభంతో 25,175 వద్ద ముగిసింది. ఈ మధ్య డాలరుతో రూపాయి మారకం విలువ 91.73 వద్ద ఉండగా, రూపాయి కొంతమేర కోలుకోవడం మార్కెట్‌కి ఉపకరించింది.

మార్కెట్ ప్రారంభం ఉదయం నష్టాలతో ప్రారంభమైంది. సెన్సెక్స్ 449 పాయింట్లు తగ్గగా, నిఫ్టీ 116 పాయింట్లు క్షీణించింది. అయితే భారత్-ఈయూ ట్రేడ్ డీల్ వార్తల కారణంగా షేర్లలో తిరిగి లాభాలు రాబడ్డాయి. ఆసియా మార్కెట్లు సైతం లాభాలతో ముగిశాయి. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు తగ్గడం, బ్రెంట్ క్రూడ్ 65.12 డాలర్ల వద్ద ఉండటం మార్కెట్ సెంటిమెంట్‌ను బలోపేతం చేసింది.

సెన్సెక్స్ 30 సూచీలో అదానీ పోర్ట్స్, యాక్సిస్ బ్యాంక్, టాటా స్టీల్, టెక్ మహీంద్రా, ఎన్‌టీపీసీ వంటి షేర్లు లాభపడ్డాయి. మరోవైపు ఎంఅండ్ఎం, కొటక్ మహీంద్రా, ఏషియన్ పెయింట్స్, ఎటర్నల్, మారుతీ సుజుకీ షేర్లు నష్టాల్లో ముగిశాయి.

మార్కెట్ నిపుణులు ఈ స్థిరమైన లాభాలను భారత్-ఈయూ మధ్య ట్రేడ్ డీల్‌తో అవగాహన పెరగడం మరియు విదేశీ పెట్టుబడిదారుల విశ్వాసం పెరగడం కారణంగా చూడవచ్చని అభిప్రాయపడుతున్నారు. ఫైనాన్షియల్, ఇన్ఫర్మేషన్ టెక్ మరియు ఇన్ఫ్రాస్ట్రక్చర్ రంగాల్లో పెద్ద కంపెనీలు ప్రత్యేకంగా లాభాలు సాధించాయి. డాలరుపై రూపాయి బలపడటం, అంతర్జాతీయ



మార్కెట్‌కి అనుగుణంగా న్యూస్‌లు వచ్చినపుడు పెట్టుబడిదారులు మార్కెట్లో మరింత సానుకూలంగా స్పందిస్తున్నారు. ముడి చమురు ధరల తగ్గుదల దేశీయ ఆర్థిక వ్యవస్థపై పాజిటివ్ ప్రభావం చూపిస్తున్నట్లు తెలుస్తోంది. రాబోయే వారాల్లో, కంపెనీలు ప్రస్తుత ఆర్థిక పరిస్థితులను అంచనా వేసి, కొత్త ఇన్వెస్ట్మెంట్లు, ప్రాజెక్ట్ విస్తరణలు చేపట్టే అవకాశం ఉంది. అంతర్జాతీయ మరియు దేశీయ పరిస్థితులు పాజిటివ్‌గా కొనసాగితే, మార్కెట్ లాభాలు మరింత పెరుగుతాయని నిపుణులు అంచనా వేస్తున్నారు.

## సాధారణ పొదుపు ఖాతా కనీస నిల్వ తగ్గింపు

బంగారు తంగ ణతంత్ర దినోత్సవం సందర్భంగా బంధన్ బ్యాంక్ అందరికీ సులభమైన బ్యాంకింగ్ అందించాలనే లక్ష్యంతో సాధారణ పొదుపు ఖాతాకు సంబంధించిన నెలసరి సగటు నిల్వను ₹5,000 నుండి ₹2,000కు తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ఈ మార్పు 1 ఫిబ్రవరి 2026 నుండి అమల్లోకి వస్తుంది మరియు ఖాతాకు ఉన్న అన్ని సౌకర్యాలు యథాతథంగా కొనసాగుతాయి. ఈ నిర్ణయంతో అర్ధపట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల వినియోగదారులకు ఆర్థిక భారం తగ్గి, సంపూర్ణ సేవలతో కూడిన పొదుపు ఖాతా ప్రయోజనాలు అందుబాటులోకి వస్తాయని బ్యాంక్ పేర్కొంది. సమానత్వం మరియు సాధికారత భావనలో భాగంగా ఈ చర్య ఆర్థిక సమావేశాన్ని బలోపేతం చేస్తుందని కార్యనిర్వాహక డైరెక్టర్ మరియు ప్రధాన వ్యాపార అధికారి రాజిందర్ కుమార్ బబ్బర్ తెలిపారు.

## ప్రపంచ క్రికెట్ కప్ ట్రోఫీ ప్రదర్శన ఉత్సవం




రాబోయే 2026 పురుషుల టీ-ఇరవై ప్రపంచ క్రికెట్ కప్‌ను పురస్కరించుకుని హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ మరియు అంతర్జాతీయ క్రికెట్ మండలి భాగస్వామ్యంతో ప్రత్యేక ట్రోఫీ ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంలో ప్రపంచ కప్ ట్రోఫీని ముంబయి, బెంగళూరు, గురుగ్రామ్ నగరాల్లో ప్రజలకు సమీపంగా ప్రదర్శించి, అభిమానులకు ప్రత్యక్షంగా చూసే అవకాశం కల్పించనున్నారు. క్రికెట్ నేపథ్యంతో రూపొందించిన అనుభూతి కేంద్రాలు, ఆటపాటలు, చిత్రీకరణ ప్రాంతాలు ద్వారా అభిమానులు తమ క్రికెట్ ప్రేమను వ్యక్తపరచవచ్చు. ఈ వేడుక క్రికెట్ అభిమానులలో ఉత్సాహాన్ని పెంచి, క్రీడ పట్ల ఉన్న ఐక్యతా భావాన్ని మరింత బలపరచనుంది. రాబోయే ఐసీసీ టోర్నమెంట్ చుట్టూ ఉత్సాహం పెరుగుతున్న నేపథ్యంలో, అభిమానులు, కుటుంబాలు మరియు క్రికెట్ ప్రియులు ఈ వేడుకలో భాగస్వాములు కావడానికి ఆహ్వానిస్తూ, ఈ ప్రదర్శనలు పరిమిత కాలం పాటు ప్రజల కోసం అందుబాటులో ఉంటాయి.

## భారత యూరప్ ఔషధ వాణిజ్య మైలురాయి ఒప్పందం



తాజాగా కుదిరిన భారత-యూరప్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం భారత ఔషధ రంగానికి కీలక మలుపుగా నిలుస్తుందని ఫార్మెక్సిల్ ఛైర్మన్ నమిత్ జోషి పేర్కొన్నారు. ఈ ఒప్పందంతో యూరప్ మార్కెట్లలో సుంకాలు దాదాపు లేని స్థాయికి చేరి, భారత తయారీ ఔషధాలు, క్రియాశీల ఔషధ పదార్థాలు మరియు విలువ ఆధారిత మందులకు బలమైన పోటీ సామర్థ్యం లభిస్తుందని ఆయన తెలిపారు. ముఖ్యంగా నాణ్యత ఉన్నప్పటికీ ఖర్చు మరియు ప్రవేశ అడ్డంకులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న చిన్న మధ్యతరహా ఔషధ సంస్థలకు ఇది పెద్ద అవకాశం అవుతుందని అన్నారు. దీర్ఘకాలికంగా స్థిరమైన వాణిజ్యం, సరఫరా భద్రత, వినియోగదారులకు అందుబాటు ధరలు మెరుగుపడటంతో పాటు, మేధోసంపత్తి హక్కుల విషయంలో సమతుల్య దృష్టికోణం కొనసాగడం వల్ల భారత సాధారణ మందుల బలం కాపాడబడుతుందని చెప్పారు. సుంకాలకే పరిమితం కాకుండా నియంత్రణ పారదర్శకత, కస్టమ్స్ సౌలభ్యం వంటి అంశాలు వ్యాపార నిర్వహణను సులభతరం చేస్తాయని పేర్కొంటూ, ఈ చారిత్రక ఒప్పందాన్ని సాధించిన భారత ప్రభుత్వం, వాణిజ్య పరిశ్రమ మంత్రిత్వ శాఖ మరియు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## హార్టికనెక్ట్ వ్యవసాయ ప్రదర్శన బెంగళూరులో విస్తరణ



అక్టోబర్ 1 నుంచి 3 వరకు బెంగళూరులోని అంతర్జాతీయ ప్రదర్శన కేంద్రంలో హార్టికనెక్ట్ ఇండియా ఎక్స్‌పో నిర్వహించబడనుండగా, ఈసారి ఇది ఉద్యానవన సాగుతో పాటు విస్తృత వ్యవసాయ రంగాన్ని కూడా సమగ్రంగా కలుపుకుంటోంది. మెస్సె మ్యూనిచ్ ఇండియా భాగస్వామ్యంతో జరుగుతున్న ఈ ప్రదర్శనలో రక్షిత సాగు విధానాలు, ఖచ్చిత నీటిపారుదల, వాతావరణ అనుకూల సాగు ఉపకరణాలు, కోత అనంతర నిర్వహణ వంటి రంగాలకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. ప్రత్యక్ష సాంకేతిక ప్రదర్శనలు, వ్యాపార సమావేశాల కోసం ప్రత్యేక అనువర్తనం, అంతర్జాతీయ సంస్థల భాగస్వామ్యం, రైతు సమూహాలు మరియు ఎగుమతిదారుల పాల్గొనడం వంటి అంశాలతో ఈ వేదిక సాగు ఆదాయం, వనరుల సమర్థ వినియోగం మరియు మార్కెట్ అనుసంధానాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే వ్యవసాయ రంగంలోని విస్తృత సవాళ్లపై చర్చించేందుకు అగ్రికాన్ ఇండియా అనే కొత్త వేదికను కూడా ఇదే ప్రాంగణంలో నిర్వహించనున్నారు.

## బడ్జెట్ ఆశలు సాంకేతిక ఆవిష్కరణ వృద్ధి దిశగా



భారత బడ్జెట్ ద్వారా స్థిరమైన మరియు ఆవిష్కరణలకు అనుకూలమైన పన్ను విధానం అమలులోకి రావాలని సీడీకే గ్లోబల్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ కుమార్ జైన్ ఆకాంక్ష వ్యక్తం చేశారు. కృత్రిమ మేధస్సు, మేఘ ఆధారిత మౌలిక సదుపాయాలు, దత్తాంశ కేంద్రాలకు బలమైన మద్దతుతో పాటు పరిశోధనాభివృద్ధి ప్రోత్సాహకాలపై స్పష్టత అవసరమని ఆయన పేర్కొన్నారు. రెండవ స్థాయి నగరాల్లో ప్రతిభను విస్తరించడం, మేధోసంపత్తి సృష్టికి ప్రోత్సాహం, ఎగుమతులపై అనుకూల విధానాలు భారతదేశాన్ని ప్రపంచ సాంకేతిక కేంద్రంగా మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు. పన్నుల సరళీకరణ, అనుసరణకు సాంకేతిక వినియోగం, వివాదాల త్వరిత పరిష్కారం వంటి చర్యలు వ్యాపార వాతావరణాన్ని మెరుగుపరుస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ చర్యల ద్వారా నాణ్యమైన ఉద్యోగాలు, నైపుణ్యాభివృద్ధి పెరిగి, భారతదేశం ప్రపంచ ఆవిష్కరణలకు కేంద్రంగా ఎదుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఉజ్జీవన్ డిజిటల్ బ్యాంకింగ్ కొత్త దశ

ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ తన రిటైల్ వినియోగదారుల కోసం ఉజ్జీవన్ ఈజీ అనే నవీకరించిన మొబైల్ మరియు అంతర్జాల బ్యాంకింగ్ వేదికను ప్రారంభించింది. ఈ వేదికలో రెండు వందలకు పైగా సౌకర్యాలు అందుబాటులో ఉండగా, పొదుపు ఖాతాలు, చెల్లింపులు, రుణాలు, పెట్టుబడులు వంటి సేవలు ఒకే చోట సులభంగా పొందేలా రూపొందించారు. భద్రత, వేగం మరియు వినియోగదారుల సౌలభ్యంపై ప్రత్యేక దృష్టితో రూపొందిన ఈ వ్యవస్థ వివిధ వయస్సుల వారు, భిన్న ప్రాంతాల ప్రజలు సులభంగా వినియోగించుకునేలా ఉంది. మోసాలు మరియు సైబర్ ప్రమాదాల నుంచి రక్షణ కోసం ఆధునిక భద్రతా సాంకేతికతను సమీకరించారు. ఈ కొత్త వేదికతో డిజిటల్ మార్గాల ద్వారా లావాదేవీలు మరింత సులభమై, ఆర్థిక సమావేశం మరియు వినియోగదారుల విశ్వాసం మరింత బలపడుతుందని బ్యాంక్ తెలిపింది.

## కియా సురక్షిత డ్రైవ్ కార్యక్రమం ప్రారంభం



కియా ఇండియా కొత్త సెల్టోస్ వాహనంతో తన ప్రసిద్ధ కియా ఇన్స్పైరింగ్ డ్రైవ్ కార్యక్రమంను తిరిగి ప్రారంభించింది. ఈ కార్యక్రమం రోడ్డు సురక్షతను పెంపొందించడం, బాధ్యతాయుత డ్రైవింగ్ ప్రవర్తనను ప్రోత్సహించడం మరియు వినియోగదారులతో మరింత మక్కువ కలిగించడంలో దోహదపడుతుంది. కియా కనెక్ట్ యాప్ ద్వారా వినియోగదారులు ఈ సౌలభ్యాన్ని పొందవచ్చు.

ఈ కార్యక్రమంలో డ్రైవింగ్ ప్రవర్తనను విశ్లేషించి, వినియోగదారులకు వాస్తవమైన డ్రైవింగ్ అలవాట్లపై సూచనలు అందిస్తారు. కె.ఐ.డి స్కోరు వేగంగా ఎక్సిలరేట్ చేయడం, గట్టి బ్రేక్‌లు, హఠాత్ ప్రారంభాలు వంటి కీలక అంశాలను తీసుకొని మూడు నెలల సగటు ఆధారంగా లెక్కించబడుతుంది. ఇది ఒకే సందర్భంలో వచ్చిన మార్పులను కాకుండా, నిరంతర మరియు నిజమైన డ్రైవింగ్ ప్రవర్తనను ప్రతిబింబిస్తుంది.

కార్యక్రమం వినియోగదారుల ప్రగతి ట్రాకింగ్, గుర్తింపు మరియు సమాజ ఆధారిత లీడర్‌బోర్డ్స్ ద్వారా పరస్పర సహకారాన్ని ప్రోత్సహిస్తుంది. వినియోగదారులు తమ స్కోర్లు మరియు ఇతరులతో పోల్చి, సురక్షిత డ్రైవింగ్ సాధనలో ప్రోత్సాహం పొందవచ్చు. ఈ విధంగా, సురక్షిత ప్రయాణం ఒక ఇంటరాక్టివ్ మరియు రివార్డింగ్ అనుభవంగా మారుతుంది. కియా ఈ కార్యక్రమం ద్వారా వాస్తవ డ్రైవింగ్ డేటా ఆధారంగా స్పష్టమైన మరియు నిశ్శేషమైన స్కోర్లుని అందిస్తుంది. స్మార్ట్ మరియు బాధ్యతాయుత డ్రైవింగ్‌ను ప్రోత్సహించడం ద్వారా, వినియోగదారులు తమ డ్రైవింగ్ అలవాట్ల ప్రభావాన్ని మరింత అర్థం చేసుకోవచ్చు.

కియా ఇన్స్పైరింగ్ డ్రైవ్ కార్యక్రమం వినియోగదారుల నమ్మకాన్ని పెంపొందించి, సురక్షిత మరియు బాధ్యతాయుత డ్రైవింగ్ అనుభవాన్ని అందిస్తుంది. ఇది వినియోగదారుల కోసం కంప్యూటర్ ఆధారిత పరిష్కారాన్ని అందిస్తూ, ట్రాక్ చేయడం, విశ్లేషించడం మరియు మెరుగుదల సాధించడం సులభం చేస్తుంది. సమాజ-ఆధారిత విధానం ద్వారా కియా రోడ్డు సురక్షతను క్రమబద్ధంగా ప్రోత్సహిస్తోంది. వినియోగదారులు సమూహంలో ప్రదర్శనను పోల్చి, మరింత జాగ్రత్తగా డ్రైవ్ చేయడానికి ప్రేరణ పొందవచ్చు. ప్రెస్ మరియు డిజిటల్ ప్రచారాల ద్వారా ఈ కార్యక్రమం వినియోగదారులలో జాగ్రత్త మరియు ఆరంభ కవర్ను పెంచుతుంది. కియా కనెక్ట్ యాప్‌లో ఈ సౌలభ్యాన్ని అన్వేషించడం ద్వారా, ప్రతి వినియోగదారు ప్రతిరోజూ సురక్షిత, తెలివైన డ్రైవింగ్ సాధనలో భాగమవుతారు.

## వెస్ట్రన్ యూనియన్ హెచ్‌సిఎల్‌టెక్ హైదరాబాద్ గ్లోబల్ కేంద్రం ప్రారంభం




హైదరాబాద్‌లో వెస్ట్రన్ యూనియన్ హెచ్‌సిఎల్‌టెక్ తో భాగస్వామ్యంగా గ్లోబల్ కెపబిలిటీ సెంటర్ ను ప్రారంభించింది. ఈ ఆధునిక కేంద్రం కృత్రిమ మేధ మరియు వేదిక ఆధారిత ఆపరేటింగ్ మోడల్ ద్వారా కంపెనీ మార్పును వేగవంతం చేయడానికి రూపొందించబడింది. ఇది రెండు సంస్థల వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తుంది. కేంద్రాన్ని వెస్ట్రన్ యూనియన్ అధ్యక్షుడు మరియు సీఈఓ డెవిన్ మెక్ గ్రానాహన్ మరియు హెచ్‌సిఎల్‌టెక్ సీఈఓ & ఎండి సి. విజయకుమార్ ప్రారంభించారు. ఈ కేంద్రం పూణె టెక్ సెంటర్ తో కలిసి ప్రపంచ స్థాయి సాంకేతిక, ఇంజనీరింగ్ మరియు ఆపరేషన్ హబ్గా పనిచేస్తుంది.

జిసిసి కేంద్రం అంతర్జాతీయ చెల్లింపుల నిర్మాణాన్ని, డిజిటల్ వినియోగదారు అనుభవాలను మరియు ప్రపంచ స్థాయి సామర్థ్యాలను అభివృద్ధి చేస్తుంది. హెచ్‌సిఎల్‌టెక్ యొక్క ఏఐ పరిష్కారాలు, ముఖ్యంగా ఏఐ ఫోర్స్?, కేంద్రంలో వినియోగించబడతాయి. వెస్ట్రన్ యూనియన్ మరియు హెచ్‌సిఎల్‌టెక్ నాయకులు తెలిపారు, ఈ కేంద్రం చెల్లింపులు మించి వినియోగదారులకు సురక్షిత, సౌకర్యవంతమైన అనుభవాలను అందించడానికి మరియు వ్యాపార, సాంకేతిక మార్పును వేగవంతం చేయడానికి కీలకంగా ఉందని.

ఈ కేంద్రం డిజిటల్-ప్రధాన వ్యాపార మోడల్, వినియోగదారుల సేవలను విస్తరించడం మరియు నెక్స్ట్-జెనరేషన్ చెల్లింపు వేదికలను ఆధునీకరించడం లక్ష్యంగా పనిచేస్తుంది. హెచ్‌సిఎల్‌టెక్ యొక్క కృత్రిమ మేధ, క్లౌడ్ మరియు డిజిటల్ సామర్థ్యాలు ఈ కేంద్రం ద్వారా ప్రపంచ స్థాయి సేవలను అందించడంలో కీలకపాత్ర పోషిస్తాయి. ఈ మైలురాయి భారతదేశంలో వెస్ట్రన్ యూనియన్ వ్యాపార విస్తరణను, వినియోగదారుల నమ్మకాన్ని మరియు ఇన్నొవేషన్ ను మరింత బలోపేతం చేస్తుంది.

## చేతక్ సి25 సిద్ధి వినాయక్ బజాజ్ లో ప్రారంభం



హైదరాబాద్‌లో సిద్ధి వినాయక్ బజాజ్ సంస్థ బేగంపేట షోరూమ్‌లో కొత్త చేతక్ సి25 స్కూటర్‌ను అధికారికంగా ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో పోలీస్ ఇన్స్పెక్టర్ శ్రీ పి. సాయిదులు గారు, సేల్స్ మేనేజర్ శ్రీ ప్రవీణ్ పరేడెసి, సర్వీస్ మేనేజర్ శ్రీ ఎన్. రఘువంశిధర్ రెడ్డి, మరియు సిద్ధి వినాయక్ గ్రూప్ చైర్మన్ శ్రీ కె.వి. బాబుల్ రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ ప్రారంభోత్సవం ద్వారా సంస్థ, ఎలక్ట్రిక్ వాహనాల్లో నూతన ప్రమాణాలను స్థాపించడానికి తన సంకల్పాన్ని వ్యక్తపరచింది.

చేతక్ సి25 మోడల్ ప్రత్యేకతలు అనేకం కలిగివున్నాయి. దీనిలో బలమైన లోహ శరీరం, దీర్ఘకాలిక ఐడిసి 113 కిలోమీటర్ల రేంజ్, రంగు టిఎఫ్‌టి కన్సోల్, అలాయ్ వీల్స్, బ్లూటూత్ కనెక్టివిటీ, రివర్స్ మోడ్ వంటి ఆధునిక సౌకర్యాలు ఉన్నాయి. అలాగే టెక్ ప్యాక్ ఆప్షనల్ అప్‌గ్రేడ్ ద్వారా రియల్-టైమ్ గణాంకాలు, నోటిఫికేషన్ అలర్ట్లు, మ్యాజిక్ కంట్రోల్ వంటి ఫీచర్లను పొందవచ్చు.

సిద్ధి వినాయక్ బజాజ్ చైర్మన్ శ్రీ కె.వి. బాబుల్ రెడ్డి, "మనం చేతక్ సి25ను మా వినియోగదారులకు అందిస్తున్నందుకు చాలా ఆనందంగా ఉంది. ఇది మన ప్రతిజ్ఞ, అధిక నాణ్యత మరియు ఆధునికతను వినియోగదారులకు అందించడం," అని అన్నారు. ఈ కొత్త మోడల్ ద్వారా నగరాల్లో ఎలక్ట్రిక్ స్కూటర్ల వినియోగాన్ని ప్రోత్సహించడమే కాక, పర్యావరణ అనుకూల పరిష్కారాలను అందించడం లక్ష్యం.

చేతక్ సి25 ఇప్పటికే బేగంపేట, కచిగూడ, కూకట్‌పల్లి, ఎల్‌బీ నగర్, సాయినిపురి, నాగారం, సిద్దిపెట్ మరియు మెదక్ వంటి షోరూమ్‌లలో బుకింగ్‌కి అందుబాటులో ఉంది. వినియోగదారులు షోరూమ్‌కి వెళ్లి పరీక్షా ప్రయాణాలు చేయవచ్చు, వివరాలు తెలుసుకోవచ్చు, మరియు బుకింగ్ చేసుకోవచ్చు. ఈ కొత్త ప్రారంభం ద్వారా సిద్ధి వినాయక్ బజాజ్ సంస్థ హైదరాబాద్‌లో వినియోగదారులకు నూతన అనుభవాన్ని అందించడానికి మైలురాయిని సాధించింది.

## గ్రీన్ ఫార్చ్యూన్ పేరు మార్చి ఇండిఫ్రేమ్ గా



హైదరాబాద్‌లో గ్రీన్ ఫార్చ్యూన్ విండోస్ & డోర్స్ సంస్థ తన పేరును ఇండిఫ్రేమ్ గా మార్చి, భారతదేశంలో విశ్వసనీయమైన విండోస్ మరియు డోర్స్ బ్రాండ్ గా ఎదగాలని ప్రకటించింది. ఈ మార్పు భారతదేశంలో విభిన్నమైన, అసంఘటిత విండోస్ మరియు డోర్స్ మార్కెట్ ను ఒక సమర్థవంతమైన, నమ్మకమైన, ప్రమాణాలతో కూడిన వ్యాపారముగా మార్చే లక్ష్యంతో జరిగింది. ఇండిఫ్రేమ్ కేవలం ఉత్పత్తుల పంపిణీ మాత్రమే కాకుండా, డిజైన్, ఉత్పత్తి, ఇన్‌స్టలేషన్, సేవల పరంగా పునరావృత ప్రమాణాలను రూపొందించడం ద్వారా వినియోగదారులకు స్థిరత్వం, నమ్మకాన్ని అందించడానికి ప్రయత్నిస్తోంది.

గ్రీన్ ఫార్చ్యూన్ గతంలో వినియోగదారులు, డెవలపర్లు, సంస్థలు, ఫాబ్రికేటర్ భాగస్వాములు వంటి విభిన్న వర్గాలలో మంచి ప్రతిష్ట పొందింది. కానీ, ఉత్పత్తుల కొనుగోలు చేయడానికి రియల్-ఎండ్ వినియోగదారుల అవసరాలు వేర్వేరుగా ఉంటాయి. అందువల్ల, ఇండిఫ్రేమ్ ను ప్రత్యేక వినియోగదారుల బ్రాండ్ గా ప్రారంభించి, పూర్తి అనుభవాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. సంస్థకు గ్లోబల్ మరియు భారతీయ పెట్టుబడిదారుల నుండి ఐదు మిలియన్ 55 లక్షల డాలర్ల నిధులు లభించి, ఇది విస్తృత స్థాయిలో ప్రాజెక్టులలో పెట్టుబడి పెట్టడానికి సాకారం కల్పించింది.

ఇండిఫ్రేమ్ ఒక సమగ్ర, నిలకడైన, విండోస్ మరియు డోర్స్ పరిష్కారాలను అందించే సంస్థగా రూపొందించబడింది. ఇది ఉత్పత్తుల నుండి ఇన్‌స్టలేషన్ వరకు మొత్తం విలువ శ్రేణిని పునరుద్ధరించి, నాణ్యత, సమయపాలన మరియు వృత్తిపరమైన సేవలలో స్థిరత్వాన్ని కల్పిస్తుంది. భారతీయ వాతావరణం మరియు వినియోగాన్ని పరిగణనలోకి తీసుకుని ప్రతి ఉత్పత్తి రూపకల్పన చేయబడింది. వినియోగదారులు డెమో యూనిట్లు మరియు అనుభవ కేంద్రాల ద్వారా నిజమైన పనితీరు ను పరిశీలించి నిర్ణయం తీసుకోవచ్చు.

ప్రస్తుతం యుపివిసి విండోస్ మరియు డోర్స్ పై ప్రధానంగా దృష్టి పెట్టిన ఇండిఫ్రేమ్, భవిష్యత్తులో అల్యూమినియం, లాకడి, ఇస్పీకు మరియు కాంపోజిట్ వ్యవస్థలలో విస్తరించడానికి ప్రణాళికలు రూపొందిస్తోంది. అనుభవ కేంద్రాలు, ప్రత్యేక డిజిటల్ సాధనాలు మరియు సేవ-ఆధారిత మోడల్ ద్వారా, ఇండిఫ్రేమ్ విండోస్ మరియు డోర్స్ ను ఒక ఆత్మవిశ్వాసం, తెలుసుకున్న, ఆకాంక్షలతో కూడిన సమర్థవంతమైన వినియోగదారుల అనుభవంగా మార్చాలని లక్ష్యం పెట్టుకుంది. దీర్ఘకాలంలో, భారతదేశంలో అత్యంత విశ్వసనీయ బ్రాండ్ గా ఎదగడం ఇండిఫ్రేమ్ యొక్క ప్రధాన దిశ.

## అడ్వాంటా ఎంటర్‌ప్రైజెస్ ఐపీవో సెబీకు సమర్పణ




అడ్వాంటా ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్, యూపీఎల్ అనుబంధ సంస్థ, తమ ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ కోసం ముసాయిదా ప్రాస్పెక్టస్ ను సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా కు సమర్పించింది. ఈ ఐపీవో ద్వారా కంపెనీ నిధులను సమీకరించడానికి ముందుంది. ప్రతిపాదిత ఐపీవో పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ రూపంలో ఉంటుంది. ఒక్కొక్కటి రూ. 1 ముఖ విలువ కలిగిన 3,61,05,578 షేర్లను విక్రయించనున్నారు, ఇందులో ప్రమోటర్ షేర్‌హోల్డర్ యూపీఎల్ లిమిటెడ్ 2,81,07,578 షేర్లను, ఇతర ఇన్వెస్టర్ షేర్‌హోల్డర్స్ మెల్విడ్ హోల్డింగ్స్ 2 మరియు కియా ఈబిటి పథకం 2 ద్వారా మిగతా షేర్లను విక్రయిస్తారు.

అడ్వాంటా ఎంటర్‌ప్రైజెస్ అధునాతన హైబ్రిడ్ సీడ్స్, పోస్ట్-హార్వెస్ట్ పరిష్కారాల పరంగా అంతర్జాతీయ వ్యవసాయ పరిష్కారాలను అందిస్తోంది. కంపెనీ విత్తనాలను ప్రాంతీయ పరిస్థితులకు అనుగుణంగా అభివృద్ధి చేసి, పౌష్టికత, సుస్థిరత మరియు రైతులకు మెరుగైన దిగుబడులు మరియు లాభదాయకతను అందిస్తుంది. కంపెనీ 2025 సెప్టెంబర్ 30 నాటికి 21 స్వీయ బ్రీడింగ్ పంటలు, భాగస్వాముల ద్వారా 19 పంటలతో కూడిన 900 పైగా హైబ్రిడ్ విత్తనాలను పోర్ట్‌ఫోలియోలో ఉంచింది.

ఈ విత్తనాలు 74 దేశాల్లో విక్రయించబడుతున్నాయి. ఖీడా నివేదిక ప్రకారం, అడ్వాంటా 2025 ఆర్థిక సంవత్సరంలో అంతర్జాతీయంగా 10వ అతి పెద్ద సీడ్స్ సంస్థగా నిలిచింది. కంపెనీ స్థిరమైన నాణ్యత, వినియోగదారుల కోసం ప్రత్యేక పరిష్కారాలను అందించడం ద్వారా విస్తృత గుర్తింపును పొందింది. ఈ ఐపీవో ద్వారా అడ్వాంటా అంతర్జాతీయ మరియు దేశీయ మార్కెట్లలో తమ స్థానం మరింత బలోపేతం చేయనుంది.

ఈ ఐపీవోకి జేఎం ఫైనాన్షియల్ లిమిటెడ్, యాక్సిస్ క్యాపిటల్, సిటీగ్రూప్ గ్లోబల్ మార్కెట్స్, గోల్‌మన్ శాక్స్ మరియు మోర్గాన్ స్టాన్లీ వంటి ప్రముఖ సంస్థలు బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.

## భారత గ్లోబల్ గేమింగ్ స్టార్ అన్వేషణ ప్రారంభం



భారతదేశంలో పోటీ గేమింగ్‌కు కొత్త దిశ చూపుతూ గుడ్ గేమ్ అనే వాస్తవాధారిత వినోద కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి యువతలో ఆదరణ పొందిన నటి సమంతా రూత్ ప్రభు, క్రికెట్ ఆటగాడు రిషభ్ పంత్ మరియు ప్రముఖ గేమింగ్ సృష్టికర్త ఉజ్జ్వల్ చౌరాసియా గ్లోబల్ ప్రతినిధులుగా వ్యవహరిస్తున్నారు. ఒక కోటి రూపాయల భారీ బహుమతితో పాటు అంతర్జాతీయ స్థాయిలో భారత్‌ను ప్రతినిధ్యం వహించే అవకాశం ఈ విజేతకు లభించనుంది. గేమింగ్ నైపుణ్యాలతో పాటు సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, ఒత్తిడిలో ప్రదర్శన వంటి అంశాలను పరీక్షించే ఈ వేదిక ద్వారా భారత యువతకు ప్రపంచస్థాయిలో గుర్తింపు పొందే మార్గం ఏర్పడనుంది. పద్దెనిమిది సంవత్సరాలు పైబడిన గేమర్లు మరియు కళాకారులు పాల్గొనగల ఈ కార్యక్రమం, గేమింగ్‌ను ఒక వృత్తిగా మరియు ప్రజాదరణ పొందిన సంస్కృతిగా మరింత బలోపేతం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

## ప్రపంచ విద్య యువత రిటైల్ వైపు మలుపు




ప్రపంచ స్థాయి విద్యాభ్యాసం చేసిన యువత ఉద్యోగ జీవితానికి సిద్ధమవ్వడానికి రిటైల్ శిక్షణను ఎంచుకుంటున్న కొత్త ధోరణి భారత్‌లో కనిపిస్తోంది. తరగతి గదుల్లో లభించే సిద్ధాంత జ్ఞానంతో పోలిస్తే, వినియోగదారులతో ప్రత్యక్షంగా వ్యవహరించే అనుభవమే నిజమైన ఆత్మవిశ్వాసాన్ని, నిర్ణయ సామర్థ్యాన్ని పెంచుతుందని యువత గ్రహిస్తోంది. సామ్‌సంగ్ దోస్త్ విక్రయ శిక్షణ కార్యక్రమం ద్వారా వినియోగదారుల నిర్వహణ, ఉత్పత్తి అవగాహన, సంభాషణ నైపుణ్యాలు వంటి కీలక అంశాలు నేర్చుకుంటూ, దేశీయంగా మరియు అంతర్జాతీయంగా చదివిన యువత కూడా దుకాణ స్థాయి అనుభవాన్ని తమ వృత్తి పునాదిగా మలుచుకుంటున్నారు. ఈ విధమైన శిక్షణ కార్యక్రమాలు చదువును అనుభవంగా మార్చి, ఉద్యోగయోగ్యతను పెంచుతూ, రిటైల్ రంగంలో దీర్ఘకాలిక అవకాశాలకు దారి తీస్తున్నాయని నిపుణులు భావిస్తున్నారు.

## దక్షిణ భారత అతిపెద్ద గృహ పరిష్కార కేంద్రం




హైదరాబాద్ నగరంలో శంషాబాద్ ప్రాంతంలో దక్షిణ భారతంలోనే అతిపెద్ద గృహ పరిష్కార అనుభవ కేంద్రంగా ఏబీసీ స్పేసరీ ప్రారంభం కానుంది. జనవరి ఇరవై తొమ్మిదవ తేదీ రెండు వేల ఇరవై ఆరు సంవత్సరంలో ప్రారంభమయ్యే ఈ కేంద్రం విస్తృత విస్తీర్ణంలో ఏర్పాటై, గృహ నిర్మాణం మరియు అంతర్గత అలంకరణకు సంబంధించిన అన్ని అవసరాలను ఒకేచోట అందించాలనే లక్ష్యంతో రూపొందించబడింది. అంతర్జాతీయ అనుభవం కలిగిన పరిశ్రమల భాగస్వామ్యంతో ఏర్పడిన ఈ వేదికలో నేల పలకలు, స్నానాల గది ఉపకరణాలు, వంటగది మరియు అల్మారాలు, ఫర్నిచర్, వెలుతురు ఏర్పాట్లు, గృహ వినోద వ్యవస్థలు, తలుపులు, కిటికీలు వంటి ప్రీమియం ఉత్పత్తులు ప్రదర్శించనున్నారు. గృహ యజమానులు, శిల్పులు, అంతర్గత రూపకర్తలు మరియు నిర్మాణ సంస్థలకు నాణ్యమైన సమగ్ర పరిష్కారాలు అందిస్తూ, ఆధునిక జీవనశైలి మరియు రూపకల్పనలో హైదరాబాద్ స్థానాన్ని మరింత బలోపేతం చేయనుందని నిర్వాహకులు తెలిపారు.

## వివో ఎక్స్200టి: దినసరి ఫ్లాగ్‌షిప్ ఫోన్లా




వివో ఎక్స్200టి భారతంలో విడుదలైంది, ఇది అత్యధిక ఫోటోగ్రఫీ సామర్థ్యం, శక్తివంతమైన ప్రాసెసింగ్, మరియు దీర్ఘకాల సుదీర్ఘ బ్యాటరీతో కూడిన దినసరి ఫ్లాగ్‌షిప్ స్మార్ట్‌ఫోన్. 50ఎంపీ జైస్ సూపర్ టెలిఫోటో, 50ఎంపీ మెయిన్ మరియు 50ఎంపీ అతి విస్తృత కోణ కెమెరాలతో, వివో ఎక్స్200టి నగర దృశ్యాలు, నికరమైన వాస్తవిక ఫోటోలు, మరియు సృజనాత్మక చిత్రీకరణను సులభతరం చేస్తుంది. మీడియాటెక్ డైమెన్సిటీ 9400o చిప్‌సెట్, 6200 ఎంఏహెచ్ బ్యాటరీ, 90వా ఫ్లాష్‌చార్జ్ మరియు 40వా వైర్‌లెస్ చార్జ్ తో, ఇది పనితీరు, వినోదం మరియు ఉత్పాదకతలో ఉత్తమ అనుభవాన్ని అందిస్తుంది. ఒరిజిన్‌ఓఎస్ 6 సాఫ్ట్‌వేర్ అనుభవం, కొత్త ఆఫీస్ కిట్, ఫ్లిప్ కార్డులు, మరియు మూల ద్వీపం ఫీచర్లతో, ఇది వినియోగదారులకు సౌకర్యవంతమైన, స్మార్ట్ మరియు భద్రమైన ఉపయోగాన్ని అందిస్తుంది.

## ఆక్సిస్ బ్యాంక్ వృద్ధి మరియు లాభాలు




ఆక్సిస్ బ్యాంక్ 2026 ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసికంలో శక్తివంతమైన వృద్ధి మరియు లాభాలను ప్రకటించింది. డిపాజిట్లు మరియు క్రెడిట్స్ వరుసగా 15% మరియు 14% పెరుగుతున్నాయి. నికర వడ్డీ ఆదాయం మరియు ఫీజు ఆదాయం స్థిరంగా ఉండటంతో ప్రధాన కార్యకలాపాల లాభం క్యూఓక్యూ 9% పెరిగింది, ప్యాట్ 28% పెరుగుతోంది. మొత్తం నికర లోపాలు తగ్గి, గ్రాస్ మరియు నెట్ ఎన్‌పిఎలు మెరుగుపడ్డాయి. వెల్త్ మేనేజ్మెంట్ మరియు రిటైల్ ఫీజు ఆదాయం కూడా గణనీయంగా పెరిగాయి. బ్యాంక్ సామర్థ్యాన్ని బలోపేతం చేయడానికి మరియు వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా సాంకేతిక పరిష్కారాలను అందించడానికి వ్యూహాత్మకంగా చర్యలు చేపడుతోంది.

## అలెంబిక్ ఫార్మా యుఎస్ఎఫ్డిఎ ఆమోదం

అలెంబిక్ ఫార్మాస్యూటికల్స్ డిఫ్లుప్రెడ్నేట్ కన్ను ద్రావణానికి యుఎస్ ఆహార మరియు ఔషధ పరిపాలన నుండి తుది ఆమోదం పొందింది. ఈ మందు కంటి శస్త్రచికిత్సతో సంభంధిత జ్వర మరియు నొప్పిని తగ్గించడానికి, అలాగే అంతర్గత అగ్నిముఖ యూవైటిస్ చికిత్సకు సూచించబడింది. ఇది ఇప్పటికే మార్కెట్‌లో ఉన్న ఆర్ఎల్‌డి మందుకు సమానంగా పనిచేస్తుంది. అలెంబిక్‌కు ఇప్పటివరకు యుఎస్ఎఫ్డిఎ నుండి మొత్తం 233ఆండా ఆమోదాలు లభించాయి, ఇందులో 213 తుది ఆమోదాలు మరియు 20 తాత్కాలిక ఆమోదాలు ఉన్నాయి. ఒడిఫ్లుప్రెడ్నేట్ ఆప్తాల్మిక్ ఎమల్షన్ అనేది కంటి శస్త్రచికిత్సకు సంబంధించిన వాపు మరియు నొప్పి చికిత్స కోసం, అలాగే ఎండోజెనస్ యాంటీరియర్ యువెటిస్ చికిత్స కోసం సూచించబడుతుంది. వివరణాత్మక సూచనల కోసం లేబుల్‌ను చూడండి.

## రైల్మండ్ రియాల్టీ త్రైమాసిక ఫలితాలు

రైల్మండ్ రియాల్టీ లిమిటెడ్ డిసెంబర్ 2025 త్రైమాసికంలో ₹766 కోట్ల మొత్తం ఆదాయం సాధించింది, ఇది గత సంవత్సరానికి పోలిస్తే 56% పెరుగుదల. కొత్త ప్రాజెక్టుల ప్రారంభం మరియు మార్కెటింగ్ వ్యయాల కారణంగా ఇబిఐటిడిఎఇది ఆర్థిక సంవత్సరం 25 నాటి మిశ్రమం నుండి ఒక ముఖ్యమైన మార్పును సూచిస్తుంది, అప్పుడు థానే ప్రాజెక్టులు 78% మరియు జేడీఏలు 22%గా ఉండేవి. ఇది మా దీర్ఘకాలిక విస్తరణలో ఆస్తులపై తక్కువ ఆధారపడే నమూనా యొక్క పెరుగుతున్న ప్రాముఖ్యతను నొక్కి చెబుతోంది. ఇది ఆర్థిక సంవత్సరం 25 నాటి మిశ్రమం నుండి ఒక ముఖ్యమైన మార్పును సూచిస్తుంది, అప్పుడు థానే ప్రాజెక్టులు 78% మరియు జేడీఏలు 22%గా ఉండేవి. ఇది మా దీర్ఘకాలిక విస్తరణలో ఆస్తులపై తక్కువ ఆధారపడే నమూనా యొక్క పెరుగుతున్న ప్రాముఖ్యతను నొక్కి చెబుతోంది. నష్టాలు మరియు మార్జిన్లు తక్కువగా ఉన్నా, కంపెనీ ప్రాజెక్టుల పెరుగుదలతో లాభాలను పెంచడానికి సిద్ధంగా ఉంది. ప్రస్తుతం థానే భూభాగం మరియు జాయింట్ డెవలప్‌మెంట్ అగ్రహారాలతో ₹40,000 కోట్లకు పైగా భవిష్యత్తు ఆదాయ అవకాశాలను కలిగి ఉంది. జెడిఎ ప్రాజెక్టుల ద్వారా కంపెనీ అధిక విలువ గల ఉల్లాస ప్రాంతాల మార్కెట్‌లో దూసుకెళ్ళేలా ప్రణాళిక చేస్తోంది, మరియు నికర రుణం ₹230 కోట్లుగా ఉంది.




# భారత్- ఈయూల మదర్ ఆఫ్ ఆల్ డీల్స్



● ఇరుదేశాల నడుమ కుదిరిన ఒప్పందాలు ● ప్రపంచంలోనే అతిపెద్ద ఆయిల్ రిఫైనింగ్ హబ్గా భారత్ త్వరలో అవతరిస్తుందన్న ప్రధాని మోదీ ● ప్రపంచ జీడీపీలో 25 శాతం భారతావనికే సొంతం ● ప్రపంచ వాణిజ్యంలో మూడో వంతు వాటా మాదే

న్యూఢిల్లీ : భారత్–యూరోపియన్ యూనియన్ మధ్య చరిత్రాత్మక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం–ఖరారు కుదిరింది. ఇండియన్ ఎనర్జీ వీక్ వేదికగా ప్రధాని నరేంద్ర మోదీ ఈ విషయాన్ని ప్రకటించారు. ప్రపంచ జీడీపీ లో 25 శాతం, ప్రపంచ వాణిజ్యంలో మూడో వంతు వాటా కలిగిన ఈ ఒప్పందాన్ని"మదర్ ఆఫ్ ఆల్ డీల్స్"గా ప్రధాని అభివర్ణించారు. సోమవారం ఈ కీలక ఒప్పందంపై సంతకాలు జరిగాయని మోదీ వెల్లడించారు. ఈ ఒప్పందం వల్ల 140 కోట్ల మంది భారతీయులు, కోట్లాది మంది యూరోపియన్లకు అపారమైన అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. భారత్–ఈయూ ట్రేడ్ డీల్ ప్రపంచంలోని రెండు ప్రధాన ఆర్థిక వ్యవస్థల మధ్య భాగస్వామ్యానికి ఒక అద్భుతమైన ఉదాహరణ అని చెప్పారు. బ్రిటన్, యూరోపియన్ ఫ్రీ ట్రేడ్ అసోసియేషన్ ఈఎఫ్టీఏతో ఇప్పటికే ఉన్న ఒప్పందాలకు ఇది అదనపు బలాన్ని ఇస్తుందని చెప్పారు. ప్రపంచ సప్లై చెయిన్ మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. ఈ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ద్వారా అంతర్జాతీయ వ్యాపారవేత్తలకు, పెట్టుబడిదారులకు భారత్ పట్ల నమ్మకం మరింత పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ ఒప్పందం కేవలం తయారీ రంగాన్ని కాకుండా, సేవా రంగాన్ని కూడా భారీగా విస్తరిస్తుందని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. వస్త్రాలు, రత్నాలు, ఆభరణాలు, తోలు, పాదరక్షలు వంటి రంగాలతో సంబంధం ఉన్న వారిని ఈ సందర్భంగా ప్రధాని అభినందించారు. ఈ ఒప్పందం ఈ రంగాల్లోని వారికి ఉపయోగపడుతుందని వివరించారు.

"సోమవారమే అతి కీలకమైన భారత్– ఈయూ ఒప్పందం ఫైనల్ అయ్యింది. దీనిని ప్రపంచవ్యాప్తంగా మదర్ ఆఫ్ ఆల్ డీల్స్ అభివర్ణిస్తున్నారు. ఈ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం 140 కోట్ల భారతీయులకు, కోట్లాది యూరోపియన్ యూనియన్ దేశాలకు అనేక అవకాశాలను కల్పిస్తుంది. ఈ వాణిజ్య ఒప్పందం వల్ల భారత్లో తయారీకి మంచి జరుగుతుంది. దానితో పాటు సేవారంగంతో సంబంధం ఉన్న రంగాలు కూడా బాగా విస్తరిస్తాయి. ఈ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అంతర్జాతీయ వ్యాపారవేత్తలకు, పెట్టుబడిదారులకు భారత్ పట్ల నమ్మకాన్ని మరింత పెంచుతుంది. భారత్ ఈ రోజు అన్ని రంగాల్లో ప్రపంచ భాగస్వామ్యంపై దృష్టి సారిస్తోంది. ఎనర్జీ రంగం విషయానికి వస్తే ఆ రంగంలో మదుపుకు ఉన్న వివిధ చోట్ల పెట్టుబడులకు చాలా అవకాశాలు ఉన్నాయి. ఈ డీల్ ఇరువర్గాల మధ్య వాణిజ్యాన్ని పెంపొందించడమేగాకుండా ప్రజాస్వామ్యం, చట్టబద్ధపాలనపై మన నిబద్ధతను బలోపేతం చేస్తుంది. --నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి

**ప్రపంచంలోనే అతిపెద్ద ఆయిల్ రిఫైనింగ్ హబ్గా భారత్ :** భారత్ త్వరలోనే ప్రపంచంలోనే అతిపెద్ద ఆయిల్ రిఫైనింగ్ హబ్గా అవతరిస్తుందని అన్నారు. భారత సామర్థ్యం 260ఎంటీ నుంచి 300మీఎంటీ కి పెరుగుతుందని చెప్పారు. ఈ దశాబ్దం చివరి నాటికి చమురు, వాయు రంగాల్లో 100 బిలియన్ డాలర్ల పెట్టుబడులను లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రధాని మోదీ చెప్పారు. "మీరంతా ఇంధన భద్రత, సుస్థిర భవిష్యత్తు గురించి మాట్లాడేందుకు భారత్కు వచ్చారు. మా వద్ద భారీ రిఫైనింగ్ సామర్థ్యాలు ఉన్నాయి. ఈ విషయంలో మేం ప్రపంచంలోనే రెండో స్థానంలో ఉన్నాం. త్వరలో నంబర్వన్ స్థానానికి చేరుకుంటాం" అని ప్రధాని మోదీ అన్నారు. ఇక ఈ ఎనర్జీ వీక్లో భాగంగా ప్రపంచవ్యాప్తంగా దాదాపు 150 దేశాలకు చెందిన ప్రతినిధులు గోవాకు వచ్చారు.

**'ఐరోపా– భారత్ ఈ రోజు చరిత్ర సృష్టించాయి'** అంటు భారత్– ఈయూ ఒప్పందంపై యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్డెర్ లెయన్ స్పందించారు. "ఐరోపా– భారత్ ఈ రోజు చరిత్ర సృష్టించాయి. మదర్ ఆఫ్ ఆల్ డీల్స్ను ఈరోజు ముగించాము. సుమారు రెండు బిలియన్ల ప్రజల మధ్య స్వేచ్ఛా వాణిజ్యాన్ని ఏర్పాటు చేశాం. దీని వల్ల రెండు పక్షాలకు చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఇది కేవలం ప్రారంభం మాత్రమే. భవిష్యత్తులో మా వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకుంటాం." అని ఆమె ట్వీట్ చేశారు.

**ఈయూ నేతలతో ప్రధాని మోదీ చర్చలు :** మరోవైపు ఒప్పంద ప్రకటన అనంతరం దిల్లీలోని హైదరాబాద్ హౌస్లో ప్రధాని మోదీ, యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లెయన్ సమావేశమయ్యారు. వారు ఇండియా–ఈయూ శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్నారు. అంతకుముందు రాజ్ఘాట్లోని మహాత్మా గాంధీ స్మారకానికి నివాళులు అర్పించారు. అక్కడే ఉన్న పుస్తకంలో ఈయూ నేతలు సంతకాలు చేశారు.



## ట్రంప్ ఇమ్మిగ్రేషన్ విధానాలపై

# అమెరికాలో అసంతృప్తి




వాషింగ్టన్ : అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇమ్మిగ్రేషన్ విధానాలపై అమెరికన్లు అసంతృప్తితో ఉన్నారు. ఈ అంశంలో ట్రంప్ నిర్ణయాలకు ప్రజల మద్దతు భారీగా తగ్గింది. రాయిటర్స్–ఇప్సోస్ నిర్వహించిన పోల్లో ఈ విషయం వెల్లడైంది. వలసలపై ఆయన తీసుకుంటున్న కఠినచర్యలు చాలామంది వెల్లయిన ప్రజలు అభిప్రాయపడుతున్నారు.వలసదారుల్ని అదుపుచేసేందుకని అమెరికా లోని పలు ప్రాంతాల్లో ట్రంప్ యంత్రాంగం ఇమిగ్రేషన్ ఏజెంట్లను మోహరించింది. దీనికి నిరసనగా జరిగిన ఘర్షణల్లో ఆ ఏజెంట్ల చేతిలో శనివారం మినియాపోలిస్లో మరో అమెరికా పౌరుడు ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనకు ముందు, తర్వాత అంటే శుక్రవారం నుంచి ఆదివారం మధ్య ఈ పోల్ చేపట్టగా.. ట్రంప్ నిర్ణయాలను ఆమోదించేవారి సంఖ్య తగ్గిపోయింది. తాజాగా 39 శాతం మంది ఆమోదించగా.. అంతకుముందు ఆ రేటు 41 శాతంగా ఉంది. 53 శాతం మంది ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించారు. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చిన దగ్గరి నుంచి వలసలకు సంబంధించిన నిబంధనలను కఠినతరం చేశారు. ఈ విషయంలో తొలుత ఆయనకు ప్రజల నుంచి భారీ ఆమోదం లభించింది. గత ఫిబ్రవరిలో 50 శాతం మంది ఆయన విధానాలకు అనుకూలంగా స్పందించడం గమనార్హం

# ఎజెండా ఇంకెప్పుడు?

● కేంద్రాన్ని నిలదీసిన కాంగ్రెస్!

న్యూఢిల్లీ : పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలకు ముందు ప్రభుత్వం శాసన అజెండాను మంగళవారానికి కూడా అధికారికంగా విడుదల చేయకపోవడంపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. బడ్జెట్ సమావేశాల ముందు నిర్వహించే అఖిలపక్ష సమావేశంలో ఆ అంశాన్ని కాంగ్రెస్ నాయకులు లేవనెత్తారు. ప్రజాస్వామ్య పరంగా ఎంతో కీలకమైన సమావేశాల ముందు చర్చించాల్సిన బిల్లులు, ప్రతిపాదనలు ఏమిటన్నది స్పష్టంగా చెప్పకపోవడం ప్రభుత్వ వైఫల్యమేనని కాంగ్రెస్ ఆరోపించింది.

**పార్లమెంట్ పనితీరుపై ప్రతికూల ప్రభావం :** అఖిలపక్ష సమావేశానికి ఈసారి రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో అధికార, ప్రతిపక్ష పార్టీల ప్రతినిధులు పాల్గొని సమావేశాల నిర్వహణ, కీలక అంశాలపై చర్చించారు. కాంగ్రెస్ సహా పలువురు ప్రతిపక్ష నేతలు, శాసన అజెండాను ముందుగానే అందజేస్తే, సమావేశాల్లో నిర్మాణాత్మకంగా చర్చలకు సిద్ధమయ్యే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. కానీ చివరి నిమిషంలో అజెండా ఇస్తే, సరైన అధ్యయనం లేకుండా చర్చలు జరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఇది పార్లమెంట్ పనితీరుపై ప్రతికూల ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు.

**పార్లమెంటరీ సంప్రదాయాలకు విరుద్ధం!** సమావేశం అనంతరం కాంగ్రెస్ భా నాయకుడు కె. సురేశ్ మీడియాతో మాట్లాడుతూ, శాసన అజెండా లేకుండా అఖిలపక్ష సమావేశం నిర్వహించడం అర్థరహితమని వ్యాఖ్యానించారు. "బడ్జెట్ సమావేశాల్లో ఏయే బిల్లులు ప్రవేశపెట్టబోతున్నారు? ఏ అంశాలపై చర్చ జరగనుంది? అన్న విషయాలు ఇప్పటికీ తెలియజేయలేదు. ఇది పార్లమెంటరీ సంప్రదాయాలకు విరుద్ధం" అని ఆయన విమర్శించారు.

**దేశ ఆర్థిక పరిస్థితి, అభివృద్ధి ప్రణాళికలపై విస్తృత చర్చ** అయితే సమావేశానికి హాజరైన కేంద్ర మంత్రులు ఆ విమర్శలను తోసిపుచ్చారు. శాసన అజెండాను త్వరలోనే అన్ని పార్టీలకు పంపిస్తామని హామీ ఇచ్చారు. మొదటి దశ సమావేశాల్లో ప్రధానంగా రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాల తీర్మానంపై చర్చ, కేంద్ర బడ్జెట్పై సమగ్ర చర్చ ఉంటుందని తెలిపారు. బడ్జెట్ సమావేశాల్లో ప్రధానంగా దేశ ఆర్థిక పరిస్థితి, అభివృద్ధి ప్రణాళికలపై విస్తృత చర్చ జరగనుందని తెలిపింది. శాసన అజెండా సిద్ధమవుతోందని, త్వరలోనే అన్ని పార్టీలకు పంపిస్తామని కేంద్ర మంత్రులు స్పష్టం చేశారు.

**బడ్జెట్ సమావేశాలు ఎప్పటి వరకు?** బడ్జెట్ సమావేశాల తొలి దశ బుధవారం ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము లోక్సభ, రాజ్యసభల సంయుక్త సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఆ ప్రసంగానికి ధన్యవాదాల తీర్మానంపై చర్చ జరగనుంది. అలాగే ఫిబ్రవరి 1వ తేదీన, ఆదివారం రోజున కేంద్ర ఆర్థిక మంత్రి 2026–27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన కేంద్ర బడ్జెట్ను ప్రవేశపెట్టనున్నారు. ఫిబ్రవరి 13వ తేదీ వరకు కొనసాగనున్న తొలి దశలో ప్రధానంగా బడ్జెట్పై చర్చలు, ధన్యవాదాల తీర్మానం ఆమోదం ప్రధాన అజెండాగా ఉంటాయి. అనంతరం కొద్దిరోజుల విరామం తర్వాత మార్చి 9న మళ్లీ పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమవుతాయి. ఏప్రిల్ 2వ తేదీతో బడ్జెట్ సమావేశాలు ముగియనున్నాయి.



**స్థానిక భాషల్లోకి అనువాదం :** మరోవైపు, జనవరి 28 నుంచి ప్రారంభమయ్యే పార్లమెంటు బడ్జెట్ సమావేశాలను స్థానిక భాషల్లోకి అనువదించనున్నామని ఇటీవల లోక్సభ స్పీకర్ ఓం బిర్లా తెలిపారు. పార్లమెంటు కార్యకలాపాలు జరుగుతున్న సమయంలోనే సమాంతరంగా 22 భారతీయ భాషల్లోకి అనువాదం జరుగుతుందని చెప్పారు. ఇక నుంచి సభ్యులు తమ సొంతభాషలో మాట్లాడేందుకు వెసులుబాటు ఉంటుందని చెప్పారు. ప్రస్తుతం 10 భాషల్లో కసరత్తు కొలిక్కివచ్చిందని, మిగిలిన వాటిపై పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఏఐ ఆధారిత సేవలతో పార్లమెంటు దస్త్రాలను 22 భాషల్లో అందుబాటులోకి తెస్తున్నట్లు వివరించారు. సభా గౌరవ మర్యాదలకు భంగం కలిగించే సభ్యులపై నిబంధనలకు అనుగుణంగా చర్యలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు.

## భారత్-ఈయూ మధ్య చారిత్రాత్మక ఒప్పందం

### 18 ఏళ్ల సుదీర్ఘ చర్చలు సఫలం - తగ్గనున్న పలు ధరలు

న్యూఢిల్లీః భారతదేశం–యూరోపియన్ యూనియన్ మధ్య చారిత్రాత్మక ఒప్పందం జరిగింది. 18 ఏళ్ల సుదీర్ఘ చర్చలు ఇన్నాళ్లకు ఫలించింది. మంగళ వారం భారత్–ఈయూ మధ్య 'మదర్ ఆఫ్ ఆల్ డీల్' జరిగిందని ప్రధాని మోదీ అన్నారు. జనవరి 27న భారత్–ఈయూ సమ్మిట్లో భారతదేశం–యూరోపియన్ యూనియన్ చారిత్రాత్మక వాణిజ్య ఒప్పందాన్ని ప్రకటించాయి. సమ్మిట్కు యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో లూయిస్ శాంటోస్ కోస్టా, యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్ సహ అధ్యక్షత వహించారు.

**తగ్గే ధరలు ఇవే..** తాజా ఒప్పందంతో అనేక వస్తువుల ధరలు తగ్గనున్నాయి. రెండు దేశాలు చాలా ఉత్పత్తులపై సుంకాలు తగ్గించాయి. కొన్ని జీరోకు చేశాయి. ఈ ఒప్పందంతో భారతదేశంలో అనేక ధరలు తగ్గనున్నాయి. ముఖ్యంగా కార్లు, రసాయనాలు, వైద్య ఉత్పత్తుల ధరలు తగ్గనున్నాయి. ఈ వస్తువులు చౌకగా లభించే అవకాశాలు ఉన్నాయి.వైన్, బీర్, పానీయాలు, ఆల్కహాలు, ఆహార ఉత్పత్తులు, రసాయనాలు, యంత్రాలు, ఔషధాలు, ఏరోస్పేస్ వంటి కీలక ధరలు తగ్గనున్నాయి. బీరుపై 50 శాతం, మద్యంపై 40 శాతం, కార్లు, వాణిజ్య వాహనాలపై 10 శాతం సుంకాలు తగ్గాయి.ఇక ఆలివ్ నూనె, వనస్పతి, కూరగాయల నూనెలపై సుంకాలు పూర్తిగా రద్దు చేశారు. పండ్ల రసాలు, ప్రాసెస్ చేసిన ఆహార ఉత్పత్తులపై సుంకాలు జీరో చేశారు. ఇక యంత్రాలపై 44 శాతం, వైద్య ఉత్పత్తులపై 11 శాతం తగ్గించారు. ఇక విమానం, అంతరిక్ష నౌకలపై జీరో సుంకాన్ని విధించారు. ఈ సుంకాలు తగ్గింపుతో కొత్త వ్యాపారాలు.. ఉద్యోగ అవకాశాలు లభించే అవకాశాలు ఉన్నాయి.

## శ్రీనగర్లో తీవ్ర హిమపాతం

### 50 విమానాలు రద్దు



న్యూఢిల్లీ : జమ్మూకశ్మీర్లో భారీగా మంచు కురుస్తోంది. దీంతో శ్రీనగర్ అంతర్జాతీయ విమానాశ్రయంలో 50 విమాన సర్వీసులు రద్దయ్యాయి. ఈ మేరకు ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఓ ప్రకటన విడుదల చేసింది. విమానాశ్రయంలో వాతావరణం ప్రతికూలంగా ఉందని, మంచు కురుస్తూనే ఉందని ఏఏఐ పేర్కొంది. దీంతో శ్రీనగర్కు దీంతో శ్రీనగర్కు రావాల్సిన 25.. అక్కడినుంచి బయలుదేరాల్సిన మరో 25 విమానాలను రద్దు చేసినట్లు తెలిపింది. ఈ రద్దు నేపథ్యంలో ప్రత్యామ్నాయ విమానాల కోసం ప్రయాణికులు.. విమానయాన సంస్థలతో సంప్రదింపులు జరపాలని సూచించింది. విమానాల రద్దు కారణంగా, వారాంతపు సెలవుల నేపథ్యంలో అక్కడికి వెళ్లిన అనేక మంది పర్యాటకులు చిక్కుకుపోయారు.

# మన బంధం ఈనాటిది కాదు



● కొత్త శిఖరాలకు ఐరోపా, భారత్ సహకారం: ట్రేడ్ డీల్స్ పై ఈయూ కౌన్సిల్ చీఫ్
● భారత్, ఈయూ ఒప్పందంపై యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు కోస్టా కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ : భారత్– ఈయూ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదరడం చరిత్రాత్మక ముందడుగు అని యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా తెలిపారు. ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాల మధ్య కీలక ఒప్పందం కుదిరిందని పేర్కొన్నారు. ఈ ఒప్పందం కుదిరేందుకు ప్రధాని నరేంద్ర మోదీ ఎంతో చొరవ చూపారని అన్నారు. ఐరోపా, భారత సహకారం కొత్త శిఖరాలకు చేరుతోందని పేర్కొన్నారు. భారత్ ప్రపంచంలోనే వేగంగా అభివృద్ధి చెందుతోందని అన్నారు. ఈ ఒప్పందం భారత్– ఐరోపా దేశాల ప్రజలకు ఎంతో ప్రయోజనకరమని చెప్పారు. ఐరోపా, భారత బంధం ఈనాటిది కాదని, తమ పూర్వీకులు కూడా గోవాకు చెందిన వారు ఉన్నారని అన్నారు. ఈ సందర్భంగా తన విదేశీ భారతీయ కార్డును చూపించారు.

"నేను యురోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడిని కావచ్చు. కానీ నేను విదేశీ భారతీయుడిని కూడా. నా మూలాలు గోవాలో ఉన్నందుకు నేను గర్విస్తున్నాను. నా తండ్రి కుటుంబం ఇక్కడి నుంచే వచ్చింది. అందుకే భారత్– ఐరోపా మధ్య ఉన్న సంబంధం నాకు మరింత ప్రత్యేకం. ప్రపంచంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ భారత్ది. మన రెండు ఖండాల మధ్య ఎన్నో శతాబ్దాలుగా వ్యాపారం సాగుతోంది. భౌగోళిక రాజకీయ స్థిరత్వానికి, ఆర్థిక వృద్ధికి చాలా ముఖ్యమైనది. ఈ వాణిజ్య ఒప్పందాలు దేశాల మధ్య ఆర్థిక నియమాలతో పాటు భాగస్వామ్య శ్రేయస్సును ప్రోత్సహిస్తాయి. అందుకే కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి చారిత్రాత్మక ప్రాధాన్యం ఉంది. ఇప్పటివరకు జరిగిన అత్యంత ప్రతిష్ఠాత్మక ఒప్పందాల్లో ఇది ఒకటి. ఇది సుమారు రెండు బిలియన్ ప్రజల మార్కెట్ను సృష్టిస్తుంది." అని యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు --ఆంటోనియో కోస్టా, అన్నారు.

**'వారందరికీ నా ధన్యవాదాలు' :** మరోవైపు భారత్–ఈయూ మధ్య స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందం కుదరడంలో పీయూశ్ గోయల్, సెఫ్కోవిక్ తీవ్రంగా శ్రమించారని ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్డెర్ లెయన్ అన్నారు. "ఈ ఒప్పందాన్ని పూర్తి చేసేందుకు ఎంతో కష్టపడిన వారందరికీ నా ధన్యవాదాలు. ముఖ్యంగా ఈయూ వాణిజ్య కమిషనర్ మారోస్ సెఫ్కోవిక్, భారత వాణిజ్య మంత్రి పీయూశ్ గోయల్ ప్రత్యేకంగా నా కృతజ్ఞతలు. మీరిద్దరు ఈ డీల్ కోసం చాలా కష్టపడ్డారు. ఇలాంటి చారిత్రక ఒప్పందం మీరు లేకుండా ఉంటే సాధ్యమయ్యేది కాదు." అని అన్నారు.

"భారత్– ఈయూ ఒప్పందం వల్ల కేవలం ఆర్థికంగా మాత్రమే బలవంతం కావట్లేదు. ప్రస్తుత అస్థిర ప్రపంచంలో తమ ప్రజలకు భద్రతను అందిస్తున్నాం. ఈ రోజు ప్రపంచంలోనే రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలు, ప్రజాస్వామ్య దేశాలు వారి తొలి భద్రత, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కుదుర్చుకున్నాయి. ఈ ఒప్పందంతో భారతీయ నైపుణ్యం, సామర్థ్యానికి యూరోపియన్ టెక్నాలజీ, ఇన్నోవేషన్ తోడై కలిసి పనిచేస్తాయి. ఫలితంగా ఉన్నత స్థాయికి చేరుకుంటాం. మాకు అందించిన ఈ అద్భుతమైన ఆతిథ్యానికి ధన్యవాదాలు. భారత గణతంత్ర వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరు కావడం ఎంతో గౌరవంగా భావిస్తున్నాం. ఇది నాకు జీవితాంతం గుర్తుకు ఉంటుంది." అని ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు --ఉర్సులా వాన్డెర్ లెయన్, అన్నారు.

దాదాపు రెండు దశాబ్దాల సుదీర్ఘ చర్చల తర్వాత ఈ భారీ ఒప్పందం ఒక కొలిక్కి వచ్చింది. 1962లో ఐరోపా ఆర్థిక సముదాయంతో భారత్ సంబంధాలు ప్రారంభించగా, 2004లో వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందం కుదిరింది. 2007లో మొదలైన ఖరారు చర్చలు అనేక అడ్డంకులను దాటుకుని నేడు ఒక వాస్తవ రూపం దాల్చాయి. ఐరోపా సమాఖ్య ఇప్పటికే భారత్కు అతిపెద్ద వాణిజ్య భాగస్వామి. 2024–25లో ఇరుపక్షాల మధ్య సుమారు 13 వేల 600 కోట్ల డాలర్ల వాణిజ్యం జరిగింది. ఈ ఒప్పందంతో భారత్కు 45 కోట్ల జనాభా ఉన్న ఐరోపా మార్కెట్ అందుబాటులోకి రానుంది. వస్త్రాలు, తోలు వస్తువులు, ఐటీ సర్వీసులు, ఫార్మా రంగానికి ఈ ఒప్పందం ద్వారా భారీ ఊరట కలగనుంది. అటు ఐరోపాకు చెందిన యంత్రాలు, వైన్, ఇతర ఉత్పత్తులపై భారత్ సుంకాలు తగ్గించనుంది. అంతర్జాతీయంగా అమెరికా టారిఫ్ విధానాలు, రష్యా–ఉక్రెయిన్ యుద్ధం వంటి అనిశ్చితి నెలకొన్న సమయంలో, ఈ ఒప్పందం ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ఒక బలమైన సంకేతాన్ని పంపింది.

## బెడిసికొట్టిన వలసదారుల ఏరివేత ఆపరేషన్

### ఏజెంట్ల కాల్పుల్లో ఇద్దరు అమెరికన్ల మృతి స్వరం మార్చిన ట్రంప్

వాషింగ్టన్ : డొనాల్డ్ ట్రంప్ సర్కారు నిరంకుశ విధానాల వల్ల అమెరికన్ పౌరులూ ప్రాణాలను కోల్పోతున్నారు! అక్రమ వలసదారులను నియంత్రించి, దేశం నుంచి సాగనంపే చర్యల్లో భాగంగా ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్ఫోర్స్మెంట్ (ఐసీఈ) ఏజెంట్లకు ట్రంప్ ప్రభుత్వం విపరీతమైన స్వేచ్ఛను ఇచ్చింది. ఈ స్వేచ్ఛను దుర్వినియోగం చేస్తూ మిన్నెసోటా రాష్ట్రంలోని మిన్నెపోలిస్ నగరంలో ఐసీఈ ఏజెంట్లు జరిపిన విచక్షణారహిత కాల్పుల్లో జనవరిలో ఇప్పటిదాకా ఇద్దరు అమెరికన్ పౌరులు చనిపోయారు. జనవరి 7న రేనీ నికోల్ గుడ్ అనే 37 ఏళ్ల మహిళ, జనవరి 24న అలెక్స్ ప్రెట్టీ అనే 37 ఏళ్ల యువకుడు ప్రాణాలను కోల్పోయారు.ఈ వరుస ఘటనలతో ట్రంప్ సర్కారుపై అమెరికన్లలో ఆగ్రహం పెరుగుతోంది. దీన్ని గుర్తించిన ప్రెసిడెంట్ ట్రంప్ దిద్దుబాటు చర్యలను మొదలుపెట్టారు. నిన్నటిదాకా మిన్నెసోటా గవర్నర్, విపక్ష డెమొక్రటిక్ పార్టీ నేత టిమోతి జేమ్స్ వాల్జ్ను తిడుతూ వచ్చిన ట్రంప్, ఇప్పుడు లా అండ్ ఆర్డర్ కోసం ఆయనతో కలిసి పనిచేస్తానని అంటున్నారు. మరోవైపు ట్రంప్ సర్కారులోని మంత్రులు, ఉన్నతాధికారులు మిన్నెపోలిస్ నగరంలో పరిస్థితులు అదుపు తప్పడానికి విపక్ష డెమొక్రాట్లే కారణమని ఆరోపిస్తున్నారు.

మిన్నెపోలిస్ నగరంలో అసలేం జరుగుతోంది మిన్నెపోలిస్ నగరంలో పరిస్థితి ఎందుకు అదుపు తప్పుతోంది అక్రమ వలసదారులను కంట్రోల్ చేయాల్సిన ఐసీఈ ఏజెంట్లు అమెరికన్ పౌరులపైకి ఎందుకు కాల్పులు జరుపుతున్నారు అనేది తెలియాలంటే మనం కొన్ని విషయాలను తెలుసుకోవాలి. ఆపరేషన్ మెట్రో సర్జ్ను 2025 డిసెంబరులో డొనాల్డ్ ట్రంప్ సర్కారు మొదలుపెట్టింది. ఇందులో భాగంగా అక్రమ వలసదారులను గుర్తించి వారివారి స్వదేశాలకు పంపించేందుకు దాదాపు 4వేల మంది ఐసీఈ ఫెడరల్ ఏజెంట్లను మిన్నెసోటా రాష్ట్రానికి పంపింది.అయితే మిన్నెసోటా రాష్ట్రంలో విపక్ష డెమొక్రటిక్ పార్టీ అధికారంలో ఉంది. ఇక్కడి గవర్నర్గా విపక్ష నేత టిమోతి జేమ్స్ వాల్జ్ వ్యవహరిస్తున్నారు. దీంతో ట్రంప్ పంపిన 4వేల మంది ఫెడరల్ ఏజెంట్లకు క్షేత్రస్థాయిలో స్థానిక అధికారుల నుంచి సరైన సహకారం లభించడం లేదు.

## యూజీసీ కొత్త నిబంధనలపై నిరసనలు

### దేశ వ్యాప్తంగా ఆందోళనలు

### తక్షణమే కొత్త రూల్స్ ఉపసంహరించుకోవాలని డిమాండ్




న్యూఢిల్లీః యూజీసీ–2026 కొత్త నిబంధనలు ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. జనవరి 13న జారీ చేసిన రూల్ 3(సి) ఏకపక్షంగా.. వివక్షతతో కూడిందని.. రాజ్యాంగ విరుద్ధంగా ఉందంటూ అగ్ర కులాల సభ్యులు ఆందోళనకు దిగారు. ఢిల్లీలోని యూజీసీ ప్రధాన కార్యాయలం ఎదుట నిరసనకు దిగారు. పలు రాష్ట్రా ల్లో నిరసనలకు దిగారు. తక్షణమే కొత్త నిబంధనను వెనక్కి తీసుకోవాలని డిమాం డ్ చేశారు. అంతేకాకుండా సుప్రీంకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం కూడా వేసేందుకు సిద్ధమవుతున్నారు. మొత్తానికి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలకు ముందు యూజీసీ కొత్త నిబంధన రగడ సృష్టిస్తోంది.ద్యా సంస్థల్లో సమానత్వాన్ని ప్రోత్సహించే పేరుతో జనరల్ కేటగిరీ పట్ల యూజీసీ వివక్షను ప్రోత్సహిస్తుందని.. అంతేకాకుండా కొన్ని సమూహాలు విద్యకు దూరం కావాల్సి ఉంటుందని సుప్రీంకోర్టులో పిటిషనర్ పేర్కొన్నాడు.

**వేముల రోహిత్ ఆత్మహత్య** 2026లో హైదరాబాద్ యూనివర్సిటీలో కుల వివక్ష కారణంగా వేముల రోహిత్ అనే విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన ఆనాడు దేశ వ్యాప్తంగా పెను సంచలనం సృష్టించింది. అయితే తాజాగా క్యాంపస్లో కుల వివక్షను తొలగించేందుకు 2012 నిబంధనలను నవీకరించింది. కొత్త నియమాలు జోడించింది. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్ తెగలు మాత్రమే కాకుండా వెనుకబడిన తరగతి విద్యార్థులు కూడా కుల వివక్ష గురించి ఫిర్యాదు చేయొచ్చని యూజీసీ పేర్కొంది. ఇప్పుడు ఈ నిబంధనే దేశ వ్యాప్తంగా ఆందోళనలు రేకెత్తింది. అగ్ర కులాల వారిని తప్పుడు కేసుల్లో ఇరికించి విద్యకు దూరం చేయాలని భావిస్తోందని ధ్వజమెత్తారు. ఎటువంటి పరిశీలన చేయకుండా ఎలా నిబంధనలు సడలిస్తారని మండిపడుతున్నారు. అయితే వేముల రోహిత కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు.. యూజీసీకి చెందిన 2012 వివక్షత నిరోధక నియమాలు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించింది. సుప్రీం ధర్మాసనం ప్రశ్నించిన నేపథ్యంలో యూజీసీ కొత్త నిబంధనలు అమల్లోకి తెచ్చింది. అయితే అగ్ర కులాలకు చెందిన వారు మాత్రం తీవ్ర వ్యతిరేకతను వ్యక్తం చేస్తున్నారు. బుధవారం నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం అవుతున్నాయి. ఈ ప్రకంపనలు ఎటువైపు దారి తీస్తాయో చూడాలి.

# ప్రొటోకాల్పై కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ రగడ

● 'ఎట్ హోమ్' నుంచి వెళ్లిపోయిన రాహుల్ గాంధీ, ఖర్గే ● రాహుల్ గాంధీ ఈశాన్య పట్కా ధరించలేదని బీజేపీ ఎదురుదాడి




న్యూఢిల్లీః ప్రొటోకాల్ అంశం ప్రస్తుతం కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ మధ్య రగడగా మారింది. సోమవారం ఢిల్లీలోని కర్తవ్యపథ్లో గ్రాండ్గా గణతంత్ర వేడుకలు జరిగాయి. ఈ వేడుకలకు యూరోపియన్ నాయకులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అయితే వేడుకల్లో లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లిఖార్జున ఖర్గేకు మూడో వరుసలో సీట్లు కేటాయించడంపై కాంగ్రెస్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా అవమానించిందని ఆరోపించింది. ఈ సందర్భంగా 2014లో ఎల్కే అద్వానీ ప్రతిపక్ష నేత కాకపోయినా ముందు వరుసలో సీటు ఏర్పాటు చేసినట్లుగా అప్పటి ఫొటోను కాంగ్రెస్ విడుదల చేసింది. ఇక సాయంత్రం రాష్ట్రపతి భవన్లో 'ఎట్ హోమ్' కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి యూరో పియన్ అతిథులతో పాటు ప్రధాని మోడీ, రాహుల్ గాంధీ, మల్లిఖార్జున ఖర్గే, కేంద్రమంత్రులు, వీఐపీలు పాల్గొన్నారు. అయితే ఈ కార్యక్రమం నుంచి కూడా రాహుల్ గాంధీ, మల్లిఖార్జున ఖర్గే మధ్యలోనే వెళ్లిపోయారు.

ఇక దీనికి కౌంటర్గా బీజేపీ విమర్శలకు దిగింది. ప్రతిపక్షనాయకులను అవమానించలేదని బీజేపీ పేర్కొం ది. రాహుల్గాంధీనే ఈశాన్య ప్రాంత పట్కా ధరించ లేదని ఆరోపించింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కోరినప్పటికీ పట్కా ధరించలేదని పేర్కొంది. ఈశాన్య రాష్ట్రాలపై అసహనం కారణంగానే రాహుల్ గాంధీ ఇలా చేశారని ఆరోపించింది. మోడీ, ఖర్గే సహా అందరూ పట్కా ధరించారని.. రాహుల్ గాంధీనే ధరించలేదని పేర్కొంది. క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసింది.

**కాంగ్రెస్ కౌంటర్..** ఇక బీజేపీకి కాంగ్రెస్ కౌంటర్ ఇచ్చింది. రాహుల్ గాంధీ సంగతి పక్కన పెట్టండి.. కేంద్రమంత్రి రాజ్నాథ్ సింగ్ గొడవేంటి? అని కాంగ్రెస్ ప్రశ్నించింది. కేంద్రమంత్రి ఎందుకు పట్కా ధరించలేదని నిలదీసింది. ఎట్ హోమ్ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రమంత్రి పట్కా ఎందుకు ధరించలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేసింది. రాహుల్ గాంధీని లక్ష్యంగా చేసుకుని దుష్ప్రచారం చేస్తోందని.. ఇది బీజేపీ మనస్తత్వం అని ధ్వజమెత్తింది

## 'భారత్, ఈయూ భాగస్వామ్యానికి అవే పునాదులు

### రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్, ఈయూ ప్రతినిధుల కీలక భేటీ

### - జపాన్, దక్షిణ కొరియా తర్వాత ఈయూతో భాగస్వామ్యం కుదుర్చుకోనున్న మూడో ఆసియా దేశంగా భారత్

న్యూఢిల్లీ : భారత్, యూరోపియన్ యూనియన్ (ఈయూ) మధ్య సాంకేతిక, రక్షణ భాగస్వామ్య ఒప్పందం రెండు పక్షాల సంబంధాల్లో కీలక మైలురాయిగా మారిందని రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా మారుతున్న రాజకీయ, భద్రతా పరిస్థితుల నడుమ భాగస్వామ్యం భారత్, ఈయూ దేశాలను మరింత దగ్గర చేసేదిగా తెలిపారు. దిల్లీలోని రక్షా మంత్రాలయంలో ఈయూ ప్రతినిధి బృందంతో మంగళవారం సమావేశమైన సందర్భంగా ఆయన పలు వ్యాఖ్యలు చేశారు.

**ప్రపంచ శాంతి భద్రతల పట్ల మా నిబద్ధతకు ప్రతీక!** ఈయూ విదేశాంగ, భద్రతా విధానాల ప్రతినిధి కాజా కాల్లాస్ నేతృత్వంలో వచ్చిన బృందాన్ని రాజ్నాథ్ సింగ్ స్వాగతించారు. ఈ భేటీకి ప్రత్యేక ప్రాధాన్యం ఉందని చెప్పారు. ఎందుకంటే ఇది భారత గణతంత్ర దినోత్సవ వేడుకల నేపథ్యంలో జరగడం విశేషమన్నారు. "మీ భారత పర్యటన ఎంతో ప్రత్యేకం. ఇది మా గణతంత్ర దినోత్సవ వేడుకల సమయంలో జరుగుతోంది. ఇది భారత రాజ్యాంగ ప్రయాణానికి, ప్రపంచ శాంతి భద్రతల పట్ల మా నిబద్ధతకు ప్రతీక" అని రాజ్నాథ్ సింగ్ పేర్కొన్నారు.

**సంబంధాల్లో కొత్త ఉత్సాహం** భారత్, ఈయూ దేశాల మధ్య ప్రజాస్వామ్యం, ఫెడరలిజం, న్యాయపాలన వంటి విలువలే భాగస్వామ్యానికి పునాదులని రక్షణమంత్రి తెలిపారు. ఆ విలువ లను ప్రపంచ భద్రత, సుస్థిర వృద్ధి, సమగ్ర అభివృద్ధిగా మల చాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. సాంకేతిక, రక్షణ భాగస్వామ్య ఒప్పందం ఇరు పక్షాల మధ్య ఉన్న నమ్మకానికి నిదర్శనమన్నారు. ఆర్థికం, రక్షణ, ప్రజల మధ్య సంబంధాల్లో కొత్త ఉత్సాహం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాజా కాల్లాస్ మాట్లాడుతూ, "గణతంత్ర దినోత్సవ వేడుకలు ఎంతో అద్భుతంగా అనిపించాయి. మా ఆపరేషన్లు కూడా పరేడ్లో భాగమవడం గర్వకారణం. ఇది మనం కలిసి ఎంత బలంగా పనిచేస్తున్నామో చూపిస్తోంది. భద్రతా, రక్షణ భాగస్వామ్యం ఒక మైలురాయి. ఇకపై ద్వైపాక్షికంగా మరింత సహకారం పెంచుకుందాం" అని అన్నారు.యూరోపియన్ కౌన్సిల్ తెలిపిన వివరాల ప్రకారం, భద్రతా, రక్షణ భాగస్వామ్యాలు యూరప్తో పాటు ప్రపంచ శాంతి, భద్రతలను ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. యూరోపియన్ యూనియన్ -- ఈయూ కాని దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి ఇది కొత్త వేదికగా నిలుస్తుంది.

భారత్, ఈయూ భాగస్వామ్యం అమలులోకి వస్తే, యూరోపియన్ యూనియన్తో భద్రత -- రక్షణ ఒప్పందం కుదుర్చుకోనున్న మూడో ఆసియా దేశంగా భారత్ నిలవనుంది. ఇప్పటికే జపాన్, దక్షిణ కొరియా ఈ తరహా ఒప్పందాలు చేసుకున్నాయి. ఈ ఒప్పందం ద్వారా సముద్ర భద్రత, సైబర్ భద్రత, ఉగ్రవాద నిరోధం, అంతరిక్ష రక్షణ సాంకేతిక రంగాల్లో రెండు పక్షాలు కలిసి పనిచేయనున్నాయి. ఇకపై యూరోపియన్ యూనియన్ భారత్ను కేవలం ఆయుధాల కొనుగోలు చేసే దేశంగా కాకుండా... కొన్ని రంగాల్లో సరఫరాదారుగా, వ్యూహాత్మక భాగస్వామిగా కూడా చూడనుంది. ఇది భారత రక్షణ తయారీ పరిశ్రమకు కొత్త అవకాశాలు తెచ్చిపెట్టనుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.






# సింహపురి గర్జన

- మంత్రి నారాయణ పిలుపుతో నెల్లూరులో 'యువగళం' జన ప్రభంజనం
- మంత్రి నారాయణ టెలి కాన్ఫరెన్స్.. నెల్లూరులో ర్యాలీకి రికార్డుస్థాయి జనసందోహం
- నారా లోకేష్ అడుగుజాడల్లో.. యువగళానికి నీరాజనం పట్టిన నెల్లూరు నగరం
- ఒక్క కాల్‌తో కదిలిన వేలాది మంది కార్యకర్తలు - నారాయణ నాయకత్వానికి నిదర్శనం
- వీఆర్‌సీ నుండి గాంధీ బొమ్మ వరకు ఇంచార్జ్ మేయర్ రూప్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో భారీ విజయోత్సవ ర్యాలీ




నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ : రాజకీయాల్లో వ్యూహకర్తగా, అభివృద్ధిలో అపర భగీరథుడిగా పేరుగాంచిన మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సత్తా ఏంటో నెల్లూరు నగరం మరోసారి కళ్లారా చూసింది. యువనేత నారా లోకేష్ చారిత్రాత్మక 'యువగళం' పాదయాత్ర నేటికి మూడేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా.. నెల్లూరు సిటీలో నిర్వహించిన విజయోత్సవ ర్యాలీ ఒక మహా ప్రవాహంలా సాగింది. మంత్రి నారాయణకి ప్రజల్లో ఉన్న క్రేజ్.. కార్యకర్తల్లో ఉన్న పట్టుకు ఈ ర్యాలీ ఒక సజీవ సాక్ష్యం. ఎటువంటి భారీ హంగులు లేకుండా, కేవలం మంత్రి చేసిన ఒక్క టెలి కాన్ఫరెన్స్ పిలుపుతో నెల్లూరు వీధులన్నీ పసుపుమయమయ్యాయి. వేలాది మంది ప్రజలు, యువకులు స్వచ్ఛందంగా తరలివచ్చి వీఆర్సీ సెంటర్ నుండి గాంధీ బొమ్మ వరకు బారులు తీరారు. ఇది కేవలం విజయోత్సవ ర్యాలీ మాత్రమే కాదు.. మంత్రి నారాయణ నాయకత్వం పట్ల నెల్లూరు ప్రజలకున్న అచంచలమైన నమ్మకం. మంత్రి ఆదేశాల మేరకు ఇంచార్జ్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ అట్టహాసంగా సాగింది.

**యువగళం.. మూడేళ్లు :"ఆంధ్రప్రదేశ్" ఆశాకిరణం లోకేష్ ప్రస్థానం**

సరిగ్గా మూడేళ్ల క్రితం కుప్పం గడ్డపై ప్రారంభమైన 'యువగళం' పాదయాత్ర, నేడు రాష్ట్ర భవిష్యత్తును మార్చే దిక్సూచిగా మారింది. 226 రోజుల పాటు 11 ఉమ్మడి జిల్లాలు.. 2,097 గ్రామాల మీదుగా సాగిన 3,132 కిలోమీటర్ల యాత్ర. నాడు లోకేష్ వేసిన ప్రతి అడుగు ఒక ఓటుగా మారి.. 2024 ఎన్నికల్లో కూటమికి 164 సీట్ల ప్రభంజనాన్ని అందించింది. పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు.. నేడు మంత్రిగా గూగుల్, టీసీఎస్, ఇన్ఫోసిస్, కాగ్నిజెంట్ వంటి ప్రపంచ స్థాయి కంపెనీలను రాష్ట్రానికి రప్పిస్తూ లోకేష్ యువతకు ఆశాకిరణంగా నిలిచారు.

**అభివృద్ధి సారథులు.. లోకేష్ విజన్ – నారాయణ కార్యాచరణ**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్‌ను పుణికిపుచ్చుకున్న యువనేత నారా లోకేష్ వేగం.. దానికి మంత్రి నారాయణ పక్కా కార్యాచరణ తోడవ్వడంతో నెల్లూరు సిటీ అభివృద్ధిలో దూసుకుపోతోంది. ఈ ర్యాలీలో కార్యకర్తలు 'సింహపురి సింహం నారాయణ' అంటూ నినదిస్తూ, ఆయన వెంటే తామంతా ఉంటామని ఎలుగెత్తి చాటిచెప్పారు. ఈ భారీ జనసందోహం ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తూ, వచ్చే కాలం మనదేనని బలమైన సంకేతం ఇచ్చింది.నారా లోకేష్ చేపట్టిన చారిత్రాత్మక 'యువగళం' పాదయాత్ర ప్రారంభమై మూడు ఏళ్లు పూర్తయిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు భారీ విజయోత్సవ ర్యాలీని నిర్వహించాయి. ఈ సందర్భంగా నెల్లూరు నగర ఇంచార్జి మేయర్ రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. 2023 జనవరి 27న కుప్పంలో ప్రారంభమైన ఈ పాదయాత్ర రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు తీసుకువచ్చిందని, 426 రోజుల పాటు 97 నియోజకవర్గాల్లో లోకేష్ సాగించిన ప్రయాణం ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా నిలిచిందని కొనియాడారు. మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు నెల్లూరులో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని, ముఖ్యంగా రూ.200 కోట్లతో మున్సిపల్ పాఠశాలలను అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దడం, మైనారిటీ విద్యార్థుల కోసం కార్పొరేట్ స్థాయిలో పాఠశాల నిర్మాణం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. లోకేష్ బాబు స్ఫూర్తితో కార్యకర్తల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని, రాబోయే రోజుల్లో నెల్లూరును ఆదర్శ నగరంగా తీర్చిదిద్దుతామని రూప్ కుమార్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నగర పార్టీ అధ్యక్షులు మామిడాల మధు, కార్పొరేటర్లు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్టీసీలో ఉద్యోగాలు భర్తీకి ప్రభుత్వానికి ప్రతిపాదన

- 3,673 డ్రైవర్, 1,813 కండక్టర్ పోస్టులు
- వాతావరణ కాలుష్యం నివారణకే ఎలక్ట్రిక్ బస్సులు
- కొత్త బస్సుల కోసం సంప్రదింపులు
- ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ



అమరావతి : మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించేందుకు రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న స్త్రీ శక్తి పథకాన్ని మరింత సమర్థంగా అమలు చేసేందుకు ఆర్టీసీ చర్యలు తీసుకుంటుంది. ప్రస్తుతం ఉన్న సిబ్బంది కొరత సహా బస్సుల కొరత సమస్యలను అధిగమించేందుకు ఆర్టీసి బోర్డు సమావేశమై కీలక నిర్ణయం తీసుకుంది.ఉద్యోగాలు భర్తీకి సన్నాహాలు: స్త్రీ శక్తి పథకం మరింత సమర్థంగా అమలు చేసేందుకు ఆర్టీసీ మరిన్ని చర్యలు తీసుకుంటోంది. సంస్థలో ఖాళీగా ఉన్న రెగ్యులర్ డ్రైవర్, కండక్టర్ ఉద్యోగాలు భర్తీ చేసేందుకు రంగం సిద్ధం చేస్తోంది. ఖాళీగా ఉన్నటువంటి 7,673 రెగ్యులర్ పోస్టుల నియామకానికి అనుమతించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు ఆర్టీసీ పాలకమండలి సమావేశంలో తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపింది.త్వరలో ఏపీకి అందుబాటులోకి రానున్న 1,050 ఎలక్ట్రిక్ బస్సులు : ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల ఇందులో 3,673 డ్రైవర్ల పోస్టులు, 1,813 కండక్టర్ పోస్టులు భర్తీకి అనుమతించాలని ప్రభుత్వాన్ని బోర్డు కోరింది. ఆన్ కాల్ డ్రైవర్ల రోజువారీ వేతనాన్ని రూ. 800 నుంచి రూ.1000 వరకు పెంచాలని నిర్ణయించారు. డబుల్ డ్యూటీ చేసే కండకర్లకు ఇచ్చే మొత్తాన్ని రూ. 900కి పెంచింది. పనిష్మెంట్ కేసులతో సంబంధం లేకున్నా ఆర్టీసీ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరింది.ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల మాటల్లో: సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు కొత్త ఎలక్ట్రిక్ బస్సులను వీలైనంత త్వరగా రోడ్డెక్కించేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశాం. స్త్రీ శక్తి పథకం ద్వారా ప్రయాణికుల సంఖ్య పెరుగుతుందని మేం ముందుగానే అంచనా వేశాం. అందుకు అనుగుణంగానే మేమనుకున్న దానికంటే మించి సంఖ్య పెరిగింది. ఈరోజు సరాసరి లెక్కలను పరిశీలిస్తే దాదాపు 60 శాతం నుంచి 90 శాతానికి పెరిగారు. అయితే దీని వల్ల బస్సులకు, ప్రయాణికులకు, అదే విధంగా సిబ్బందికి సైతం ఇబ్బందిగా ఉంది.వాతావరణ కాలుష్యం లేకుండా: ఇది మేము ఊహించని పరిణామం. ప్రయాణికులు అనూహ్యంగా పెరిగారు. దీనికి ఉన్న ప్రధాన మార్గం అందుబాటులోకి మరిన్ని బస్సులు కావాలి. ఉంటేనే ఈ సమస్యలను అధిగమించగలం. ఆ బస్సుల కోసం మేం ఇప్పటికే చర్యలు తీసుకున్నాం. సీఎం చంద్రబాబు, ప్రధాని మోదీలు ఇరువురూ పర్యావరణ హితంగా ఉండే విధంగా ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టాలని ప్రోత్సహిస్తున్నారు. తద్వారా వాతావరణ కాలుష్యం లేకుండా ప్రతి ఒక్క ఎలక్ట్రిక్ బస్సు కీలక భూమికను పోషిస్తుంది.జరుగుతోన్న సంప్రదింపులు: అందుకు అనుగుణంగానే దీన్ని దృష్టిలో పెట్టుకుని కేంద్రం సబ్సిడీని ఇస్తుంది. ఇంతకు ముందుగానే 1,050 బస్సులను ఆర్డర్ ఇవ్వడం జరిగింది. అవి ఇప్పుడు వచ్చినట్లయితే ప్రస్తుతం ఉన్న ఇబ్బంది నుంచి తాత్కాలికంగా బయటపడతాం. ప్రస్తుతం ఆ బస్సుల కోసమే ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు దిల్లీ వెళ్లి వచ్చారు. ప్రస్తుతానికి కొత్త బస్సుల కోసం సంప్రదింపులు జరుగుతున్నాయి. ఇవన్నీ సకాలంలో పూర్తయితే బస్సులు కొరతనేది తీరిపోతుంది.ఏపీకి 1,050 ఎలక్ట్రిక్ బస్సులు: కొత్త ఎలక్ట్రిక్ బస్సులు ఇప్పుడు రూపొందుతున్నాయి. వాటి నిర్మాణాలన్నీ పూర్తయిన తర్వాత వీలయినంత త్వరగా ఇక్కడకు వస్తాయి. అనంతరం త్వరలోనే ఏపీకి 1,050 బస్సులు అందుబాటులోకి వచ్చి సేవలందిస్తాయి. ప్రస్తుతానికి ఆర్టీసీ సిబ్బందికి ఎటువంటి కొరత లేదు. అయితే ఆన్ కాల్ డ్రైవర్లను నియమించుకుని వారికి తగిన తర్ఫీదును అందించి డ్రైవింగ్లో నైపుణ్యాన్ని సాధించిన తర్వాతే వారిని పూర్తి స్థాయి డ్రైవర్ ఉద్యోగులుగా నియమించుకుంటాం. అయితే ఈ రోజున తాత్కాలిక సిబ్బంది కావాలనే ఆలోచన సైతం ఉంది.



### బ్రిటీష్ వాళ్లు దేశాన్ని దోచుకుంటే..

# జగన్ రెడ్డి రీ-సర్వేతో రాష్ట్రాన్ని దోచుకున్నాడు

**మాజీ మంత్రి సోమిరెడ్డి**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వైసీపీ ప్రభుత్వం తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ఒక అత్యంత దుర్మార్గమైన చట్టమని, దీని ద్వారా సామాన్య ప్రజల ఆస్తి హక్కులను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం బలిపీఠం ఎక్కించిందని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం ఈ చట్టాన్ని రద్దు చేసిందని, దీనిపై మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు గారు కేంద్రానికి లేఖ రాయడం సిగ్గుచేటని విమర్శించారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నీతి ఆయోగ్ మహారాష్ట్ర మోడల్ను అధ్యయనం చేయమని చెబితే, వైసీపీ ప్రభుత్వం దానికి పూర్తిగా విరుద్ధంగా ప్రజల హక్కులను హరించే సెక్షన్లను చేర్చింది. కేంద్రం ప్రభుత్వ అధికారులను నియమించమంటే వైసీపీ మాత్రం ఏ వ్యక్తినైనా ( ) నియమించవచ్చు అనే పదాన్ని చేర్చి తమ పార్టీకి అనుకూలంగా ఉండే రిటైర్డ్ అధికారులను కీలక పోస్టుల్లో కూర్చోబెట్టింది. భూ వివాదాల పరిష్కారానికి దశాబ్దాలుగా ఉన్న సివిల్ కోర్టుల అధికారాన్ని ఈ చట్టం తొలగించింది. ఒక సామాన్య రైతు తన భూమి కోసం జిల్లా కోర్టుకు వెళ్లే అవకాశం లేకుండా చేసి, నేరుగా హైకోర్టుకు వెళ్లాలని నిబంధన పెట్టడం పేద రైతులకు ఉరితాడు వేయడమనని విమర్శించారు. సర్వాధికారాలను ప్రభుత్వం నియమించే టైటిల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ చేతుల్లో పెట్టారు. రిటైర్డ్ ఆర్డీవోలను ఈ పోస్టుల్లో నియమించి, వారి సంతృప్తి మేరకు యజమాన్యాన్ని నిర్ణయించేలా చట్టం చేశారు. మీ భూమిపై ఎవడైనా దొంగ ఫిర్యాదు చేస్తే 15 రోజుల్లోగా మీరు టీఆర్వో దగ్గర నిరూపించుకోకపోతే ఆ ఆస్తి మీది కాకుండా పోతుంది. భూ యజమానుల వద్ద ఉండే ఒరిజినల్ డాక్యుమెంట్లకు విలువ లేకుండా చేసి, కేవలం ఆన్‌లైన్ రికార్డులే ప్రామాణికమని చెప్పడం వెనుక భూములను కబళించే భారీ కుట్ర ఉంది. జగన్ ప్రభుత్వ హయాంలో రీ-సర్వే పేరుతో లక్షలాది ఎకరాలను 22 (వివాదాస్పద భూములు) జాబితాలో చేర్చారు. సర్వేపల్లి నియోజకవర్గంలో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అనుచరులు మద్రిపల్లి, పర్లపల్లి వంటి గ్రామాల్లో వేల ఎకరాలను వివాదాల్లోకి నెట్టారు. ఫలితంగా నలుగురు తహసీల్దార్లు సస్పెండ్ అయ్యారు. ప్రజల సొమ్ము రూ. 700 కోట్లు కేవలం సర్వే రాళ్లపై, పాస్ పుస్తకాలపై జగన్ బొమ్మలు వేసుకోవడానికే తగలేశారు. పొదలకూరు మండలంలోని మద్రిపల్లి గ్రామంలో 2023లో జరిగిన రీ-సర్వేలో తీవ్ర అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ఇక్కడ దాదాపు 566 ఎకరాల భూమిని వివాదాల్లోకి నెట్టారని పేర్కొన్నారు. ఈ గ్రామంలోని ఎఫ్.ఎల్.ఎమ్ () నంబర్ల మార్పు వల్ల వందలాది మంది రైతులకు తమ సొంత భూములపై హక్కులు లేకుండా చేశారని అన్నారు. పొదలకూరు మండలం అప్పటి మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి సొంత మండలం అని, ఆయన కనుసన్నల్లోనే ఈ భూ దోపిడీ జరిగిందని మండిపడ్డారు. పర్లపల్లి గ్రామంలో 445 మంది రైతులకు సంబంధించిన 254 ఎకరాల భూమిని నిబంధనలకు విరుద్ధంగా 22 (నిషేధిత జాబితా)లో పెట్టారు. ఒకే కుటుంబానికి చెందిన 57 ఎకరాల భూమిపై తప్పుడు రికార్డులు సృష్టించారని, ఒక్కొక్క రైతుకు ఉన్న 3.25 సెంట్లు, 25 సెంట్ల వంటి చిన్న చిన్న కమతాలను కూడా వదలకుండా అన్యాయం చేశారని పేర్కొన్నారు. భూములను వివాదాల్లో పెట్టడం వల్ల రైతులు అత్యవసర సమయాల్లో బ్యాంకుల్లో తనఖా పెట్టుకుని అప్పులు పొందే అవకాశం కూడా లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పొదలకూరు మండలంలో జరిగిన ఈ అన్యాయాలపై కూటమి ప్రభుత్వం ఇప్పటికే దృష్టి సారించిందని సోమిరెడ్డి తెలిపారు. జాయింట్ కలెక్టర్ ద్వారా క్షేత్రస్థాయిలో విచారణ జరిపించి, మహందపురం, వెలిగంటిపాడు వంటి గ్రామాల్లోని భూ సమస్యలను ఇప్పటికే పరిష్కరించామని చెప్పారు. రైతులకు వారి భూములపై తిరిగి పూర్తి హక్కులు కల్పించే ప్రక్రియ కొనసాగుతోందని స్పష్టం చేశారు. నీతి ఆయోగ్ సూచించిన ముసాయిదాను కాదని, వైసీపీ నేతల ప్రయోజనాల కోసం చట్టాన్ని మార్చివేసినా, ఇప్పుడు మళ్లీ నీతి ఆయోగ్ పేరు చెప్పి సమర్థించుకోవడం సరికాదని మండిపడ్డారు. ధర్మాన ప్రసాదరావు రైతు కుటుంబం నుంచి వచ్చి, గతంలో రాజశేఖర్ రెడ్డి దగ్గర రెవెన్యూ మంత్రిగా పని చేసిన అనుభవం ఉన్న వ్యక్తి అయి ఉండి.. ప్రజల ఆస్తి హక్కులను హరించే ఇలాంటి దుర్మార్గమైన చట్టాన్ని ఎలా సమర్థిస్తారని ప్రశ్నించారు. ఒక సీనియర్ నేతగా ధర్మాన గారు తెచ్చిన ఈ చట్టం బ్రిటీష్ వారి కాలం నాటి నిబంధనల కంటే దారుణంగా ఉందని, సామాన్య రైతులు తమ భూముల కోసం హైకోర్టు చుట్టూ తిరిగేలా చేయడం ధర్మమేనా అని నిలదీశారు. ధర్మాన రాసిన లేఖపై కేంద్రం లోతుగా విచారణ జరిపితే వైసీపీ హయాంలో జరిగిన భూ అక్రమాలు, చేసిన పాపాలకు వారు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ప్రజల భూములు, ఆస్తుల హక్కులను కాలరాసేలా అత్యంత దుర్మార్గమైన చట్టాన్ని తెచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డిదేనని మండిపడ్డారు. ఈ చట్టం వల్ల రాష్ట్ర ప్రజలు తమ సొంత ఆస్తుల రక్షణ కోసం అల్లాడిపోయారు. పాసుబుక్కులపై తన ఫోటోలు, సర్వే రాళ్లపై తన బొమ్మలు వేయించుకోవడాన్ని తప్పుబట్టారు. మా తాతలు ఇచ్చిన ఆస్తులపై నీ ఫోటో ఏంటి? ఇది ఒక నియంత చేసే పని అని ఎద్దేవా చేశారు. బ్రిటీష్ దొరల కంటే జగన్ పాలనే దారుణంగా ఉందన్నారు. అబద్ధాలతో పుట్టి, అబద్ధాలతో బతికే రాజకీయాలు జగన్‌వి అని ధ్వజమెత్తారు. రీ-సర్వేను తామే కనిపెట్టామని, మిగిలిన రాష్ట్రాలు తమను అనుసరిస్తున్నాయని జగన్ చెప్పడం పచ్చి అబద్ధమని, వాస్తవానికి 2017లోనే టీడీపీ హయాంలో దీనికి అంకురార్పణ జరిగిందని గుర్తుచేశారు. రీ-సర్వే పేరుతో 700 కోట్లు ప్రజాధనాన్ని కేవలం ప్రచారం కోసం (బొమ్మల కోసం) తగలేశారని విమర్శించారు. ఈ సర్వే ద్వారా దేవాలయ భూములు, ప్రభుత్వ భూములు, సామాన్యుల భూములను తమ అనుచరుల ద్వారా కబ్జా చేయడానికే జగన్ ఈ చట్టాన్ని ఉపయోగించుకున్నారని ఆరోపించారు. సివిల్ కోర్టులను కాదని, రిటైర్డ్ అధికారుల చేతిలో ప్రజల ఆస్తుల నిర్ణయాధికారాన్ని పెట్టడం జగన్ చేసిన పెద్ద పాపమని అన్నారు. జగన్ హయాంలో పనిచేసిన అధికారులు ఆయన చెప్పిన తప్పుడు పనులు చేసి ఇప్పుడు సస్పెండ్ అవుతున్నారని పేర్కొన్నారు. భూ రికార్డుల ఒరిజినల్ పత్రాలు యజమానులకు ఇవ్వకుండా, వాటిని ఏదో ప్రైవేట్ కంపెనీ ద్వారా అమెరికా సర్వర్లలో దాచాలనే ఆలోచన వెనుక ఉన్న అంతరార్థం ఏంటని ప్రశ్నించారు. ఇలాంటి భూ అక్రమాలు, దుర్మార్గమైన చట్టాల వల్లే ప్రజలు జగన్ పార్టీని 11 సీట్లకే పరిమితం చేశారని, ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకోవాలని సోమిరెడ్డి హితవు పలికారు. ధర్మాన ప్రసాదరావు గారూ మీరు తెచ్చిన చట్టం ఎంత దారుణంగా ఉందో మా నియోజకవర్గంలోకి వచ్చి చూడండి. కేవలం ఒకే ఒక్క మండలంలో, మూడు గ్రామాల్లో కలిపి 1,073 ఎకరాలను వివాదాల్లోకి నెట్టారు. ఇది కాకుండా మహందపురం వంటి గ్రామాల్లో జరిగిన అన్యాయాలు వేరే ఉన్నాయి. ఇంత ఘోరమైన అక్రమాలు చేసి కూడా, ఇంకా ఈ చట్టాన్ని మీరు సమర్థించుకోవడం చూస్తుంటే జనం నవ్వుకుంటున్నారు. ఇది మీరు నవ్వులపాలు కావడం తప్ప మరోటి కాదన్నారు.

## ఏపి సచివాలయ సిఎస్ఓ మల్లికార్జునరావుకు ఇండియన్ పోలీస్ మెడల్

**36 సంవత్సరముల క్రమశిక్షణకు గుర్తింపుగా మెరిటోరియస్ సర్వీస్ మెడల్**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయం ముఖ్య భద్రతాధికారి(సిఎస్ఓ)గా పని చేస్తున్న పోలవరపు వెంకట శేష నాగ మల్లికార్జునరావు కు భారత ప్రభుత్వ ప్రతిష్టాత్మక మెడల్ అయిన మెరిటోరియస్ సర్వీస్ మెడల్ (ఇండియన్ పోలీస్ మెడల్)ను జనవరి 2026 గణతంత్ర దినోత్సవం సందర్భంగా భారత ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం సిఎస్ఓగా పనిచేస్తున్న మల్లికార్జునరావు కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు వాస్తవ్యులు వీరి బాల్యం మరియు విద్యాభ్యాసం గుడివాడలోను,ఉన్నత విద్యాభ్యాసం విజయవాడలోను సాగింది.1989వ సంవత్సరంలో (పారా మిలటరీ)లో కులు,హిమాచల్ ప్రదేశ్ నందు ట్రైనింగ్ చేసి అక్కడ నుంచి వివిధ యూనిట్లో అనగా ఢిల్లీ,హర్యానా,చండీగఢ్ నందు విధులు నిర్వర్తించారు. అనంతరం 1993 సెప్టెంబరులో ఐ టి బి పి నుంచి పర్మినెంట్ అబ్జర్వేషన్ మీద ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రక్షణ దళం (ఎపి ఎస్పిఎఫ్)లో చేరారు.మల్లికార్జునరావు ఎపి ఎస్పిఎఫ్ లో 1993 నుంచి వివిధ యూనిట్స్ లో అనగా డిజి ఎస్పిఎఫ్ హెడ్ క్వార్టర్స్ హైదరాబాద్,ఐడిపిఎల్,ఏపీ హైకోర్టు,కేటీపీఎస్ పాల్వంచ,ఆర్టిపిపి కలముల,టిటిడి తిరుమల,ఓఎన్జిసి రాజమండ్రి,కడప,రాజమండ్రి,విజయవాడ విమానాశ్రయాల్లోను,జిపిపి విజయవాడలో పని చేశారు.అదే విధంగా విజయవాడ జోన్ కమాండెంట్ కార్యాలయంలో డ్రాయింగ్ అండ్ డిస్బర్సింగ్ అధికారిగా,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గాను విధులు నిర్వహించారు.ప్రస్తుతం ఏపి సచివాలయంలో ముఖ్య భద్రతాధికారిగా విధులు నిర్వహిస్తున్నారు.అంతేగాక ఐటిబిపి మరియు ఏపీ ఎస్పీఎఫ్ లో 1989 నుంచి చేసిన సేవలు గుర్తించి క్యాష్ రివార్డ్స్- 27,గుడ్ సర్వీస్ ఎంట్రీస్-17 కమెండేషన్-08 ఎప్రిసియేషన్-04 మరియు ఏపీ పోలీస్ మెడల్స్ అనగా 2006 ఏపీ పోలీస్ సేవా పథకం,2013లో ఏపీ ఉత్తమ సేవా పథకం వంటి అవార్డులు పొందారు. ఐటిబిపి మరియు ఏపిఎస్పిఎఫ్ లో చేసిన 36 సంవత్సరాల సేవల్లో భాగంగా ఎన్నో రివార్డ్స్,అవార్డ్స్ మరియు పథకాలు పొందిన ప్రస్తుత సచివాలయం ముఖ్య భద్రతాధికారైన అసిస్టెంట్ కమాండెంట్ మల్లికార్జున రావు సేవలను గుర్తించి భారత ప్రభుత్వ ప్రతిష్టాత్మక మెడల్ అయిన మెరిటోరియస్ సర్వీస్ మెడల్ (ఇండియన్ పోలీస్ మెడల్)ను జనవరి 2026 గణతంత్ర దినోత్సవం సందర్భంగా భారత ప్రభుత్వం ప్రకటించింది. మల్లికార్జున రావుకు ఇండియన్ పోలీస్ మెడల్ రావడం పట్ల ఆంధ్రప్రదేశ్ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్సు డిజి,ఐజి, కమాండెంట్లు,ఏపిఎస్పిఎఫ్ సెక్రటేరియట్ అధికారులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.





## పవన్ కల్యాణ్ కుమారుడికి ఢిల్లీ హైకోర్టులో ఊరట

న్యూఢిల్లీ : ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కుమారుడు అకీరా నందన్‌కు ఢిల్లీ హైకోర్టులో భారీ ఊరట లభించింది. తన పేరుతో సోషల్ మీడియాలో చలామణీ అవుతున్న నకిలీ అకౌంట్లు, ఏఐ వీడియోలపై అకీరా దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతను ఉపయోగించి తన వ్యక్తిత్వాన్ని, గోప్యత హక్కులను కొందరు ఉల్లంఘిస్తున్నారని అకీరా నందన్ ఇటీవల ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు.

**సోషల్ మీడియా దిగ్గజాలకు నోటీసులు :** ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ధర్మాసనం.. మెటా (ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్), యూట్యూబ్, ఎక్స్ వంటి సోషల్ మీడియా సంస్థలకు నోటీసులు జారీ చేసింది.

అకీరా నందన్ పేరుతో ఉన్న నకిలీ ఖాతాలను, ఏఐ వీడియోను తక్షణమే తొలగించాలని కోర్టు స్పష్టం చేసింది. అంతేకాకుండా సదరు నకిలీ అకౌంట్లను నిర్వహిస్తున్న వారి అడ్రస్‌లను బహిర్గతం చేయాలని ఆదేశించింది.

**ఏఐ లవ్ స్టోరీ' పేరుతో సినిమా! :** కాగా, తన పేరు, ఫొటోలు, స్వరం, వ్యక్తిత్వాన్ని వాడుకుని ఏఐ లవ్ స్టోరీ పేరుతో ఓ పూర్తిస్థాయి సినిమాను రూపొందించారని, దాన్ని యూట్యూబ్ వంటి సామాజిక మాధ్యమాల్లో విడుదల చేశారని అకీరా తన పిటిషన్‌లో పేర్కొన్నాడు.

ఈ డీప్‌ఫేక్ సినిమా వల్ల తన ప్రతిష్టకు భంగం కలుగుతోందని, ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉందని అతను కోర్టు దృష్టికి తీసుకెళ్లాడు. ఈ నేపథ్యంలోనే ఏఐ వీడియో రూపొందించిన వ్యక్తిని పోలీసులు ఇప్పటికే గుర్తించి అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. తాజా కోర్టు ఆదేశాలతో సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారానికి అడ్డుకట్ట పడినట్లయింది.

తన వ్యక్తిగత గౌరవానికి భంగం కలగకుండా న్యాయస్థానం తీసుకున్న ఈ నిర్ణయం అకీరాకు పెద్ద ఊరటనిచ్చింది.

# రాయలసీమ ఎత్తిపోతల సాధన సమితి మరో పోరాటం..

**40 ఏళ్ల పోరాట స్ఫూర్తి రగల్చడానికి పోతిరెడ్డిపాడు వద్దకు మళ్లీ పోయి రావాల్సిందే..**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాయలసీమ ఎత్తిపోతల పథకం సాధనకు మరో పోరాటానికి సన్నద్ధం కావాలని తిరుపతి వేదికగా బుధవారం నిర్ణయించారు. రాయలసీమ ఎత్తిపోతల సాధన సమితి బ్యానర్ కింద భవిష్యత్తు పోరాటాలు సాగించాలని తీర్మానించారు. దీనికిముందే 40 ఏళ్ల కరువుబండ యాత్ర స్ఫూర్తిని రగల్చడానికి పోతిరెడ్డిపాడుకు వెళ్లి రావాలని కూడా సూత్రప్రాయంగా నిర్ణయించారు.రాయలసీమ జిల్లాల సాగు, తాగునీటి అవసరాలు తీర్చడానికి పోతిరెడ్డిపాడు వద్దకు సాగించిన కరువుబండ యాత్రకు 40 ఏళ్లు నిండాయి. ఆ పోరాట స్ఫూర్తిని రగల్చడం ద్వారా రాయలసీమ ఎత్తిపోతల పథకం సాధన ప్రధాన కర్తవ్యంగా చర్చా గోష్ఠి నిర్వహించారు. సీనియర్ జర్నలిస్టు రామచంద్రారెడ్డి మోడరేటర్ గా వ్యవహరించిన ఈ గోష్ఠికి కరువుబండ యాత్ర రూపకల్పన, ఆ పాదయాత్ర ఉద్యమంలో కీలకంగా వ్యవహరించిన రాయలసీమ అధ్యయన వేదిక అధ్యక్షుడు భూమన్ అధ్యక్షత వహించారు. ఈ సభకు వామపక్షాలతో పాటు, కాంగ్రెస్ పార్టీ, టీటీడీ ఉద్యోగ సంఘ మాజీ నేతలు హాజరయ్యారు.రాయలసీమ ప్రజల జీవితాల్లో నీరు ఒక సమస్య మాత్రమే కాదు. అది ఒక పోరాటం, ఒక ఆశ, ఒక నిరంతర ఉద్యమం. ఆ ఉద్యమంలో ఒక చారిత్రాత్మక ఘట్టమే పోతిరెడ్డిపాడు పాదయాత్ర. రాయలసీమకు నీటి హక్కు కల్పించాలనే సంకల్పంతో సాగిన ఈ పాదయాత్ర ముగిసి నేటికి 40 సంవత్సరాలు పూర్తయ్యాయి అని సభకు అధ్యక్షత వహించిన భూమన్ గుర్తు చేశారు. ఆ సందర్భాన్ని గుర్తు చేయడం ద్వారా రాయలసీమ భవిష్యత్తు నీటి అవసరాలపై రాయలసీమ సాగునీటి అవసరాల ఉద్యమానికి ఐక్య పోరాటాలు అనివార్యమని భావించే రాయలసీమ ఎత్తిపోతల పథకం పై చర్చా గోష్టికి నాంది పలికామని భూమన్ చెప్పారు. వైసీపీ ఎంఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యంతో పాటు, తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి, వామపక్ష నేతలు కందారపు మురళీ, వందవాసి నాగరాజు, జనార్ధన్, రైతుల సంఘాల నేతలు పాల్గొన్నా ఈ సమావేశంలో..

**తీర్మానాలు ఇవీ..**

1) రాయలసీమ ఎత్తిపోతల పథక సాధన కోసం రాయలసీమ ఎత్తిపోతల సాధన సమితిగా నామకరణం చేశారు. ఈ బ్యానర్ కిందే రాయలసీమ అవసరాల కోసం హక్కుగా రావలసిన నీటిని సాధించే దిశగా ఉద్యమించాలని నిర్ణయించారు.

2) రాయలసీమ నీటి సమస్యలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం

3) గత పోరాటాల నుంచి పాఠాలు నేర్చుకోవడం

4) భవిష్యత్తు విధానాలపై సార్థకమైన చర్చకు వేదిక కల్పించడం అనే తీర్మానాలు చేశారు.ఈ చర్చా వేదికలో అనేక అంశాలు ప్రస్తావనకు వచ్చాయి. అందులో రాయలసీమ నీటి సమస్య, ఎత్తిపోతల పథకాల ప్రాధాన్యత, పోతిరెడ్డి పాడుప్రాజెక్టుల చారిత్రక నేపథ్యంపై సింహావలోకనం చేసుకున్నారు. వీటిని సాధించడానికి గతంలో ఎదురైన సవాళ్లు, భవిష్యత్తులో తీసుకోవాల్సిన నిర్ణయాలపై విస్తృతంగా చర్చ జరిగింది. పాదయాత్రలో పాల్గొన్న ఉద్యమకారుల పోరాటాన్ని గుర్తు చేస్తూ, ఆ కాలంలో నీటి కోసం నడిచిన అడుగులు నేటి తరానికి ఒక బాధ్యతగా స్ఫూర్తిగా మారాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడ్డారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం వంటి ప్రాజెక్టులు కేవలం నిర్మాణాలు కాదు, కోట్లాది ప్రజలు ముఖ్యంగా రైతుల జీవనాధారమని స్పష్టం చేశారు.నీటి కోసం నడిచిన ఆ ఉద్యమాన్ని స్మరిస్తూ, రాయలసీమకు న్యాయం జరగాల్సిన అవసరాన్ని మరోసారి గుర్తు చేసిన ఈ కార్యక్రమం ఒక ఆలోచనాత్మక సందేశాన్ని సమాజానికి అందించింది.



**వామపక్షాల సంఘీభావం :** రాయలసీమ సాగు, తాగు నీటి అవసరాలపై నిర్వహించే ఐక్య పోరాటాలకు వామపక్షాలు సంఘీభావం ప్రకటించాయి. సిపిఎం రాష్ట్ర నాయకుడు కందారపు మురళి మాట్లాడుతూ , రాయలసీమ ఎత్తిపోతల పథకాన్నినేనే ఆపించానని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సమాధానం చెప్పాలి అని కందారం మురళి డిమాండ్ చేశారు. జాతీయ అభ్యంతరం చెప్పిన నేపథ్యంలో తాగునీటి పథకం గా మార్చిన రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని సాధించుకునే దిశగా రాయలసీమ ఉద్యమకారులతో కలిసి సిపిఎం పనిచేస్తుందని మురళి స్పష్టం చేశారు. రాయలసీమలో తాగునీటి పథకాలు పూర్తి కావడానికి రెండు లక్షల కోట్లు అవసరమనే విషయాన్ని ఆయన గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వం లో మూడు టీఎంసీల నీటిని ఎత్తిపోతల పథకం ద్వారా రాయలసీమతో పాటు నెల్లూరుకు ఇవ్వాలని మాజీ ముఖ్యమంత్రి జగన్ సంకల్పించారని, వివాదాలు పక్కన ఉంచితే ఈ పథకం రాయలసీమతో పాటు నెల్లూరు జిల్లాకు కూడా మేలు చూస్తుందనే విషయాన్ని గుర్తు చేశారు.రాయలసీమలో అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులతోపాటు తాగు నీటి అవసరాలకు అవసరం ఆయన ఎత్తిపోతల పథకం సాధన పోరాటానికి కలిసి వస్తామని సిపిఐ అనుబంధ రైతు సంఘం నాయకుడు జనార్ధన్ స్పష్టం చేశారు. సేద్యపు నీటి ప్రాజెక్టులపై మొదటి నుంచి వామపక్షాలు సాగించిన పోరాటాలను ఆయన ప్రస్తావించారు. దేశంలో కరువు పీడిత ప్రాంతానికి రాయలసీమ గేట్వేగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలు అనేదే కాకుండా ఈ ప్రాంత ప్రజలు, రైతాంగ ప్రయోజనాలు కాపాడడానికి పోరాటాలకు కలిసి వస్తామని ఆయన స్పష్టం చేశారు.రాయలసీమ ప్రయోజనాలు కాపాడాలంటే పార్టీల అస్తిత్వ పోరాటాలకు సెలవు చెప్పాలని సిపిఎం తిరుపతి జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు హితవు పలికారు.సాంకేతిక అంశాలతో నీటి ప్రాజెక్టులకు ఆటంకాలు సృష్టించే కేంద్ర ప్రభుత్వ తీరుపై వైయస్ జగన్ కూడా బహిరంగంగా గళం వినిపించాలిఅని నాగరాజు సూచించారు. రైతాంగ సమస్యల పైన ఐక్య ఉద్యమాలు అవసరం. దీనికోసం పార్టీ జెండాలు పక్కనపెట్టి ఒకే అజెండా ఎంచుకోవాల్సిన అవసరాన్ని కూడా నాగరాజు గుర్తు చేశారు. అప్పుడే పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ తూముల సామర్థ్యం పెంపుదల కోసం సాగించిన 40 ఏళ్ల కిందటి పోరాట చరిత్రకు అర్థం ఉంటుందని కూడా ఆయన వ్యాఖ్యానించారు.నాగరికతకు నీరే ప్రాణం.ఏ దేశ చరిత్ర చూసినా నాగరికత పెరగడానికి నీరు అనేది ప్రధాన వనరు అనే విషయాన్ని గుర్తించాలని తిరుపతి వైసీపీ ఎంపీ మద్దెల గురుమూర్తి వ్యాఖ్యానించారు. లిఫ్ట్ ఇరిగేషన్ తోపాటు నికర జలాలు సాధించుకునే దిశగా పోరాట కార్యక్రమాలు సాగించాల్సిన అవసరాన్ని ఆయన గుర్తు చేశారు.రాయలసీమ ఎత్తిపోతల పథకంతో పాటు ఈ ప్రాంత ప్రయోజనాలను కాపాడేందుకు పార్లమెంటు వేదికగా మరింత గట్టిగా గొంతు వినిపిస్తా అని తిరుపతి ఎంపీ మధ్యలో గురుమూర్తి స్పష్టం చేశారు.

నీటి కోసం రాష్ట్రాల మధ్య యుద్ధాలు జరగడం అనేది వాంఛనీయం కాదని ఆయన ప్రభుత్వానికి హితవు పలికారు.విజన్ అంటే కళ్ళు మూసుకొని కలలు కనడం కాదు. వాస్తవ పరిస్థితిని అర్థం చేసుకొని ప్రజలు కోరుకునే వనరులను గ్రామాల చెంతకు తీసుకురావాలి అని ఎంపీ గురుమూర్తి చెప్పారు.రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టులు ప్రధానంగా రాయలసీమ ఎత్తిపోతల పథకం పై రాజకీయ వ్యాఖ్యలతో బురద జల్లడం మానుకోవాలని ఆయన కూటమి ప్రభుత్వానికి హితవు పలికారు. వాస్తవ స్థితిని గమనించి ఎత్తిపోతల పథకం ప్రాధాన్యతను గుర్తించాలని తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి సూచించారు.రాయలసీమను దుర్భిక్ష పరిస్థితుల నుంచి కాపాడడానికి పెండింగ్ ప్రాజెక్టును పూర్తి చేయాల్సిన అవసరం ఉందని మాజీ ఎమ్మెల్సీ ఎడపల్లి శ్రీనివాసులు రెడ్డి కోరారు.

హంద్రీనీవా సుజల స్రవంతి కాలువలు వైయస్ రాజశేఖర్ రెడ్డి సీఎం గా ఉన్నప్పుడే పనులను వేగవంతం చేయడం ద్వారా 70 శాతం పూర్తి చేసిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు.గుక్కెడ నీరు, సేద్యపు నీటి కోసం రాయలసీమ తల్లడిల్లుతుంటే, రైస్ బౌల్ గా పేరుపొందిన ప్రాంతంలో ఇబ్రహీంపట్నం వద్ద ఎత్తిపోతల పథకం పై అంత ఆసక్తి ఎందుకు అని మాజీ ఎమ్మెల్సీ ఎడపల్లి శ్రీనివాసులు రెడ్డి ప్రశ్నించారు.తిరుపతి వైసీపీ సమన్వయకర్త భూమన అభినయరెడ్డి ఈ సభ నిర్వహణకు కీలక పాత్ర పోషించారు.రాయలసీమ చారిత్రక పోరాటాలను ప్రజల్లేకి తీసుకువెళ్లే చైతన్యవంతులు చేయాల్సిన అవసరం ఏర్పడింది అని అభినయ రెడ్డి చెప్పారు.

మరోసారి ఉద్యమకారులతో సన్నాహక సమావేశం నిర్వహించి భవిష్యత్ కార్యాచరణ సిద్ధం చేస్తామని ప్రకటించారు. రాయలసీమలో విద్యార్థులు, యువజనులను, అన్ని పార్టీల నాయకులను ఒక వేదిపక ఎక్కి తీసుకురావడం ద్వారా భవిష్యత్ కార్యాచరణ అమలు చేయడానికి త్వరలోనే సన్నాహక సమావేశం జరుగుతుందని ఆయన చెప్పారు.ఈ సభలో టీటీడీ ఉద్యోగుల సంఘం మాజీ కోశాధికారి టీ దాసు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు డిఎంసి భాస్కర్, రాయలసీమ ఉద్యమ నాయకురాలు డాక్టర్ మస్తానమ్మ, రాజారెడ్డి తోపాటు అనేక సంఘాల నాయకులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.





# దేశ ఆర్థిక పురోగతికి

# వార్ రూమ్

**9వసారి బడ్జెట్ ప్రవేశపెట్టనున్న నిర్మలా సీతారామన్**
**ఆర్థిక ప్రణాళికలను సిద్ధం చేస్తున్న కీలక బడ్జెట్ మేకర్స్**



**భారతదేశం ఎదురుచూస్తున్న అత్యంత కీలకమైన కేంద్ర బడ్జెట్ 2026-27 ముహూర్తం దగ్గరపడుతోంది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన రికార్డు స్థాయిలో 9వసారి బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలో ఆమె వెనుక ఉండి ఆర్థిక ప్రణాళికలను సిద్ధం చేస్తున్న కీలక అధికారుల బృందం ఇప్పుడు చర్చనీయాంశమైంది. మారుతున్న ప్రపంచ పరిణామాలు, పెరుగుతున్న ఆర్థిక సవాళ్ల మధ్య దేశ ప్రగతికి బాటలు వేసే ఈ బడ్జెట్ మేకర్స్ ఎవరనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఈ సందర్భంగా కేంద్ర పద్దు లెక్కలు వేసిన నిర్మలమ్మ టీమ్ సభ్యులు ఎవరో తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.**



### అనురాధ ఠాకూర్
**(ఎకనామిక్ అఫైర్స్ సెక్రటరీ):**

బడ్జెట్ రూపకల్పనలో ఈమెను ప్రైమరీ ఆర్కిటెక్ట్‌గా పేర్కొంటారు. 1994 బ్యాచ్ హిమాచల్ కేడర్‌కి చెందిన ఈమె, ఆర్థిక వ్యవహారాల విభాగానికి నేతృత్వం వహిస్తున్న తొలి మహిళా ఐఏఎస్ అధికారి. వనరుల కేటాయింపు, దేశ ఆర్థిక ముసాయిదాను ఈమె పర్యవేక్షిస్తారు. బడ్జెట్ 2026-27 తయారీలో ఈమె కీలకం. పాలసీలు, ఫైనాన్షియల్ రీఫార్మ్స్ పై ఈమె నిర్ణయాలు తీసుకోనున్నారు. వనరుల కేటాయింపుతో స్థూల ఆర్థిక ఫ్రేమ్‌వర్క్‌ను ఈమే నిర్ణయిస్తారు.



### అరవింద్ శ్రీవాస్తవ
**(రెవెన్యూ సెక్రటరీ):**

ఈయన కూడా 1994 బ్యాచ్ ఐఏఎస్ ఆఫీసర్. మధ్యతరగతి ప్రజలు అత్యంత ఆశగా ఎదురుచూసే పన్ను ప్రతిపాదనలు (ఆదాయపు పన్ను, జీఎస్‌టీ) ఈయన కనుసన్నల్లోనే తయారవుతాయి. గతంలో పీఎంఓ లో పనిచేసిన అనుభవం ఈయనకు ఉంది. బడ్జెట్ రూపకల్పనలో విశేష అనుభవం ఉంది. బడ్జెట్ ప్రసంగం లోని పార్ట్-బిలో ఉండే పన్ను ప్రతిపాదనలను రూపొందించేంది ఈయనే. ఇన్‌కమ్ ట్యాక్స్, కార్పొరేట్ ట్యాక్స్ వంటి డైరెక్ట్ ట్యాక్సులు, జీఎస్టీ, కస్టమ్స్ వంటి ఇండైరెక్ట్ ట్యాక్సుల లెక్కలన్నీ ఈయన టీమ్ పర్యవేక్షిస్తుంది. బడ్జెట్ లో ట్యాక్స్ రిఫార్మ్స్ వ్యవహారాలకు సంబంధించిన అంశాలు ఈయన డీల్ చేయనున్నారు.



### అరుణిష్ చావ్లా
**(దీపమ్ సెక్రటరీ**

డిపిఐఏ సెక్రటరీగా వ్యవహరిస్తున్నారు. ఈయన 1992 బ్యాచ్ బిహార్ ఐఏఎస్ అధికారి. ఆర్థిక శాఖ రూపొందించే బడ్జెట్ లో ఈయన కీలకంగా వ్యవహరిస్తున్నారు... ముఖ్యంగా కేంద్ర పెట్టుబడుల ఉపసంహరణ, ప్రైవేటైజేషన్ అంశాలపై ఈయన నిర్ణయాలు తీసుకుంటారు. ప్రభుత్వ రంగ సంస్థల పెట్టుబడుల ఉపసంహరణ, ప్రైవేటీకరణ ద్వారా ప్రభుత్వానికి రావలసినఆదాయమార్గాలను ఈయన పర్యవేక్షిస్తారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో వాటాలను విక్రయించడంతో వచ్చే పన్నేతర ఆదాయ లక్ష్యాలను అందుకోవడంలో ఈయన విభాగం కీలక పాత్ర పోషిస్తుం



### కె.మోజస్ చాలై
**. (డిపార్ట్‌మెంట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ సెక్రెటరీ)**

ఎంపిక చేసిన కేంద్ర ప్రభుత్వ సంస్థల మూలధన వ్యయ ప్రణాళికలను ఈయన టీమ్ పర్యవేక్షిస్తుంది. బడ్జెట్ కేటాయింపులు సమర్థవంతంగా వినియోగించే లా చూస్తుంది. ఆస్తుల అమ్మకం, ప్రభుత్వ సంస్థల ఆర్థిక పరిస్థితిని సమీక్షించడంలో కీలక పాత్ర పోషిస్తుంది.



ఓ కుటుంబాన్ని వృద్ధిలోకి తీసుకురావడం ఆ ఇంటిపెద్ద ఒక్కరితోనే సాధ్యం కాదు... కుటుంబ సభ్యులంతా సమర్థులై ఉండి, ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతుంటేనే సాధ్యం. దేశం విషయంలోనూ ఇంతే... అన్ని రంగాలు అద్భుత పనితీరు కరబర్చినప్పుడే అనుకున్న లక్ష్యాలు సాధించవచ్చు, అభివృద్ధి సాధ్యమవుతుంది. ఇలా దేశ పాలన ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలంటే బడ్జెట్ కీలకపాత్ర పోషిస్తుంది. దేశ ఆదాయం, ఖర్చుల లెక్కలు ముందుగానే ప్లాన్ చేసుకోవడమే బడ్జెట్ ప్రతి ఆర్థిక సంవత్సరంలో బడ్జెట్ ప్లాన్ ను పార్లమెంట్ లో ప్రవేశపెడుతుంది కేంద్రం బడ్జెట్ రూపకల్పనఅనేది చాలా క్లిష్టమైన అంశం... ఆర్థిక అంశాలే కాదు ఇంకా అనేల అంశాలపై పట్టు ఉన్నవారే దీన్ని రూపొందించగలరు. ఆర్థిక మంత్రి బడ్జెట్ ను పార్లమెంట్ లో ప్రవేశపెట్టినా... దీని రూపకల్పన వెనక చాలామంది నిపుణుల శ్రమ ఉంటుంది. ఇలా బడ్జెట్ 2026-27 బడ్జెట్ రూపకల్పనలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ టీమ్ లో కీలక వ్యక్తుల గురించి తెలుసుకుందాం. ం

### బడ్జెట్ ఉద్దేశం ఏమిటి?

పన్నుల ఆదాయం, ప్రభుత్వ రుసుములు, జరిమానాలు, డివిడెండ్లు, ఇచ్చిన అప్పులపై వడ్డీ మొదలైనవి ప్రభుత్వానికి ప్రధాన ఆదాయం వనరులు. ఆదాయ వనరులను పెంచడం ద్వారా వివిధ పథకాలకు నిధులు విడుదల చేయడం బడ్జెట్ ముఖ్య ఉద్దేశం. దేశ ఆర్థిక వృద్ధి రేటును పెంచేందుకు ప్రణాళికలు రూపొందిస్తుంది. పేదరికం, నిరుద్యోగాన్ని తగ్గించడానికి, పౌరుల ఆర్థిక స్థితిని మెరుగుపరచడానికి వ్యూహాలను అభివృద్ధి చేస్తుంది. రైల్వేలు, విద్యుత్తు, రోడ్లు వంటి రంగాలలో మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు కేటాయించడం వంటివి బడ్జెట్ ప్రాధాన్యాలు.

### బడ్జెట్ 2026 ప్రత్యేకతలు

నిర్మలా సీతారామన్ వరుసగా 9వ సారి బడ్జెట్ ప్రవేశపెట్టి చరిత్ర సృష్టించబోతున్నారు. ఈసారి బడ్జెట్ కసరత్తు కొత్తగా నిర్మించిన కర్తవ్య భవన్ నుంచి సాగడం విశేషం. బడ్జెట్ ముద్రణకు ముందు జరిగే సాంప్రదాయ హల్వా వేడుక తర్వాత, పైన పేర్కొన్న అధికారులందరూ బడ్జెట్ సమర్పించే వరకు బయటి ప్రపంచంతో సంబంధం లేకుండా పూర్తి గోప్యతను పాటిస్తారు.

### సంప్రదింపులు

బడ్జెట్‌ను సమర్పించే ముందు రెవెన్యూ శాఖ, పరిశ్రమల సంఘాలు, వాణిజ్య సంఘాలు, రైతులసంఘాలు, వర్తకసంఘాలు, ఆర్థికవేత్తలతో సహా వివిధ రంగాల నిపుణులతో ఆర్థిక మంత్రి చర్చలు జరుపుతారు. రాష్ట్ర కేంద్ర స్థాయిలలోని మంత్రిత్వ శాఖలు, అలాగే ఎస్ఐజీలు, రక్షణ దళాలు, బడ్జెట్ తయారీ ప్రారంభ దశల్లో చురుకుగా పాల్గొంటాయి. ఆర్థిక వ్యవహారాల శాఖ బడ్జెట్ విభాగానికి వివరాలను సమర్పిస్తాయి. బడ్జెట్ రూపకల్పనలో ఆర్థిక మంత్రిత్వ శాఖ, నీతి ఆయోగ్, ఇతర మంత్రిత్వ శాఖలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి.

### బడ్జెట్‌లో ప్రజల సహకారం ఎంత?

బడ్జెట్ తయారీ ప్రక్రియ కోసం ఆర్థిక మంత్రిత్వ శాఖ.. వివిధ పరిశ్రమలు, కార్పొరేషన్లతో పాటు సామాన్యుల నుంచి కూడా సలహాలను కోరుతుంది. ఆయా వర్గాల నుంచి వచ్చిన సూచనలను సమీక్షించిన తర్వాత, అధికారులతో సమావేశం అవుతుంది. ఇదంతా పూర్తయ్యాక బడ్జెట్ డాక్యుమెంటును తయారు చేస్తారు. బడ్జెట్ తయారీ కోసం సుమారు 100 మంది వ్యక్తుల టీమ్ పని చేస్తుంది. ఈ వ్యక్తులు బడ్జెట్‌ను సమర్పించే వరకు 10 రోజుల నుంచి ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రధాన కార్యాలయంలోనే ఉండవలసి ఉంటుంది. ఆర్థిక లోటు లక్ష్యాన్ని తగ్గించే చర్యలను కూడా ప్రభుత్వం లెక్కలోకి తీసుకుంటుంది.

### బడ్జెట్ బ్లూప్రింట్

రాబోయే ఆర్థిక సంవత్సరానికి ఖర్చులను అంచనా వేసి అవసరమైన మొత్తాన్ని ఇవ్వాలని సర్క్యులర్ ద్వారా సంబంధిత శాఖలను కోరుతారు. మొత్తం కేటాయింపుపై వివిధ శాఖల మధ్య చర్చ జరుగుతుంది. ఏ శాఖకు ఎంత మొత్తంలో నిధులు కేటాయించాలనే దానిపై కూడా సమాలోచనలు జరుగుతాయి. ఆర్థిక శాఖ ఇతర మంత్రిత్వ శాఖలతో సమావేశం నిర్వహించి బ్లూప్రింట్‌ను సిద్ధం చేస్తుంది. అన్ని మంత్రిత్వ శాఖల సీనియర్ అధికారులు ఆర్థిక మంత్రిత్వ శాఖతో నిధుల కేటాయింపుపై చర్చిస్తారు.

### నిధుల కేటాయింపు

ఆర్థిక శాఖ మంత్రిత్వ శాఖలు పంపిన వివరాలను పరిశీలించిన తర్వాత ఏ ఏ రంగానికి ఎంత మేర నిధులు కేటాయించాలో నిర్ణయానికి వస్తుంది. మంత్రిత్వ శాఖల మధ్య నిధుల కేటాయింపునకు సంబంధించి విభేదాలు వస్తే..



ఆర్థిక మంత్రిత్వ శాఖలోని ఆర్థిక వ్యవహారాల విభాగం యూనియన్ బడ్జెట్‌ను తయారు చేస్తుంది. కేంద్ర ఆర్థిక మంత్రి ఈ బడ్జెట్‌ను ప్రవేశపెడ తారు. ఇందులో ప్రభుత్వపు వార్షిక ఆదాయ వ్యయాలకు సంబంధించిన వివరాలు ఉంటాయి. బడ్జెట్ తయారీ అంత ఈజీ కాదు. ఇందులో చాలా తతంగం ఉంటుంది.

### ఆగస్ట్ నెలలోనే ప్రారంభం..

బడ్జెట్ తయారీ ప్రక్రియ ఆగస్ట్ నెలలో ప్రారంభమౌతుంది. బడ్జెట్ ప్రవేశపెట్టడానికి ఆరు నెలల ముందుగానే పనులు స్టార్ట్ అవుతాయి. ఆర్థిక మంత్రిత్వ శాఖ అన్ని మంత్రిత్వ శాఖలకు బడ్జెట్ సర్క్యులేషన్ పంపుతుంది. ఏ ఏ మంత్రిత్ శాఖకు ఎంత మే నిధలు కావాలో తెలియజేయాలి.

### డేటా పరిశీలన

మంత్రిత్వ శాఖలు అందించిన సమాచారాన్ని మళ్లీ ఆర్థిక శాఖ పరిశీలిస్తుంది. ఏమైనా మార్పులు ఉంటే సూచిస్తుంది. తర్వాత అన్ని మంత్రిత్వ శాఖలకు ఆర్థిక శాఖ సమాచారం పంపుతుంది. ఇవి మళ్లీ అన్ని వివరాలు చూసుకొని ఆర్థిక శాఖకు పంపాలి. ఇప్పుడు ఆర్థిక శాఖ ఈ డేటాను పరిశీలించి అంచనాలు రెడీ చేస్తుంది.

అప్పుడు ఆర్థిక శాఖ ప్రధాన మంత్రి లేదా కేంద్ కేబినెట్‌తో సమావేశం నిర్వహిస్తుంది. తర్వాత ఆర్థిక శాఖ సెంట్రల్ బోర్డు ఆఫ్ ట్యాక్సెస్ అండ్ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఎక్సైజ్ అండ్ కస్టమర్స్‌తో సమావేశమౌతుంది. ఎంత రెవెన్యూ వస్తుందో నివేదిక కోరుతుంది. వీటి ద్వారా బడ్జెట్ తయారు చేస్తుంది.

### బడ్జెట్ ప్రింటింగ్

కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు బడ్జెట్ పేపర్లను ప్రింట్ చేస్తుంది. హల్వా తయారీ కార్యక్రమం తర్వాత బడ్జెట్ ప్రింటింగ్ ఉంటుంది. బడ్జెట్ ప్రింటింగ్‌లో పాల్గొనే వారు అందరూ ప్రింటింగ్ ప్రెస్‌లోనే ఉంటారు. వీరు బయటకు రావడానికి వీలుండదు.

### బడ్జెట్ ఆవిష్కరణ

కేంద్ర ఆర్థిక మంత్రి బడ్జెట్‌ను పార్లమెంట్‌లో ప్రవేశపెడతారు. ప్రస్తుతం ఫిబ్రవరి 1న బడ్జెట్‌ను ఆవిష్కరిస్తారు. సాధారణంగా పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశపెడతారు. కానీ ఎన్నికల ఏడాదిలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను తీసుకువస్తారు.



### ఉమ్లున్మాంగ్ వుల్నామ్
**(ఎక్స్‌పెండిచర్ సెక్రటరీ)**

ఆర్థిక శాఖ పరిధిలోని సెక్రటరీగా వ్యవహరిస్తున్నారు. ఈయన 1992 బ్యాచ్ ఐఏఎస్ అధికారి. ఫండ్స్, అప్పులను సరిచూసుకుని ఖర్చులను మేనేజ్ చేసే విషయాలపై ఈయన నిర్ణయాలు తీసుకుంటారు. ఈయన్ని ప్రభుత్వ ఖజానా సంరక్షకుడు ( అని పిలుస్తారు. సబ్సిడీలు, ప్రభుత్వ పథకాలకు అయ్యే ఖర్చులు, ఆర్థిక లోటును నియంత్రించడంలో ఈయనది కీలక పాత్ర. వచ్చే ఆర్థిక సంవత్సరానికి మార్గనిర్దేశనం చేయడం వంటివి



### ఎం. నాగరాజు
**(ఫైనాన్షియల్ సర్వీసెస్ సెక్రటరీ)**

ఫైనాన్షియల్ సర్వీస్ సెక్రటరీ ఎం. నాగరాజు తెలుగు వ్యక్తి. ఈయన విద్యాభ్యాసం తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ లో సాగింది. ఈయన 1993 బ్యాచ్ త్రిపుర ఐఏఎస్ అధికారి. ప్రస్తుతం కేంద్ర ఆర్థిక శాఖలో కీలక పదవిలో ఉన్నారు. ఫైనాన్స్, ఇంటర్నేషనల్ ఎకనమిక్ రిలేషన్, ఇండస్ట్రీస్ ఆండ్ కామర్స్, ట్రైబల్ వెల్ఫేర్, హెల్త్ కేర్ విభాగంలో పనిచేసిన అనుభవం ఉంది. బ్యాంకింగ్ రంగం, ఇన్సూరెన్స్, సామాజిక భద్రతా పథకాలపై ఈయన దృష్టి సారిస్తారు. దేశంలో డిజిటల్ చెల్లింపులు, క్రెడిట్ వృద్ధిని పెంచే ప్రణాళికలు ఈయన ఆధ్వర్యంలో జరుగుతాయి. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక అజెండాను ముందుకు తీసుకెళ్లడంలో ఈ విభాగనిదే కీలక పాత్ర



### డాక్టర్ వి. అనంత నాగేశ్వరన్
**(చీఫ్ ఎకనామిక్ అడ్వైజర్)**

బడ్జెట్ 2026 ను రూపొందించే నిర్మలా సీతారామన్ టీంలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. ప్రైవేట్ సెక్టార్ బ్యాంక్స్ సంస్కరణలు, ఎంఎస్ ఎంఈ, ఎగుమతిదారుల వ్యవహారాల్లో ఈయన నిర్ణయాలు తీసుకొంటారు. ప్రపంచ ఆర్థిక పరిస్థితులు భారత మార్కెట్‌పై చూపే ప్రభావాన్ని విశ్లేషించి ప్రభుత్వానికి సలహాలు ఇస్తారు. బడ్జెట్ 2026 రూపకల్పనలో ఈయన చాలా కీలకంగా వ్యవహరిస్తున్నారు. 2022 నుండి అనంత నాగేశ్వరన్ కేంద్ర ఆర్థిక శాఖలో పనిచేస్తున్నారు... చీఫ్ ఎకనమిక్ అడ్వైజర్ గా ఉన్నారు. గత నాలుగు బడ్జెట్స్ లోనూ పాలుపంచుకున్నారు. నాగేశ్వరన్ ఎకనమిక్ సర్వే 2025-26 రూపకల్పనలో పాలుపంచుకున్నారు.

### హల్వా వేడుక, గోప్యత

బడ్జెట్ తయారీలో అత్యంత ఆసక్తికరమైన అంశం 'హల్వా వేడుక'. బడ్జెట్ పత్రాల ముద్రణ ప్రారంభానికి ముందు ఆర్థిక మంత్రిత్వ శాఖలో హల్వా వండి అధికారులకు వడ్డిస్తారు. ఆ తర్వాత, బడ్జెట్ ప్రవేశపెట్టే వరకు ఈ ప్రక్రియలో పాల్గొనే అధికారులు బయటి ప్రపంచంతో సంబంధం లేకుండా నార్త్ బ్లాక్ లోనే ఉంటారు. ఫోన్లు, ఇంటర్నెట్ ఏవీ వారికి అందుబాటులో ఉండవు. దేశ ఆర్థిక రహస్యాలు లీక్ కాకుండా ఉండటానికే ఈ కఠిన నిబంధనలు పాటిస్తారు. రాష్ట్రపతి ఆమోదం పొందిన తర్వాతే ఆర్థిక మంత్రి లోక్‌సభలో బడ్జెట్ ను ప్రవేశపెడతారు. 1924 నుండి 1999 వరకు సాయంత్రం 5 గంటలకు బడ్జెట్ ఇచ్చేవారు. కానీ అటల్ బిహారీ వాజపేయి ప్రభుత్వం ఆ సంప్రదాయాన్ని మార్చి ఉదయం 11 గంటలకు ప్రవేశపెట్టడం మొదలుపెట్టింది. ఈ సారి బడ్జెట్ (దీబస్త్రవ్ 2026) పై సామాన్యుడి నుండి పారిశ్రామికవేత్తల వరకు భారీ అంచనాలు ఉన్నాయి. డిజిటల్‌ఇండియాలో భాగంగా ఇప్పుడు బడ్జెట్ పత్రాలను ముద్రించకుండా 'పేపర్‌లెస్' బడ్జెట్ ను ప్రవేశపెడుతుండటం గమనార్హం. మరి చూడాలి ఈసారి బడ్జెట్ లో ఎలాంటి అంశాలు ఉండబోతున్నాయో!

**వెంకటేశ్వర దాస్**
**సూర్య కల్చరల్ రిపోర్టర్ - విశాఖపట్నం**
**99892 65111**

## టీ20 ప్రపంచ కప్-పాక్ భారీ ప్లాన్

● భారత్‌తో మ్యాచ్ బాయ్‌కాట్ స్కెచ్ ● ఐసీసీ మాస్టర్ స్ట్రోక్తో మారిన డెసిషన్! ● వచ్చే నెల 7 నుంచి ఐసీసీ టీ20 ప్రపంచకప్ ప్రారంభం ● పాక్ పాల్గొనడంపై వీడని ఉత్కంఠ ● పీసీబీ చైర్మన్ మొహ్సిన్ నఖ్వీ కీలక వ్యాఖ్యలు




టీ20 వరల్డ్కప్లో పాకిస్థాన్ పాల్గొనడంపై సందిగ్ధం వీడడం లేదు. ప్రపంచకప్లో పాల్గొనడంపై శుక్రవారం లేదా వచ్చే సోమవారం నాటికి తమ తుది నిర్ణయం ప్రకటిస్తామని పీసీబీ చీఫ్ మొహ్సిన్ నఖ్వీ చెప్పినప్పటికీ, టీ20 వరల్డ్కప్పు లేదా భారత్తో జరిగే కీలక మ్యాచ్ను బహిష్కరించే అవకాశం దాయాది దేశానికి లేదని మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. ఇటీవలే బంగ్లాదేశ్కు మద్దతుగా టీ20 ప్రపంచకప్పు బహిష్కరిస్తామంటూ పాక్ బెదిరింపులకు దిగింది. అయితే ఈ దేశానికి ఆ ఛాన్స్ లేనట్లు తెలుస్తోంది.

పాక్ ప్రధానితో నఖ్వీ భేటీ : కాగా, టీ20 ప్రపంచకప్లో పాల్గొనే విషయమై పీసీబీ ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ సోమవారం పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్తో భేటీ అయ్యారు. ఈ క్రమంలో అన్ని ఆప్షన్లను పాక్ ప్రధాని ముందుంచారు. "పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్తో ఫలప్రదమైన సమావేశం జరిగింది. బంగ్లాదేశ్ విషయంలో ఐసీసీ తీసుకున్న నిర్ణయాన్ని ఆయనకు వివరించాను. అన్ని అవకాశాలనూ ఉపయోగించుకుని, సమస్యను పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. తుది నిర్ణయం శుక్రవారం లేదా వచ్చే సోమవారం తీసుకుంటాం" అని పీసీబీ ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ సోషల్ మీడియా పోస్ట్లో పేర్కొన్నారు.

భారీ స్కెచ్ వేసిన పాకిస్థాన్ : ఆ పోస్టుకు కొన్ని గంటల ముందు, బంగ్లాదేశ్ విషయంలో ఐసీసీ వ్యవహరించిన తీరుకు ప్రతీకారంగా టీ20 ప్రపంచ కప్లో పాకిస్థాన్ జట్టు పాల్గొనడానికి ప్రభుత్వం అనుమతించే అవకాశం లేదని పాకిస్థాన్ మీడియాలో ప్రచారం జరిగింది. ఒకవేళ టోర్నీలో పాల్గొన్నా ఫిబ్రవరి 15న భారత్తో జరిగే గ్రూప్ ఏ మ్యాచ్ను పాక్ బహిష్కరించే అవకాశం ఉందని కథనాలు వచ్చాయి. అయితే తాజాగా వెలువడిన నివేదికల ప్రకారం, ఇలాంటి నిర్ణయాలు పీసీబీకి తీవ్ర నష్టాన్ని మిగిల్చే అవకాశం ఉంది. ఇప్పటికే కుదుర్చుకున్న ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే, పాకిస్థాన్పై కఠిన ఆంక్షలు విధించే అవకాశం ఉందని పీసీబీ వర్గాలకు ఐసీసీ స్పష్టమైన సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. అంతర్జాతీయ టోర్నీల నుంచి సస్పెన్షన్, ఆసియా కప్లో పాల్గొనే హక్కు కోల్పోవడం, పాకిస్థాన్ సూపర్ లీగ్లో ఆడే ఆటగాళ్లకు విదేశీ లీగ్ల కోసం ఇచ్చే ఎన్ఓసీలను నిలిపివేయడం వంటి చర్యలు ఎదురయ్యే ప్రమాదం ఉందని తెలుస్తోంది. మరోవైపు, పాకిస్థాన్ మ్యాచ్లు తమకు అనుకూలంగా ఎంపిక చేసిన వేదికలోనే జరగనున్న నేపథ్యంలో, భారత్తో మ్యాచ్ను లేదా మొత్తం వరల్డ్ కప్పు బహిష్కరించడానికి సరైన కారణాలు లేవన్న అభిప్రాయం కూడా వ్యక్తం అవుతోంది. ఇక మరో కీలక అంశం ఏంటంటే ఒకవేళ పాకిస్థాన్ టోర్నీ నుంచి తప్పుకుంటే, బంగ్లాదేశ్ను మళ్లీ వరల్డ్ కప్కు పిలిచే అంశాన్ని ఐసీసీ పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. అలా జరిగితే, బంగ్లాదేశ్ తమ మొదటి డిమాండ్ ప్రకారం శ్రీలంకలోనే అన్ని మ్యాచ్లు ఆడే అవకాశం దక్కుతుందని, ఇది లాజిస్టిక్గా కూడా పెద్ద సమస్య కాదని సంబంధిత వర్గాలు తెలిపాయి. భారత్, శ్రీలంక వేదికగా టీ20 వరల్డ్ కప్ ఫిబ్రవరి 7- మార్చి 8 వరకు జరగనుంది. అయితే ఈ టోర్నీ నుంచి బంగ్లాదేశ్ వైదొలిగింది. ఆ జట్టు స్థానంలో స్కాట్లాండ్ ఆడనుంది. ఈ క్రమంలో ఈ మెగా టోర్నీ కోసం తమ జట్టును ప్రకటించింది స్కాట్లాండ్. 15 మంది సభ్యులతో కూడిన టీమ్కు రిచీ బెరింగ్టన్ కెప్టెన్గా ఉండనున్నాడు. 2024 ఎడిషన్లో ఆడిన వారిలో 11 మంది ఈసారి కూడా ఛాన్స్ దక్కింది. గ్రూప్ సిలో ఉన్న స్కాట్లాండ్ కోల్కతా వేదికగా ఫిబ్రవరి 7న వెస్టిండీస్, 9న ఇటలీ, 14న ఇంగ్లాండ్ను ఢీకొట్టనుంది. ఫిబ్రవరి 17న ముంబయిలో నేపాల్తో తలపడనుంది. కాగా, ఇప్పటివరకు స్కాట్లాండ్ ఆరుసార్లు (2007, 2009, 2016, 2021, 2022, 2024) ప్రపంచ కప్లో ఆడగా, అత్యుత్తమంగా 2021లో సూపర్-12 దశకు చేరుకుంది.

## టీ20 ప్రపంచకప్లో స్కాట్లాండ్ ఎంట్రీ



బంగ్లాదేశ్ ఐసిసి పురుషుల టి20 ప్రపంచ కప్పు అధికారికంగా బహిష్కరించిన తర్వాత, పాకిస్తాన్కు ఇప్పటికీ సమస్యలు సృష్టిస్తున్నప్పటికీ, స్కాట్లాండ్ అధికారికంగా టోర్నమెంట్లోకి ప్రవేశించింది. ఇది వారి ఐదవ ఎడిషన్ కప్ అవుతుంది, మొదటిది 2016లో. ఈసారి, వారు ఇంగ్లాండ్, వెస్టిండీస్, ఇటలీ మరియు నేపాల్తో గ్రూప్ సిలో విషయాలను ఆసక్తికరంగా మార్చడానికి టోర్నమెంట్లోకి ప్రవేశిస్తారు. స్కాట్లాండ్ యొక్క స్పిన్ మరియు పేస్ కండరాలు బంగ్లాదేశ్ కంటే తక్కువగా ఉన్నాయి మరియు దానిని సూపర్ 8లలోకి సున్నితమైన మార్గంగా పెద్ద జట్లు చూస్తాయి. అయితే, స్కాట్లాండ్ మునుపటి ఆరు టి20 ప్రపంచ కప్లలో పాల్గొంది, 2021లో వారి అత్యంత విజయవంతమైన పరుగుతో, బంగ్లాదేశ్పై విజయంతో సహా వారి ప్రాథమిక గ్రూప్లో అగ్రస్థానంలో నిలిచిన తర్వాత సూపర్ 12 దశకు చేరుకుంది. స్కాట్లాండ్, క్రీడలో ఇప్పటికీ బలహీనంగా ఉన్నప్పటికీ, బ్యాటర్లు రిచీ బెరింగ్టన్ మరియు జార్జ్ మున్సే మరియు బౌలర్లు బ్రాడ్ వీల్ మరియు మార్క్ వాట్ వంటి కొంతమంది అనుభవజ్ఞులైన ఆటగాళ్లను కలిగి ఉంది. విండీస్, పోమ్స్ తో చరిత్ర అంతేకాకుండా, స్కాట్లాండ్ పెద్ద అపజయాల చరిత్రను కలిగి ఉంది, 2022లో రెండుసార్లు ఛాంపియన్స్ అయిన వెస్టిండీస్ను ఓడించి, 2024లో ఆస్ట్రేలియా మరియు ఇంగ్లాండ్ వంటి జట్లను నెట్ రన్ రేట్ కారణంగా నెట్ రన్ రేట్ కారణంగా సూపర్ 8లో తృటిలో దూరమైంది. గ్రూప్ డైనమిక్స్ గ్రూప్ సిలో ఉన్న స్కాట్లాండ్, వెస్టిండీస్, ఇటలీ, ఇంగ్లాండ్ మరియు నేపాల్తో తలపడుతుంది. పూర్తి సభ్య దేశాలతో పోటీపడి ఓడించగల వారి సామర్థ్యం వారిని గ్రూప్ దశను దాటి ముందుకు సాగడానికి బలమైన పోటీదారులను చేస్తుంది. అర్హత లేని జట్లలో ర్యాంకింగ్స్లో వారు "తదుపరి ఉత్తమ జట్టు"గా పరిగణించబడుతున్నారు, ఇది అధిక పోటీ సామర్థ్యాన్ని సూచిస్తుంది. జట్టు అనుభవం మరియు ఇటీవలి విజయాలు వారు గణనీయమైన ప్రభావాన్ని చూపడానికి మరియు వారి 2021 ఉత్తమ ఫలితాన్ని ప్రతిబింబించేలా లేదా మించిపోయేలా చేస్తాయి. ఇప్పటివరకు, బంగ్లాదేశ్ చుట్టూ పరిణామాలు యో-యో చేస్తున్నప్పటికీ, xజజ నుండి ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న పిలుపు శనివారం క్రికెట్ స్కాట్లాండ్ చైర్మన్ విల్ఫ్ వాల్ష్కు వచ్చింది. ఐసీసీ చైర్మన్ జై షా నుండి వచ్చిన కాల్ను నేను స్వాగతించాను, అందులో స్కాట్లాండ్కు ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచ కప్లో ఆడేందుకు ఆహ్వానం అందుతుందని ఆయన ధృవీకరించారు. సిద్ధంగా ఉన్న మా జట్టు తరపున ఈ ఆహ్వానాన్ని అంగీకరించడానికి నేను సంతోషించాను. ఈ అవకాశాన్ని కల్పించినందుకు ఐసీసీకి ధన్యవాదాలు తెలుపుతున్నాము మరియు రాబోయే వారాల్లో భారతదేశంలో ప్రపంచంలోని కొన్ని ఉత్తమ జట్లతో పోటీ పడటానికి ఎదురుచూస్తున్నాము," అని ఆయన ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. యూరోపియన్ రీజినల్ క్వాలిఫైయర్స్లో నాలుగో స్థానంలో నిలిచినప్పటికీ స్కాట్లాండ్ భారతదేశం మరియు శ్రీలంకకు వెళ్లనుంది. ఈ టోర్నమెంట్లో అగ్రస్థానంలో నిలిచిన నెదర్లాండ్స్ మరియు ఇటలీ జట్లు ఇప్పటికే టోర్నమెంట్లో ఉన్నాయి. ఈ గ్రూప్లో ఇంగ్లాండ్ కూడా ఉంది, వారితో స్కాట్స్కు చాలా కాలంగా వైరం ఉంది. ఒక ఆసక్తికరమైన మ్యాచ్ అవుతుంది.

# టీ20 వరల్డ్ కప్ 2026

● టీమ్ఇండియా నుంచి అరంగేట్రం చేయబోతున్న ఐదుగురు 'యంగ్' గన్స్! ● డిఫెండింగ్ ఛాంపియన్గా బరిలోకి దిగుతున్న టీమ్ఇండియా ● వరల్డ్ కప్ జట్టులో మొదటిసారి చోటు దక్కించుకున్న యువ ఆటగాళ్లు ● రోహిత్, విరాట్ వంటి దిగ్గజాల రిటైర్మెంట్ తర్వాత జట్టులో భారీ మార్పులు




ప్రపంచ క్రికెట్?లో టీ20 వరల్డ్ కప్ అంటేనే ఒక హైవోల్టేజ్ ఎమోషన్. ముఖ్యంగా డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో టీమ్ఇండియా బరిలోకి దిగుతుంటే ఆ క్రేజ్ వేరే లెవల్?లో ఉంటుంది. రోహిత్, విరాట్, జడేజా వంటి దిగ్గజాలు తప్పుకున్నాక టీమ్ఇండియా ఒక కొత్త రూపాన్ని సంతరించుకుంది. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో, గౌతమ్ గంభీర్ కోచింగ్?లో కుర్రాళ్లు దుమ్ములేపుతున్నారు. అయితే ఈసారి జరగబోయే 2026 మెగా టోర్నీలో కొందరు ఆటగాళ్లు తమ అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. ఇప్పటివరకు వరల్డ్ కప్ ఆడని ఆ ఐదుగురు యంగ్ గన్స్పైనే అందరి ఫోకస్ పడింది. వీరంతా ఐపీఎల్, అంతర్జాతీయ టీ20ల్లో ఇప్పటికే తమ మార్కును చాటారు. ఇప్పుడు అతిపెద్ద వేదికపై తమ సత్తా నిరూపించుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. ఆ వివరాల్లోకి వెళితే!

### అభిషేక్ శర్మ ఓపెనింగ్‌లో విధ్వంసం



పంజాబ్ నుంచి వచ్చిన లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్ ప్రస్తుతం టీమ్ఇండియాలో ఒక సెన్సేషన్. ఐసీసీ టీ20లో అతడిదే మొదటి ర్యాంక్. జింబాబ్వేపై సెంచరీ కొట్టినప్పటి నుంచి అభిషేక్ శర్మ వెనక్కి తిరిగి చూసుకోలేదు. ఇప్పటివరకు ఆడిన అంతర్జాతీయ మ్యాచ్ల్లో 1115 పరుగులు చేసి తన సత్తా చాటాడు. ముఖ్యంగా 188పైగా స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేయడం అంటే మామూలు విషయం కాదు. పవర్‌ప్లేలో ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలు చూపించడం ఇతనికి వెన్నతో పెట్టిన విద్య. డిఫెండింగ్ ఛాంపియన్ ఇండియాకు మెరుపు ఆరంభాలు ఇవ్వడంలో అభిషేక్ కీలక పాత్ర పోషించనున్నాడు. అమృత్?సర్ నుంచి వచ్చిన ఈ కుర్రాడు ఓపెనర్?గా బరిలోకి దిగి భారీ స్కోర్లు సాధిస్తాడని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. వరల్డ్ కప్ వేదికపై ఈ యువ కెరటం ఎలాంటి విధ్వంసం సృష్టిస్తాడో చూడాలని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

### వాషింగ్టన్ సుందర్ ఆల్‌రౌండర్ పవర్



చాలా కాలంగా జట్టులో ఉన్నా వాషింగ్టన్ సుందర్కు ఇది మొదటి టీ20 వరల్డ్ కప్ కావడం విశేషం. బ్యాటింగ్‌లోనూ బౌలింగ్‌లోనూ తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. కేవలం పవర్?ప్లేలో బౌలింగ్ చేయడమే కాదు, అవసరమైనప్పుడు మిడిల్ ఓవర్లలో వికెట్లు తీయడంలోనూ దిట్ట. 58 మ్యాచ్‌ల్లో 51 వికెట్లు తీసి ఎకానమీని కంట్రోల్ చేయడంలో సక్సెస్ అయ్యాడు. ముఖ్యంగా ప్రత్యర్థి జట్టులో లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్లు ఎక్కువగా ఉన్నప్పుడు సుందర్ తో వారిని కట్టడి చేస్తున్నారు. బ్యాటింగ్‌లో కూడా మునుపటి కంటే చాలా మెరుగయ్యాడు. లోయర్ ఆర్డర్?లో వచ్చి వేగంగా పరుగులు రాబట్టడంలో సుందర్ కీలకం కానున్నాడు. ఈ 26 ఏళ్ల ఆల్‌రౌండర్ తన అనుభవంతో ఇండియాకు రెండోసారి కప్పు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాడని విశ్లేషకులు భావిస్తున్నారు. అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో కీలక మ్యాచ్‌లు ఆడిన అనుభవం ఇతనికి ఈ మెగా టోర్నీలో కలిసి వస్తుంది.

### రింకూ సింగ్ ఫినిషర్ ఆఫ్ ది ఇయర్



రింకూ సింగ్ పేరు వింటేనే స్టేడియంలో అరుపులు వినిపిస్తాయి. గత వరల్డ్ కప్‌లో స్టాండ్‌బై ప్లేయర్‌గా వెళ్లిన రింకూ ఈసారి ఏకంగా మెయిన్ స్క్వాడ్?లో చోటు సంపాదించాడు. 35 టీ20ల్లో 42 సగటుతో 550 పరుగులు చేయడం అంటే అది రింకూకే సాధ్యం. దాదాపు 162 స్ట్రైక్ రేట్‌తో చివర్లో వచ్చి మ్యాచ్‌లను ఫినిష్ చేయడంలో ఇతను మొనగాడు. అయితే జట్టులో ఆల్‌రౌండర్లకే ప్రాధాన్యత ఇస్తుండటంతో తుది జట్టులో అవకాశం రావడం కొంచెం కష్టమే అనిపిస్తోంది. కానీ గంభీర్, సూర్యకుమార్ ఈ 'లిటిల్ మాస్టర్' పై నమ్మకం ఉంచారు. ఒత్తిడిలో కూడా కూల్‌గా బ్యాటింగ్ చేసి సిక్సర్ల వర్షం కురిపించే రింకూ, ఇండియాకు మరో వరల్డ్ కప్ తెస్తాడనే నమ్మకం అందరిలో ఉంది. ఉత్తరప్రదేశ్ నుంచి వచ్చిన ఈ కుర్రాడు తన హార్డ్ వర్క్ తో ఈ స్థాయికి చేరుకున్నాడు. టీమ్ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు రింకూ ఇచ్చే ఫినిషింగ్ టచ్ టీమ్ఇండియాకు వెన్నెముకగా మారుతుంది.

### హర్షిత్ రాణా స్పీడ్‌గన్



కోల్‌కతా నైట్ రైడర్స్ తరపున అద్భుత ప్రదర్శన చేసిన హర్షిత్ రాణా ఇప్పుడు వరల్డ్ కప్ స్టేజీపై మెరవబోతున్నాడు. గంభీర్ కోచింగ్‌లో రాటుదేలిన ఈ 24 ఏళ్ల ఫాస్ట్ బౌలర్ 145 కిలోమీటర్ల వేగంతో బంతులు విసరగలడు. ఇప్పటివరకు ఆరు మ్యాచ్‌ల్లో ఏడు వికెట్లు తీసినా, ఎకానమీ విషయంలో కొంచెం మెరుగుపడాల్సి ఉంది. కానీ డెత్ ఓవర్లలో యార్కర్లు వేయడం, అవసరమైతే బ్యాటింగ్‌లో కూడా మెరుపులు మెరిపించడం ఇతని ప్రత్యేకత. బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్ వంటి సీనియర్ల నీడలో హర్షిత్ మరిన్ని మెలకువలు నేర్చుకుంటున్నాడు. ఆరంభంలో కొంచెం వివాదాలు ఎదుర్కొన్నా, తన బౌలింగ్?తోనే అందరి నోళ్లు మూయించాలని చూస్తున్నాడు.

### తిలక్ వర్మ డిపేండబుల్ బ్యాటర్




తెలుగు కుర్రాడు తిలక్ వర్మ ఈ లిస్టులో ఉండడం మరో హైలెట్. ఇటీవల వృషణాల సమస్య వల్ల సర్జరీ చేయించుకున్నా, వరల్డ్ కప్ నాటికి కోలుకుంటాడని అందరూ నమ్ముతున్నారు. సౌత్ ఆఫ్రికా గడ్డపై బ్యాక్ టు బ్యాక్ సెంచరీలు కొట్టి తనలో ఎంత టాలెంట్ ఉందో ప్రపంచానికి చాటిచెప్పాడు. గతేడాది పాకిస్థాన్?తో జరిగిన ఆసియా కప్ ఫైనల్‌లోనూ కీలక ఇన్నింగ్స్ ఆడాడు. టీమ్ఇండియా మిడిల్ ఆర్డర్‌లో తిలక్ ఒక నమ్మదగ్గ బ్యాటర్‌గా ఎదిగాడు. టెక్నిక్ పరంగానూ, మానసికంగానూ చాలా బలంగా ఉండే తిలక్, ఒత్తిడిలో కూడా పరుగులు రాబట్టగలడు. 20 జట్ల టోర్నమెంట్‌లో ఇండియాను గెలిపించడానికి తిలక్ వర్మ బ్యాట్ ఝులిపించడం చాలా అవసరం.

## న్యూయార్క్‌లో రోనిత్ కార్కీకి సత్కారం




ఉత్తరాఖండ్కు చెందిన ఒక యువకుడిని భారతదేశ 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా న్యూయార్క్లోని భారత రాయబార కార్యాలయం సత్కరించింది. టెన్నిస్లో అతను సాధించిన విజయాలకు, ముఖ్యంగా 2025 వింబుల్డన్ బాయ్స్ సింగిల్స్ ఫైనల్లో రన్నరప్గా నిలిచి చూపిన అద్భుత ప్రదర్శనకు గాను రోనిత్ కర్కికి ఈ గుర్తింపు లభించింది. అతని తండ్రి త్రిలోక్ కర్కికి న్యూయార్క్లోని భారత కాన్సుల్ జనరల్ బినయ శ్రీకాంత్ ప్రధాన్ ఈ అవార్డును ప్రదానం చేశారు. కర్కి కుటుంబం యునైటెడ్ స్టేట్స్లోని న్యూజెర్సీలో నివసిస్తోంది. వారి స్వస్థలం ఉత్తరాఖండ్లోని పితోరాగఢ్ జిల్లా. రోనిత్ యునైటెడ్ స్టేట్స్ తరపున టెన్నిస్ ఆడతాడు. న్యూయార్క్లోని భారత రాయబార కార్యాలయం రోనిత్ కర్కికి అందించిన ప్రశంసాపత్రంలో, "క్రీడ పట్ల అతని నిబద్ధత, పట్టుదల, నైపుణ్యం మరియు శ్రేష్ఠత కోసం నిరంతర అన్వేషణ అతనికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఔత్సాహిక క్రీడాకారులకు స్ఫూర్తిగా గుర్తింపు తెచ్చిపెట్టింది మరియు భారతీయ అమెరికన్ సమాజానికి అపారమైన గర్వాన్ని తీసుకువచ్చింది" అని పేర్కొంది. ముంబైలో నివసిస్తున్న రోనిత్ మామ భరత్ కర్కి, తన మేనల్లుడి విజయాలపై ఆనందం వ్యక్తం చేశారు. రోనిత్ అమ్మమ్మ ప్రస్తుతం యునైటెడ్ స్టేట్స్లో ఉందని ఆయన ఈటీవీ భారత్కు తెలిపారు. ఖూూా ఖ18 నేషనల్స్ చూడటానికి రోనిత్ ఆమెను ఆహ్వానించాడు. "ఫైనల్ గెలిచిన తర్వాత, రోనిత్ ఆమెతో కలిసి ఒక అందమైన ఫోటో దిగాడు," అని ఆయన చెప్పారు. జనవరి 2025లో రోనిత్ తన భాగస్వామి జాక్ సాటర్ఫీల్డ్తో కలిసి జూనియర్ జీ300 బారన్క్విల్లా డబుల్స్ టైటిల్ను గెలుచుకున్నాడు. జూన్ 2025లో, అతను రోలాండ్ గారోస్ జూనియర్ ఛాంపియన్షిప్ల రెండో రౌండ్కు చేరుకున్నాడు. అంతకుముందు అతను 2023 ఖూూా వింటర్ నేషనల్స్ ఫర్ బాయ్స్ 18 మరియు 2024 ఈస్టర్ బౌల్ బాయ్స్ 18 డబుల్స్లో గోల్డ్ బాల్ గెలుచుకున్నాడు. యునైటెడ్ స్టేట్స్లోని స్టాన్ఫోర్డ్ విశ్వవిద్యాలయం నుండి పట్టభద్రుడైన రోనిత్, ఏప్రిల్ 28, 2025న తన కెరీర్లో అత్యుత్తమ ర్యాంక్ 49ని సాధించాడు. అతని అత్యధిక (అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య) జూనియర్ ర్యాంకింగ్ ప్రపంచ నెం. 18. 2025 వింబుల్డన్ బాయ్స్ సింగిల్స్ టెన్నిస్ టోర్నమెంట్ ఫైనల్కు చేరుకోవడం ద్వారా అతను ఈ ఘనతను సాధించాడు. రోనిత్ ఖ-14, 16, 18 విభాగాలలో ఖూ జాతీయ ఛాంపియన్గా నిలిచాడు. అతను ఖూూా అండర్ 18 జాతీయ ఛాంపియన్ కూడా. ఈ విజయాన్ని అతను తన కుటుంబానికి అంకితం చేశాడు. తన అమ్మమ్మతో కలిసి ఫోటోకు పోజు ఇస్తూ, అతను ఈ అవార్డుకు తన కుటుంబాన్ని కారణమని పేర్కొన్నాడు. అతను ఈ విద్యా సంవత్సరానికి హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో చేరాడు. కార్కీ కుటుంబం ఉత్తరాఖండ్లోని పితోరాగఢ్ జిల్లాలోని పంఖు ప్రాంతంలోని జబుకా గ్రామానికి చెందినది. 17 ఏళ్ల అమెరికన్ టెన్నిస్ ఆటగాడిగా, రోనిత్ అంతర్జాతీయ జూనియర్ లాన్ టెన్నిస్ సర్క్యూట్లో సంచలనం సృష్టించాడు. అతని తండ్రి, త్రిలోక్ సింగ్ కార్కీ మరియు తల్లి, కంచన్ కార్కీ, ఇద్దరూ ఇంజనీర్లు. ఈ కుటుంబం యునైటెడ్ స్టేట్స్కు వలస వెళ్ళింది, అక్కడే రోనిత్ జన్మించాడు. అతని అక్క, నయోమి కార్కీ కూడా యునైటెడ్ స్టేట్స్ తరపున జూనియర్ స్థాయి టెన్నిస్ ఆడుతుంది.

## టి20 ప్రపంచకప్‌కు ఉత్సాహంగా విండీస్

వెస్టిండీస్ జట్టు పూర్తి ఉత్సాహంతో ఐసిసి పురుషుల టి20 ప్రపంచ కప్ 2026లోకి అడుగుపెట్టనుంది -- ఇది ఒకప్పటి విండీస్ జట్లను తలపించే జట్టు, ఇందులో విధ్వంసకర బ్యాటింగ్, అంతకంటే వేగవంతమైన పేస్ బౌలింగ్, మరియు టోర్నమెంట్లో వారిని ముందుకు నడిపించగల బహుళ ఆల్రౌండర్ ఎంపికలు ఉన్నాయి. 2024 జట్టు నుండి ఏకంగా 11 మంది ఆటగాళ్లను తిరిగి తీసుకువస్తూ, ఈసారి షాయ్ హోప్ రూపంలో వేరే కెప్టెన్తో, వేగవంతమైన బౌలర్లకు పుట్టినిల్లైన ఈ దేశానికి చెందిన ఆటగాళ్లు, రెండుసార్లు టి20 ప్రపంచ కప్ ఛాంపియన్లు, సుప్రసిద్ధ మరియు నిరూపితమైన ఆల్రౌండర్లు రోస్టన్ చేజ్, జాసన్ హోల్డర్, షెర్ఫేన్ రూథర్ఫోర్డ్ మరియు రొమారియో షెపర్డ్లపై మరోసారి తమ నమ్మకాన్ని ఉంచారు. గాయం కారణంగా గత ఎడిషన్కు దూరమైన హోల్డర్, ఉపఖండ పరిస్థితులు స్పిన్కు అనుకూలంగా ఉన్నప్పటికీ, బరిలోకి దిగడానికి ఉత్సాహంగా ఉన్నాడు. సన్నాహాలు మాస్టర్ విధ్వంసక ఆటగాడు క్రిస్ గేల్ శకం నుండి చాలా దూరంగా వచ్చిన విండీస్ జట్టు, ప్రపంచ కప్కు ముందు జరిగిన మూడు మ్యాచ్ల టి20 సిరీస్లో ఆఫ్ఘనిస్తాన్ చేతిలో 2-1 తేడాతో ఓడిపోయిన చేదు జ్ఞాపకాన్ని వెనుకకు వదిలివేయనుంది. కోల్కతాకు చేరుకుని తమ విధిని నిర్ణయించుకోవడానికి ముందు, దక్షిణాఫ్రికాపై తమ బ్యాటింగ్తో సత్తా చాటి ఈ ఓటమిని పూడ్చుకోవాలని వారు చూస్తున్నారు. హోప్ బృందం గ్రూప్ సిలో ఉంది, ఇది బంగ్లాదేశ్ టి20 ప్రపంచ కప్ నుండి నిష్క్రమించడం వల్ల ప్రభావితమైంది. ఇంగ్లాండ్, నేపాల్, ఇటలీ మరియు ఇప్పుడు స్కాట్లాండ్తో తలపడనున్న ఈ జట్టు, స్కాటిష్ జట్టు ప్రవేశంతో పరిస్థితులు సులభతరం కావడంతో సూపర్ 8కి చేరుకోగలదు. యాదృచ్ఛికంగా, వారు ఫిబ్రవరి 7న ఈడెన్ గార్డెన్స్లో స్కాట్లాండ్తో ఆడటం ద్వారా తమ ప్రచారాన్ని ప్రారంభించనున్నారు. ముఖ్యమైన జట్టు నిర్ణయాలు 2024 కెప్టెన్ రోవ్మన్ పావెల్ స్థానంలో 16 వన్డే సెంచరీల అనుభవం ఉన్న మరియు అద్భుతమైన బ్యాట్స్మన్ అయిన షాయ్ హోప్ను నియమించడం అనేది విశ్లేషణాత్మక మరియు డేటా ఆధారిత విధానంపై తీసుకున్న నిర్ణయం. పావెల్ జట్టులో కొనసాగుతున్నాడు, ఇది విండీస్ బోర్డుకు అతనిపై ఉన్న గౌరవాన్ని చూపిస్తుంది. కెప్టెన్ ప్రొఫైల్కు దగ్గరగా ఉన్న ఈ జట్టులో, హోప్ గత సంవత్సర కాలంగా కెప్టెన్గా బాధ్యతలు చేపట్టి స్థిరమైన అడుగులు వేయడం ద్వారా తన ఉనికిని చాటుకున్నాడు. ఆఫ్ఘనిస్తాన్తో జరిగిన ఇటీవలి టి20 సిరీస్కు దూరమైన అతను, ఇప్పుడు జట్టుకు నాయకత్వం వహించడానికి తిరిగి వచ్చాడు. "ఇది అనుభవజ్ఞులైన ఆటగాళ్ల బృందం, మరియు ఈ పరిస్థితులలో ఆడటం మాకు కొత్తేమీ కాదు. బ్యాటింగ్లో మాకు తగినంత శక్తి మరియు నైపుణ్యం ఉంది మరియు ఏ రోజునైనా పరిస్థితులకు అనుగుణంగా మారగల నాణ్యమైన బౌలర్లు ఉన్నారు, వారు మాకు పోటీ పడటానికి మరియు మ్యాచ్లను స్థిరంగా గెలవడానికి సహాయపడతారు" అని అతను జట్టు ప్రకటన తర్వాత విలేకరులతో అన్నారు. పేస్మన్ అల్జారి జోసెఫ్ గాయం కారణంగా తప్పిపోయినప్పటికీ, సెలెక్టర్లు అనుభవజ్ఞులైన ప్రచారకర్తలపై కూడా తమ పందెం వేశారు. బ్యాటింగ్ లోతుపై దృష్టి సారించి, ఉపఖండ పరిస్థితులకు తగిన బహుముఖ ఆటగాళ్లను ఎంచుకోవడం కీలక నిర్ణయాలలో ఒకటి. జట్టు విశ్లేషణ విండీస్



వైవిధ్యంతో ఉంది, ఇది వారికి గొప్ప ఎంపికలను మరియు షిమ్రాన్ హెట్మైర్, రోవ్మన్ పావెల్ మరియు షెర్ఫేన్ రూథర్ఫోర్డ్ వంటి పవర్ హిట్టర్ల బ్యాట్లలో గాలిని ఉంచే బ్యాటింగ్ లోతును ఇస్తుంది. మిడిల్ ఆర్డర్ బ్యాట్ క్రమబద్ధీకరించబడింది మరియు బ్యాటింగ్తో పాటు హోల్డర్ వంటి బౌలింగ్ ఆల్ రౌండర్లతో టెయిల్ పొడవుగా ఉండటంతో, పించ్ హిట్టర్లు సంతోషంగా మరియు సహజంగా పెద్దదిగా వెళ్లవచ్చు. సిక్స్-ప్యాక్ గయానీస్ కనెక్ట్ జట్టులో ఉన్న ఆరుగురు గయానీస్ ఆటగాళ్లలో బిగ్-హిట్టింగ్ బ్యాటర్ క్వెంటిన్ సాంప్సన్ కూడా ఉన్నాడు. ఫాస్ట్ బౌలర్ షమర్ జోసెఫ్, ఎడమచేతి వాటం స్పిన్నర్ గుడకేష్ మోటీ మరియు ఆల్ రౌండర్లు షెర్ఫేన్ రూథర్ఫోర్డ్ మరియు రొమారియో షెపర్డ్ ఉన్నారు.

సూర్య సినిమా

### శరవేగంగా నిర్మాణాంతర కార్యక్రమాలు జరుపుకుంటున్న

# 'ఉస్తాద్ భగత్ సింగ్'



తెలుగు సినీ ప్రియులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రం కీలకమైన పోస్ట్ ప్రొడక్షన్ దశలోకి ప్రవేశించింది. శుభ ముహూర్తంలో డబ్బింగ్ పనులు ప్రారంభమయ్యాయి. తన శక్తివంతమైన రచన, మాస్ మెచ్చే సంభాషణలకు పేరుగాంచిన హరీష్ శంకర్ ను అభిమానులు ముద్దుగా 'కల్ట్ కెప్టెన్' అని పిలుస్తారు. ఆ పేరుకి తగ్గట్టుగానే 'ఉస్తాద్ భగత్ సింగ్'ను కల్ట్ చిత్రంగా మలచడానికి శాయశక్తులా కృషి చేస్తున్నారు. ప్రస్తుతం నిర్మాణాంతర కార్యక్రమాలను దర్శకుడు హరీష్ శంకర్ వేగంగా ముందుకు తీసుకెళ్తున్నారు. సినిమా అనుభూతిని మరో స్థాయికి తీసుకెళ్లేలా.. ప్రేక్షకుల్ని ఉర్రూతలూగించే, ప్రేక్షకుల చేత ఈలలు వేయించే సంభాషణలకు ఈ చిత్రం హామీ ఇస్తుంది. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ త్వరలో డబ్బింగ్ కార్యక్రమాలలో పాల్గొననున్నారు. ఇది అభిమానులలో, సినీ ప్రేమికులలో మరింత ఉత్సాహాన్ని పెంచుతుంది. 'గబ్బర్ సింగ్' వంటి సంచలన విజయం తరువాత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, దర్శకుడు హరీష్ శంకర్ కలయికలో రూపొందుతోన్న చిత్రం కావడంతో 'ఉస్తాద్ భగత్ సింగ్'పై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. మైత్రి మూవీ మేకర్స్ పతాకంపై నిర్మాతలు నవీన్ యెర్నేని, రవి శంకర్ యలమంచిలి ఎక్కడా రాజీ పడకుండా ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

### మాటల కంటే ఎక్కువ మాట్లాడిన నిశ్శబ్దం

# 'గాంధీ టాక్స్'



క్యూరియస్ డిజిటల్ ప్రైవేట్ లిమిటెడ్, పింక్మూన్ మెటా స్టుడియోస్, మూవీ మిల్ ఎంటర్టైన్మెంట్తో కలిసి జీ స్టూడియోస్ రూపొందిస్తోన్న మూవీ 'గాంధీ టాక్స్' ట్రైలర్ విడుదలైంది. రొటీన్గా మనం చూసే సాంప్రదాయలను బద్దలు కొడుతూ, ధైర్యంగా వైవిధ్మ్యైన కథనాలకు, కంటెంట్కు ప్రాధాన్యమిచ్చే సినిమాలపై జీ స్టూడియోస్కున్న నమ్మకాన్ని ఈ సినిమా బలంగా చూపిస్తోంది.సాధారణంగా సినీ పరిశ్రమ అంటే శబ్దాలు, హంగామా ఉంటుంది. కానీ వీటికి భిన్నంగా 'గాంధీ టాక్స్' నిశ్శబ్దంగా, ఆత్మ విశ్వాసంతో ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ట్రైలర్లో ఎలాంటి డైలాగ్స్ లేవు. అయినప్పటికీ బలమైన దృశ్యాలు, భావోద్వేగంతో నిండిన నిశ్శబ్దం అన్నీ చాలా విషయాలను చెబుతున్నాయి. ప్రేక్షకులు సినిమాను చెవులతోనే కాదు.. మనసుతో వినాలని ఇచ్చిన స్టేట్మెంట్లా ఇది మనకు కనిపిస్తోంది.గాంధీ టాక్స్ చిత్రంలో విజయ్ సేతుపతి, అరవింద్ స్వామి, అదితి రావు హైదరి, సిద్ధార్థ్ జాధవ్ లాంటి అద్భుతమైన నటీనటులు కీలక పాత్రల్లో కనిపించారు. ట్రైలర్ చూస్తే భావోద్వేగాలను, మానసిక సంఘర్షణలను వారి తమ నటనతో కనపరిచారు. మాటలు లేనప్పటికీ వారి పాత్రలను పోషించటం.. వారి హావభావాలు కథలో ప్రధానంగా ఆకట్టుకుంటున్నాయి.





# 'మర్దానీ3'తో

## రాణీ ముఖర్జీ 30 ఏళ్ల ఐకానిక్ సినీ లెగసీ సెలబ్రేషన్స్

బాలీవుడ్ సూపర్స్టార్ రణ్బీర్ కపూర్ తన ఇష్టమైన నటి రాణీ ముఖర్జీ 30 వసంతాల ప్రస్థానాన్ని మర్దానీ 3 సినిమాతో సెలబ్రేట్ చేయటానికి భారతీయ సినీ పరిశ్రమ కలిసి ముందుకు రావటం చూసి చాలా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. రణ్బీర్ కపూర్ డెబ్యూ మూవీ సావరియాలో రాణీ ముఖర్జీతో కలిసి నటించారు.ఈ సందర్భంగా రణ్బీర్ కపూర్ మాట్లాడుతూ "రాణీ ముఖర్జీ సావరియా చిత్రంలో నాతో కలిసి నటించారు. నేనెంతో కష్టపడి నటించానని నాకు చెప్పి ప్రోత్సహించిన మొదటి వ్యక్తి తనే. నాకు, ఆమె జరిగిన సంభాషణను నేను మరచిపోలేను.నాకు అవసరమైన సమయంలో ఆమె మాటలు నాలో ఆత్మ విశ్వాసాన్ని నింపాయి. నేను ఆమెను దగ్గరగా గమనించాను. నేను ఆమె వర్క్ను చాలా దగ్గరగా గమనించాను. ఆమె గ్రేస్, ఛార్మ్, తెలివితేటలకు ముగ్ధుడినయ్యాను. రాణీ ముఖర్జీ తన 30 ఏళ్ల సినీ ప్రయాణాన్ని సెలబ్రేట్ చేసుకోవటం నిజంగా అద్భుతం. ఆమె ఎప్పటికీ ప్రత్యేకమైన వ్యక్తిగా నేను భావిస్తాను. భారతదేశంలోని గొప్ప నటీమణుల్లో ఆమె ఒకరు.మన ఇండస్ట్రీ ఏంటో ఆమె తన పనితనంతో నిర్వచించారు. ఆమె ఎంచుకునే సినిమాలు, పాత్రలు ఇప్పుడు స్క్రీన్పై మహిళలను చూపించే విధానాన్ని మార్చాయి.

# "రణబాలి" టైటిల్

### గ్లింప్స్ రిలీజ్



విజయ్ దేవరకొండ, రశ్మిక మందన్న జంటగా రాహుల్ సంకృత్యన్ దర్శకత్వంలో టీ సిరీస్ సమర్పణలో ప్రెస్టీజియస్ బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న క్రేజీ మూవీకి "రణబాలి" అనే టైటిల్ ను ఖరారు చేశారు. టైటిల్ గ్లింప్స్ విడుదలతో పాటు సినిమా రిలీజ్ డేట్ ను కూడా అనౌన్స్ చేశారు. ఈ సినిమా సెప్టెంబర్ 11న వరల్డ్ వైడ్ గ్రాండ్ రిలీజ్ కు రాబోతోంది. "రణబాలి" సినిమాను ప్రొడ్యూసర్స్ నవీన్ యెర్నేని, వై రవిశంకర్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ఈ సినిమా గ్లింప్స్ లో రణబాలి అనే యోధుడి పాత్రలో విజయ్ దేవరకొండ కనిపించిన తీరు ఆకట్టుకుంటోంది. తన మాతృభూమి కోసం ప్రాణాలు ఒడ్డి పోరాడే రణబాలి పాత్రలో విజయ్ ఒదిగిపోయారు. హీరోయిన్ రశ్మిక మందన్న జయమ్మగా కనిపించింది. ప్రతినాయకుడు సర్ థియోడోర్ హెక్టార్ పాత్రలో 'మమ్మీ' సినిమా ఫేమ్ నటుడు ఆర్నాల్డ్ వోస్లూ నటించారు. పచ్చటి పైరులతో అలరారే మన గ్రామసీమలను బ్రిటీష్ క్రూర పాలకులు కరువు ప్రాంతాలుగా ఎలా మార్చారో ఈ గ్లింప్స్ లో బాధాకరంగా చూపించారు. ఆర్థికంగా పీల్చిపిప్పి చేస్తూ మన సమాజంలో హిట్లర్ ఊచకోతను మించిన మారణహోమాన్ని బ్రిటీషర్స్ ఎలా సృష్టించారో గ్లింప్స్ రిఫ్లెక్ట్ చేసింది. బ్రిటీష్ అధికారిని గుర్రానికి కట్టి రైల్వే ట్రాక్ పై రణబాలి ఈడ్చుకుంటూ వెళ్లే సీన్ గ్లింప్స్ కు హైలైట్ గా నిలుస్తోంది. 19వ సెంచరీ నేపథ్యంతో 1854 నుంచి 1878 మధ్య బ్రిటీష్ పాలనా కాలంలో జరిగిన యదార్థ చారిత్రక సంఘటనల ఆధారంగా భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ గా "రణబాలి" సినిమా రూపొందుతోంది.

# మోహన్ బాబుకు గవర్నర్ ఎక్సలెన్సు అవార్డు

గణతంత్ర దినోత్సవం సందర్భంగా కోల్కత్తాలోని లోక్ భవన్లో జరిగిన కార్యక్రమంలో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నుండి ప్రతిష్టాత్మక గవర్నర్ అవార్డు ఆఫ్ ఎక్సలెన్సును లెజెండరీ యాక్టర్ డా. ఎం. మోహన్ బాబు అందుకున్నారు. గౌరవనీయులైన పశ్చిమ బెంగాల్ గవర్నర్ ఈ అవార్డును విశిష్ట అతిథుల మధ్య ప్రదానం చేశారు. తరువాత సాంప్రదాయ ఎట్ హోమ్ రిసెప్షన్ జరిగింది. ఈ కార్యక్రమంలో మోహన్ బాబు కుమారుడు, మా అధ్యక్షుడు విష్ణు మంచు, మా కోశాధికారి శివ బాలాజీ సందడి చేశారు. ప్రస్తుతం భారతదేశం అంతటా తెలుగు సినిమా ప్రభావం కనిపిస్తోంది. ఈ క్రమంలో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఒక తెలుగు నటుడికి ఇటువంటి గౌరవాన్ని ప్రదానం చేయడం ఓ ప్రత్యేక చరిత్రను సృష్టించినట్టుగా నిలిచింది. మోహన్ బాబు 50 సంవత్సరాల సినీ జీవితంలో కళామతల్లికి చేసిన సేవ, అట్టడుగు స్థాయి నుండి భారతదేశం గర్వించదగ్గ నటుడిగా ఎదగడం, విద్య, దాతృత్వంలో సమాజంపై చెరగని ముద్ర వేయడం గురించి అందరికీ తెలిసిందే. ఆయన సినీ, వ్యక్తిగత జీవితం, పాటించే క్రమశిక్షణ లక్షలాది మందికి స్ఫూర్తినిస్తుంది.



## క్యాట్ ఫస్ట్ లుక్ లాంచ్ చేసిన పెద్ది డైరెక్టర్



విఆర్జిఆర్ మూవీస్ బ్యానర్ పై వై. గంగాధర్ ఐపిఎస్ సమర్పణలో, రజని గొంగటి నిర్మాతగా నూతన దర్శకుడు జి.వి. నాయుడు దర్శకత్వం వహించిన చిత్రం " జూ ".... ఫస్ట్ కాపీ రెడీ చేసుకుని త్వరలో రిలీజ్ కాబోతున్న ఈ చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్ ని ప్రముఖ దర్శకులు బుచ్చి బాబు సోమవారం హైదరాబాద్ లో విడుదల చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు బుచ్చిబాబు మాట్లాడుతూ.. ఇప్పుడే జూ మూవీ పోస్టర్ లాంచ్ చేసాము, దర్శకుడు కమ్ యాక్టర్ జి.వీ నాయుడు నాకు ఎప్పటినుంచో తెలుసు, జూ స్టోరీ కూడా చెప్పారు. వినూత్నంగా చాలా ఇంట్రెస్టింగ్ గా అనిపించింది. ఈ సినిమా పెద్ద హిట్ అవ్వాలని అందరికి పేరు తీసుకురావాలని, త్వరలో విడుదలకు సిద్ధమైన ఈ సినిమాని అందరూ ఆదరించాలని కోరుకుంటున్నాను.

## జనవరి 30న క్రైమ్ థ్రిల్లర్ 'జమాన'



సూర్య శ్రీనివాస్, సంజీవ్ కుమార్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'జమాన'. భాస్కర్ జక్కుల దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. తేజస్వి అడప నిర్మాత. ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ కార్యక్రమం ఘనంగా జరిగింది. చిత్ర యూనిట్ సభ్యులతో పాటు హీరో ఆకాష్ పూరి ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా హీరో ఆకాష్ పూరి మాట్లాడుతూ...జమాన ట్రైలర్ బాగుంది, చిత్ర యూనిట్ సభ్యులందరికి బెస్ట్ విషెస్ తెలుపుతున్నాను, మంచి కాన్సెప్ట్ తో జనవరి 30న విడుదల కాబోతున్న ఈ మూవీని అందరూ థియేటర్స్ లో చూసి సక్సెస్ చెయ్యాలని కోరుకుంటున్నాను, క్రైమ్ అండ్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ తో వస్తోన్న ఈ సినిమా అందరికి మంచి పేరు తెచ్చిపెట్టాలనుకున్తున్నాను అన్నారు.

# 'ఓం శాంతి శాంతి శాంతి'

### ఫ్యామిలీతో కలిసి ఎంజాయ్ చేసే సినిమా- తరుణ్ భాస్కర్



మల్టీ ట్యాలెంటెడ్ తరుణ్ భాస్కర్ లీడ్ రోల్ లో నటిస్తున్న హిలేరియస్ విలేజ్ కామెడీ ఎంటర్ టైనర్ 'ఓం శాంతి శాంతి శాంతిః. ఈషా రెబ్బా హీరోయిన్ గా నటిస్తున్నారు. ఎ.ఆర్. సజీవ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఇప్పటికే విడుదలై ప్రమోషనల్ కంటెంట్ కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఓం శాంతి శాంతి శాంతిః జనవరి 30న వరల్డ్ వైడ్ గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ గ్రాండ్ గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. హీరో తరుణ్ భాస్కర్ మాట్లాడుతూ. అందరికీ నమస్కారం. అందరికంటే చివర్లో హీరోనే మాట్లాడాలి. ఇందులో మా హీరో ఈషా. తనే చివర్లో మాట్లాడుతుంది (నవ్వుతూ) డైరెక్టర్ సజీవ్ చాలా మంచి మనిషి. తనకు కావాల్సింది వచ్చేంతవరకు హార్డ్ వర్క్ చేస్తూనే ఉంటాడు. ఇందులో గోదారి యాస చక్కగా పలికాను. దానికి కారణం తనే. రాత్రి నిద్రలో కూడా నాకు ఆ గోదారి యాస, ఆ ప్రాంతమే కలలోకి వచ్చేద( నవ్వుతూ) నందు చక్కని మాటలు రాశాడు. డైరెక్షన్ టీమ్ అందరికీ థాంక్యు. ఈ సినిమాకి చాలా మంది హీరోలు ఉన్నారు. ఈ సినిమా అందరూ రిమేక్ అంటున్నారు. కానీ ఈ కథని ఒరిజినల్ గా ప్రజెంట్ చేయడానికి నిదర్శనమే ఆ పాట. జై క్రిష్ వజ్రం లాంటి సాంగ్ ఇచ్చాడు. ధీరజ్ బ్రహ్మాజీ గారు అందరు కూడా పాత్రలో ఇమిడిపోయారు. ఈ నగరానికి ఏమైంది బాయ్స్ అందరికీ థాంక్ యూ. వాళ్ళకి షూటింగ్ అని చెప్పాను. అందుకే వచ్చారు (నవ్వుతూ) ఫ్యామిలీ అంతా కలిసి ఒక సినిమా చేసిన ఫీలింగ్ కలుగుతుంది. సృజన్ నా జూనియర్. తనని ఎప్పుడు చూసినా నాకు అదే ఫీలింగ్ ఉంటుంది. తనకి సినిమా అంటే చాలా పాషన్. ఈ రోజుల్లో సినిమాలు నిర్మించడం చాలా కష్టమైన పని. ఏ సినిమా ఎప్పుడు ఆడుతుందో తెలీదు. ఇలాంటి సమయంలో ప్రొడ్యూసరే హీరో. ఈ సినిమా నిర్మాతలు అందరికీ హాట్సాఫ్. ఇంతమంది హీరోల మధ్యలో నేను చిన్న క్యారెక్టర్ ఆర్టిస్ట్ నే. ఈషా అంటే నాకు చాలా ఇష్టం. నెట్ ఫ్లిక్స్ లో రాములు చేసినప్పుడు కూడా తనని సంప్రదించాను. అప్పుడు తను వేరే ప్రాజెక్టులో భాగమై ఉన్నారు. శాంతి క్యారెక్టర్ కు తన ప్రాణం పోశారు అన్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044